

జయహో జానపదం.!

- అలరించిన నృత్య ప్రదర్శనలు
- కిటకిటలాడిన సంగీత కళాశాల ప్రాంగణం
- ఇతర జిల్లాల నుంచి హాజరైన కళా బృందాలు
- అంగరంగ వైభవంగా ప్రపంచ జానపద దినోత్సవం

6 లో


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

అమరావతి
విజయవాడ

20

★★★★★

బుధవారం 23 ఆగస్టు 2017





- ఈవో నిర్ణయాలపై దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి వద్ద పంచాయితీ
- సమావేశంలో 22 అంశాలపై సుదీర్ఘ చర్చ
- అంతరాలయ దర్శనం టికెట్టు ధర రూ.150కి తగ్గించాల్సిందే
- చేపట్టాల్సిన పనులపై ప్రత్యేక కమిటీ
- కమిటీలో ముఖ్యకార్యదర్శి, కమిషనర్
- సీఎం ప్రణాళిక ప్రకారమే అభివృద్ధి

7 లో

అమ్మ ఆలయంలో ఆరుగురితో కమిటీ

ఇంద్రకీలాద్రి పైన, పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పంచాయితీ ప్రభుత్వ పెద్దల వద్దకు వెళ్లింది. ఈవో సూర్యకుమారి నిర్ణయాలపై రెండు రోజుల క్రితం మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వద్ద పంచాయితీ పెట్టిన కమిటీ సభ్యులు మంగళవారం దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి మన్మోహన్‌సింగ్‌తో భేటీ అయ్యారు. పాలక మండలి చైర్మన్ యలమంచిలి గౌరంగబాబు, ఈవో ఎ.సూర్యకుమారి, కమిటీ సభ్యులంతా కలిసి మొత్తం 22 అంశాలను ఆయనకు వివరించారు. పాలక మండలి సభ్యులు, ఈవో అభిప్రాయాలను విన్న ముఖ్య కార్యదర్శి ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో గౌరంగబాబు, ఈవో సూర్యకుమారి, ఇద్దరు సభ్యులతో పాటు, దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్ ఉంటారు. ఏయే పనులను ఎక్కడెక్కడ చేపట్టాలో, సీఎం ఆలోచనలకు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా ఆలయాన్ని ఎలా అభివృద్ధి చేయాలో ఈ కమిటీ నిర్ణయిస్తుంది.



ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతున్న కార్మిక సంఘాల నేతలు ఓబులేషు, గఫూర్

సమ్మెలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు

ప్రభుత్వం దిగొచ్చే వరకు పోరాటం

- బ్యాంకుల సమ్మె విజయవంతం
- సంఘటిత శక్తి చూపించామంటున్న నాయకులు

8 లో



కిలో ఒక్క రూపాయే!

- జిల్లాలో 4,865 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు
- పాల ఉత్పత్తి పెంపే లక్ష్యం
- మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగుకు చర్యలు

8

రాజధానిలో అత్యాధునిక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్

- రూ.1520 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచిన ఏడీసీ
- మౌలిక వసతుల ఏర్పాటులో పురోగతి

9

జీవో 279 రద్దు చేయాల్సిందే..!

- కదం తొక్కిన మున్సిపల్ కార్మికులు



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

7 లో

నేత్రదానమే మేలు





- మరణంలోనూ వేరొకరి జీవితానికి వెలుగులు ● అందరూ ముందుకొస్తే అంధత్వాన్నే తరిమేయొచ్చు
- దేశంలో 40 లక్షల మంది అంధులు ● ఏటా కోటి మంది మృతి ● నేత్రదానం చేసే వారి సంఖ్య 22 వేలే
- సెప్టెంబరు 8 వరకు నేత్రదాన పక్షోత్సవాలు ● అందరిలోనూ అవగాహన పెంచే దిశగా కృషి

ఒక్క క్షణం కళ్లు మూసుకుంటేనే చీకటి ప్రపంచంలో ఉంటున్నామనే భావన. అలాంటిది శాశ్వతంగా కంటి చూపును కోల్పోయిన వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేం. శరీరంలోని అన్ని అవయవాలూ చురుగ్గా పనిచేస్తున్నా అంధత్వం కారణంగా ఈ ప్రపంచాన్ని చూడలేని వారు దేశంలో 40 లక్షల మంది ఉన్నారు. వారిలో కొంతమందికి శాశ్వతంగా చూపురాని పరిస్థితి. మరికొంత మందికి చూపువచ్చే అవకాశం ఉన్నప్పటికీ అవసరమైన నేత్రాలు లభించని దుస్థితి. ప్రమాదాలు, ప్రకృతి వైపరిత్యాలు, బలవన్మరణం, గుండెపోటు ఇంకా అనేక కారణాలతో నిత్యం దేశంలో వేలాది మంది చనిపోతున్నారు. వారందరి నేత్రాలను దానం చేస్తే దేశంలో అంధత్వాన్నే నిర్మూలించవచ్చు. అందరి జీవితాల్లోనూ వెలుగులు నింపొచ్చు.


పటమట : సంవత్సరానికి కోటి మంది మృత్యువాత పడుతుంటే 22 వేలమంది మాత్రమే నేత్రదానం చేస్తున్నారు. వారిలోనూ అధికంగా 40 సంవత్సరాలు దాటిన వారే ఉంటున్నారు. 40 సంవత్సరాల లోపు వారి నేత్రాలు మరొకరికి చూపునివ్వడానికి సహకరిస్తాయని వైద్యులు చెబుతున్నారు. అందుకే నేత్రదానంపై అవగాహన కల్పించడం కోసం 1996వ సంవత్సరం నుంచి ఆగస్టు 25 - సెప్టెంబరు 8 మధ్య దేశంలో నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహించడం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా నేత్రదానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ 15 రోజుల పాటు విస్తృతంగా కార్యక్రమాలను నిర్వహిస్తారు.

ఐ బ్యాంకుల ద్వారా సేవలు

నేత్రదానం ద్వారా అంధులకు చూపువ్వాలనే సద్దుద్దేశంతో కొంతమంది ఎప్పటి నుంచో ఐ బ్యాంకులను స్థాపించి నేత్రదానంపై విస్తృత ప్రచారాలను చేస్తున్నారు. మరణించిన వ్యక్తుల కుటుంబ సభ్యుల అనుమతితో వారి నేత్రాలను సేకరించి, అంధులకు అమర్చి, వారి జీవితాల్లో వెలుగునివ్వడంలో చాలా వరకు విజయం సాధిస్తున్నారు. దేశంలో 400 ఐ బ్యాంకులను ఏర్పాటు చేయగా, నగరంలో మొట్టమొదటి సారిగా అరవింద ఐ బ్యాంకును, తరువాత స్వేచ్ఛా గోరా ఐ బ్యాంకును స్థాపించారు.

నేత్రదానం చేయాలంటే..

నేత్రాలను దానం చేయడానికి ఎలాంటి ఒప్పంద పత్రాలూ ఉండవు. కొంతమంది మానవతావాదులు స్వయంగా ముందుకు వచ్చి తమ మరణం తరువాత నేత్రాలను సేకరించవచ్చని ఆయా ఐ బ్యాంకులకు దరఖాస్తు సమర్పించినా, ఆ వ్యక్తులు చనిపోయిన తరువాత కుటుంబ సభ్యులు అందుకు వ్యతిరేకిస్తే వారి నేత్రాలను సేకరించరు. ఆకస్మికంగా వ్యక్తులు మరణిస్తే, అప్పటికప్పుడు కుటుంబ సభ్యులు సమాచారమిచ్చినా, వారి ఆమోదంతోనే నేత్రాలను తొలగిస్తారు. మరణించిన ఆరు గంటల లోపు మృతిని ఐబాల్స్ సేకరించాలి. వాటిని 24 గంటల వ్యవధిలో వేరొకరికి అమర్చాలి. ముందుగా సేకరించిన నేత్రాలు ఆరోగ్యంగా ఉన్నదీ లేనిదీ పరీక్షిస్తారు. ఆ ఆరోగ్యంగా ఉంటేనే వేరొకరికి అమర్చుతారు.



చూపు కోల్పోవడానికి కారణాలు...

పౌష్టికాహార లోపం, చక్కెర వ్యాధి, బీపీ వల్ల కంటిలో శుక్లాలు ఏర్పడి క్రమంగా కంటిచూపును కోల్పోతారు. చూపు మసకబారుతున్న సమయంలోనే శుక్లాలను గుర్తించి, ఆపరేషన్ చేయడం ద్వారా అంధత్వ సమస్యను నివారించవచ్చు. పౌష్టికాహార లోపం వల్ల రెటీనా, కంటి గుడ్డుకు గాయాలవడం, కంటికలకలు, కళ్ళలో నీరు నిల్వ ఉండటం ద్వారా ఇన్‌ఫెక్షన్ వచ్చి కంటి చూపు కోల్పోతారు. ఈ సమస్యల ద్వారా చూపు కోల్పోయిన వారికి తిరిగి వేరే వారి నేత్రాలను అమర్చి చూపునివ్వొచ్చు. అయితే కంటినరం బలహీనపడినా, లేదా కార్నియాలో ఎండోతీరియల్ కణాలు నశించినా, శాశ్వతంగా చూపును కోల్పోతారు. విటమిన్ ఏ లోపం వలన కంటి సమస్యలు సంక్రమిస్తాయి. విటమిన్ ఏ లోపించకుండా పాలు, గుడ్లు, ఆకుకూరలను తీసుకోవాలి.

నేత్రదాన సంవత్సరంగా ప్రకటించాలి



ప్రభుత్వం ఏదో ఒక సంవత్సరాన్ని నేత్రదాన సంవత్సరంగా ప్రకటించాలి. ఇలా చేస్తే దేశంలో కంటిచూపు కోల్పోయిన 40 లక్షల మందిలో 20 లక్షల మందికి ఏడాది తిరిగే సరికి తిరిగి కంటిచూపును ఇవ్వగలం. దీనిని ఆచరణలోకి తీసుకురావాలి. పలు మార్లు అధికారులు, రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్ళాం. వినతి పత్రాలను కూడా అందజేశాం. స్వేచ్ఛ గోరా ఐ బ్యాంకు ద్వారా కళాశాలలు, గ్రామాలు, నగర పరిధిలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నాం. వివిధ మతాల పెద్దలను పిలిచి అవగాహన సదస్సును నిర్వహిస్తున్నం. స్వేచ్ఛా గోరా ఐబ్యాంకు ద్వారా ఇప్పటి వరకు 900 మందికి కంటి చూపునిచ్చాం. **- డాక్టర్ జి. సమరం**

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 25 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 21, 22 తేదీలకు కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను బుధవారం జారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజ పాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

కాపురానికి రానివ్వండి

- భర్త ఇంటి ముందు బైఠాయించిన భార్య • అండగా నిలిచిన కార్పొరేటర్, స్థానికులు • రంగంలోకి దిగిన పోలీసులు • కథ సుఖాంతం



నాగరాణికి అండగా కార్పొరేటర్ గుర్రం కనకదుర్గ, స్థానిక మహిళలు

చిట్టినగర్: ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కొన్నాళ్ల కాపురం సజావుగానే సాగింది. కొన్ని నెలలుగా మనస్సు మారింది. మరో వివాహితతో సంబంధం పెట్టుకున్నాడు. రెండు నెలల క్రితం భార్యను పుట్టింట్లో దింపాడు. కాపురానికి వచ్చిన ఆమెను భర్త, అత్తలు ఇంట్లోకి రానివ్వకపోవడంతో మంగళవారం భర్త ఇంటి ముందు బైఠాయించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లంబాడీ పేట సాయిరాం థియేటర్ కొండ ప్రాంతంలోని తోట లక్ష్మయ్య వీధికి చెందిన నాగరాణిని ఆరు సంవత్సరాల క్రితం సమీపంలోనే సముద్రాల వీధిలో ఉండే దేవత్ అశోక్ ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. అశోక్ విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ లైన్‌మన్‌గా పనిచేస్తున్నాడు. కొన్నేళ్ల వీరి కాపురం సజావుగానే సాగింది. ఇటీవల అశోక్ మరో వివాహితతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. విషయం భార్య నాగరాణికి తెలియడంతో గొడవలు మొదలయ్యాయి. నాలుగు నెలల క్రితం వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళతో గొడవపడిన అశోక్ ఆత్మహత్యయత్నం చేశాడు. రెండు నెలల క్రితం భార్య నాగరాణిని సమీపంలోని పుట్టింటిలో దించి కాపురానికి తీసుకెళ్లడం లేదు. రెండు రోజుల క్రితం విడాకులు ఇవ్వాలని కోర్టు నుంచి నోటీసు రావడంతో పెద్దల సమక్షంలో సోమవారం పంచాయితీ పెట్టారు. అయినప్పటికీ కాపురానికి తీసుకెళ్లేది లేదని అశోక్ తేల్చి చెప్పాడు. దీంతో నాగరాణి మంగళవారం తల్లిదండ్రులు, సోదరుడితో అత్తింటికి వచ్చి తనను ఇంట్లోకి రానివ్వాలని కోరగా వారు అంగీకరించలేదు. దీంతో బాధితురాలు అత్తింటి ముందే బైఠాయించింది. ఆమెకు స్థానిక మహిళలు, కార్పొరేటర్ గుర్రం కనక దుర్గ అండగా నిలిచారు. విషయం తెలుసుకున్న పోలీసులు బాధితురాలు, కార్పొరేటర్, పెద్దలను స్టేషన్‌కు పిలిపించి మాట్లాడారు. కాపురానికి తీసుకెళ్తామని భర్త, అత్త, బావలు లిఖితపూర్వక హామీ ఇవ్వడంతో కథ సుఖాంతమైంది.

ప్రేమ పేరుతో బాలికను మోసం చేసిన యువకుడు

- వేరే యువతితో పెళ్లికి సిద్ధం • నిలదీసిన బాలిక కుటుంబాన్ని కులం పేరుతో దూషణ
- నలుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

జి.కొండూరు: ప్రేమ పేరుతో బాలికను మోసం చేసి శారీరక అవసరాలు తీర్చు కున్న తరువాత మరో యువతితో పెళ్లికి సిద్ధపడ్డ ఓ ప్రబుద్ధుడి ఉదంతమిది. పోలీసుల కథనం ప్రకారం చెర్వుమాధవరం గ్రామానికి చెందిన మంజుల రాజబాబు (18) అదే గ్రామానికి చెందిన బాలికతో ఏడాది నుంచి ప్రేమ నటించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరక అవసరాలు తీర్చుకున్నాడు. ఇటీవలే మరో యువతితో పెళ్లికి సిద్ధపడటంతో బాలిక అతన్ని నిలదీసింది. వేర్వేరు కులాలు కనుక పెళ్లికి మా పెద్దలు ఒప్పుకోరని, అందుకే వేరే పెళ్లి చేసుకుంటున్నానని చెప్పాడు. ఈ విషయాన్ని బాలిక తల్లికి తెలిపింది. దీంతో ఆమె గ్రామంలోని పెద్దలతో కలిసి ఈ నెల 20న రాత్రి రాజబాబు ఇంటికి వెళ్లి తన కుమార్తెకు న్యాయం చేయాలని కోరింది. అయితే రాజబాబు కుటుంబ సభ్యులు బాలిక తల్లిని కులం పేరుతో దూషించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నూజివీడు డీఎస్పీ వి.శ్రీనివాసరావు మంగళవారం చెర్వుమాధవరం వెళ్లి విచారణ చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బాలికను వైద్య పరీక్షల నిమిత్తం మైలవరం ప్రభుత్వాసుపత్రికి పంపి నిందితులు రాజబాబు, తల్లిదండ్రులు శారద, జమలయ్య, అన్న అంకమరాజులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, రాజబాబుపై అత్యాచారం, పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గొయ్యి తవ్వితే మంటలు రేగాయి

- చీరకు నిప్పంటుకొని మహిళకు గాయాలు



మంటలు రేగిన గొయ్యి

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)/ వన్‌టౌన్: వినాయక చవితి పందిరి కోసం తవ్వుతున్న గొయ్యి మంటలు పుట్టించింది. భూమిలో కేబుల్స్ నుంచి ఎగిసిన నిప్పు రవ్వలు ఓ మహిళ చీరపై పడడంతో నిప్పంటుకుని గాయపడింది. ఈ ఘటన కాలేశ్వర్‌మార్కెట్ రోడ్డులోని విజయ టాకీస్ వద్ద మంగళవారం జరిగింది. సిల్క్ దుర్గారావు వీధిలో వినాయక చవితికి మండపం ఏర్పాటుకు పందిరి వేయడానికి కొందరు యువకులు గోతులు తీస్తున్నారు. సిమెంట్ రోడ్డుపై విద్యుత్ స్తంభానికి సమీపాన గొయ్యి తవ్వుతుండగా ఒక్కసారిగా నిప్పు రవ్వలు పైకి ఎగసిపడ్డాయి. జగ్గయ్యపేటకు చెందిన కంది సామ్రాజ్యం నక్కల రోడ్డులో నడచుకుంటూ అస్న త్రికి వెళ్తుండగా ఆమెపై నిప్పురవ్వలు పడి చీరకు అంటుకున్నాయి. ఈ ఘటనలో సామ్రాజ్యం కాళ్లు, చేతులు కాలిపోయాయి. స్థానికులు వెంటనే ఆమెను 108లో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గొయ్యి సమీపంలో విద్యుత్ స్తంభం ఉండడంతో అడుగున ఉన్న ఎర్త్‌వైర్‌కు గునపం తగిలి నిప్పు రవ్వలు రేగాయని భావిస్తున్నారు. ఈ సమాచారాన్ని సూర్యారావుపేట ఇన్‌స్పెక్టర్ వినయ్ మోహన్ విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. వారు కూడా ఇదే అనుమానం వ్యక్తం చేశారు.



కాలిపోయిన మహిళ దుస్తులు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రెడ్డిగూడెం: మండలంలోని ముచ్చనపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో కూనపరాజు పర్వ, మద్దులపర్వ, ముచ్చనపల్లి, శ్రీరాంపురం గ్రామాల్లో బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ షేక్ ఆదాంషఫీ తెలిపారు.

సినిమాలు

(మైలవరం)

సంఘమిత్ర: జయ జానకీ నాయక

నారాయణ : నేనే రాజు నేనే మంత్రి

మూతపడ్డ బ్యాంకులు



జి.కొండూరులో మూతపడ్డ సెంట్రల్ బ్యాంకు

జి.కొండూరు: డిమాండ్ల సాధనలో భాగంగా దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు తలపెట్టిన సమ్మె కారణంగా మంగళవారం మండలంలోని అన్ని బ్యాంకులు మూతపడ్డాయి. మండల కేంద్రమైన జి.కొండూరు, గంగినేనిపాలెం గ్రామాల్లోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కవులూరు, జి.కొండూరు, వెల్లటూరు గ్రామాల్లోని సప్తగిరి గ్రామీణ బ్యాంకులు, కోడూరులోని ఆంధ్రా బ్యాంకు, వెలగలేరులోని యూనియన్ బ్యాంకులు మూతపడ్డాయి.

ఉపాధ్యాయులకు టెలీ కాన్ఫరెన్స్



టెలీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు

రెడ్డిగూడెం: కాలానుగుణంగా వస్తున్న మార్పుల ఆధారంగా ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయులు విద్యను బోధించాలని ఎంఈవో రఘురామ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం అంశాలపై మంగళవారం బోధనా మెళకువలను పెంపొందించేందుకు టెలీకాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. రెడ్డిగూడెం, నాగులూరు, రుద్రవరం, కూనపరాజుపర్వ గ్రామాల్లో టెలీకాన్ఫరెన్స్ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి అధికారులు విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు ఎలా పెంచాలి, లక్ష్యాలు ఎలా సాధించాలనే అంశాలపై ఉపాధ్యాయులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో స్కూల్‌కాంప్లెక్స్ చైర్మన్‌లు, సీఆర్పీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

మైలవరం టౌన్: స్థానిక రాయల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం వివేకానంద హైస్కూల్లోని విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వైద్యులు పాఠశాలలోని 1500 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఉచితంగా కళ్లజోళ్లు అందజేయనున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు పుట్టగుంట సతీష్‌కుమార్, సూరానేని నిరాహుల్‌రావు, సీహెచ్ బాలగోపాలరెడ్డి, ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు, కరస్పాండెంట్ పి.రాజారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం

కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలకు

536 మంది హాజరు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బ్యాంక్ అధికారులు, కమిటీ సభ్యులు



వాహనాలతో నిండిన కార్యాలయ ఆవరణం

- రెడ్డిగూడెంలో అందరికీ ఒకే రోజు..
- కిటకిటలాడిన మండల పరిషత్ కార్యాలయం
- ఇబ్బంది పడ్డ అభ్యర్థులు
- ఇంటర్వ్యూలు నిర్వహించిన అధికారులు

రెడ్డిగూడెం: కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు అభ్యర్థులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు 536 మంది హాజరైనట్లు ఎంపీడీవో బీవీ రామకృష్ణనాయక్ తెలిపారు. అన్ని వర్గాలకు సంబంధించి కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అందరికీ ఒకే రోజు ఇంటర్వ్యూలు నిర్వహించడంతో మండలపరిషత్ కార్యాలయం జాతరను తలపించింది. అధిక సంఖ్యలో అభ్యర్థులు ఉండటంతో కార్యాలయం లోనికి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తోటకూర నారాయణరావు, ఎంపీటీసీ సభ్యులు చింతా రమాదేవి, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, బ్యాంక్ అధికారులు అనిల్, నాగరాజు, బాలగణేష్ పాల్గొన్నారు.

చవితి పందిళ్లకు అనుమతి తప్పనిసరి



ఆటోతో ప్రచారం చేస్తున్న ఎస్సై రాజేష్

జి.కొండూరు: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలో ఏర్పాటు చేస్తున్న చవితి పందిళ్లకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్సై డి.రాజేష్ సూచించారు. మంగళవారం ఆయన ఆటో ద్వారా ఈ విషయంపై ప్రచారం చేయించారు. వాహనాలకు ఎలాంటి అడ్డంకి లేకుండా స్థల యజమానుల అనుమతితోనే పందిళ్లు వేసుకోవాలన్నారు. డీజే సౌండ్ సిస్టం పెట్టుకునే వారు అనుమతి తీసుకోవాలన్నారు. విగ్రహాలకు విద్యుత్ ఏర్పాటు చేస్తే విద్యుత్‌శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. నవరాత్రులు పూర్తయ్యే వరకు కమిటీలోని వ్యక్తుల్లో ఎవరో ఒకరు పందిరి వద్ద ఉండి తీరాలని సూచించారు.

పెళ్లి రోజే నగదు అందించడం అభినందనీయం

గొల్లపూడి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న దుల్హాన్ పథకంలో దరఖాస్తు చేసుకున్న యువతకు పెళ్లి రోజే నగదు అందేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు షేక్ ఖరిముల్లా మంగళవారం ఒక ప్రటకనలో తెలిపారు. ఇలాంటి గొప్పనిర్ణయం వల్ల మైనార్టీ యువత ఎంతో సంతోషపడుతుందని తెలిపారు. మైనార్టీలకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.

నేతలు నీచ రాజకీయాలు చేస్తే ఎలా: జ్యేష్ఠ

జి.కొండూరు: ప్రజాస్వామ్య దేశంలో నేతలు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీ శాసనసభ్యుడు జ్యేష్ఠ రమేష్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన కుంటముక్కల్లో తన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ విలువలు లేని రాజకీయాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు. దొంగలు, దోపిడీదారులు రాజకీయాల్లోకి వచ్చి, వంత పాడే మీడియాను అడ్డు పెట్టుకుని బతికేస్తున్నారన్నారు. అధికారం ఉంటే ఏదైనా చేయవచ్చనే ధీమా రాజకీయ పార్టీలకు ఏర్పడిందన్నారు. అధికార, ప్రతిపక్షాలు ఇదర్రు కలిసి ప్రజలకు టోపీ పెడుతున్నారన్నారు. సోషల్ మీడియా దోరణీ వల్ల ప్రజాస్వామ్యం మనుగడ ప్రశ్నార్థకం కావడం ఖాయమన్నారు. యువతలో చైతన్యం రావాలన్నారు.

మీ ఇంటికి-మీ భూమిలో 103 అర్జీలు



రైతుకు పాస్ పుస్తకం అందజేస్తున్న తహసీల్దార్ శివయ్య

మైలవరం: మండలంలోని మొర్సుమిల్లి గ్రామంలో మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తహసీల్దార్ కె.వి శివయ్యను భూ సమస్యలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ భూ సమస్యలకు మొత్తం 52 అర్జీలను రైతులు తహసీల్దార్‌కు అందజేశారు. రైతులకు పాస్‌పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బాణోతు లక్ష్మి, ఉపసర్పంచ్ చల్లా సుబ్బారావు, జవ్వాది నాగేశ్వరరావు, బోయపాటి లక్ష్మణరావు, అధికారులు పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

జి.కొండూరు: మీ ఇంటికి-మీ భూమి గ్రామసభలను రైతు సోదరులంతా సద్వినియోగం చేసుకోవాలని మైలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ ధనేకుల సాంబశివరావు పేర్కొన్నారు. మండలంలోని చిననందిగామ గ్రామంలో మంగళవారం మీ ఇంటికి-మీ భూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం ఎంతో చేస్తుందన్నారు. రెవెన్యూ అధికారుల్ని రైతుల వద్దకే పంపి వారి భూ సమస్యల్ని సత్వర పరిష్కారం కోసం పని చేస్తుందన్నారు. అనంతరం రైతుల నుంచి 51 అర్జీలను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.సుధారాణి, సర్పంచ్ ఉప్పు నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భావితరాల కోసం మొక్కలు నాటాలి

రెడ్డిగూడెం: భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్‌ను అందించాలంటే ప్రతిఒక్కరూ కనీసం రెండు మొక్కలు చొప్పున నాటాలని జడ్పీటీసీ సభ్యురాలు పాలంకి విజయలక్ష్మి పేర్కొన్నారు. మండల కేంద్రమైన రెడ్డిగూడెం నుంచి కుదపకు వెళ్లే రహదారికి ఇరువైపులా వెలుగు ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరికి ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివకుమార్, వెలుగు ఏపీఎం రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, ఉపసర్పంచ్ చాట్ల చందా, సీసీలు, బుక్ కీపర్లు పాల్గొన్నారు.

51 పాఠశాలలకు ఆట వస్తువులు పంపిణీ



ఆట వస్తువులు అందజేస్తున్న ఎంపీపీ, సర్పంచ్‌లు

మైలవరం టౌన్: ప్రభుత్వ ఆదేశానుసారం విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని 51 పాఠశాలలకు మంగళవారం ఆటవస్తువులను పంపిణీ చేసినట్లు ఎంఈవో రత్నశేఖర్ తెలిపారు. స్థానిక ఎంఈవో కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులకు ఎంపీపీ బాణోతు లక్ష్మి, సర్పంచ్ నందేటి కృష్ణవేణిలు ఆటవస్తువులు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపె దాడి-రూ.1.27 లక్షలు స్వాధీనం

ఇబ్రహీంపట్నం: మండలంలోని కొండపల్లిలో పేకాట శిబిరంపై పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. పంచాయతీ కార్యాలయ సమీపంలో ఒక అపార్టుమెంట్ కేంద్రంగా పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందటంతో ఎస్సై కృష్ణ సిబ్బందితో కలిసి దాడి చేశారు. 12 మందిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. వారి వద్ద నుంచి రూ.1.27 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.

తుది దశలో వెల్వడం సీసీ రోడ్డు

- 4 నెలల నుంచి నిర్విరామంగా సాగుతున్న వైనం
- నెలాఖరులోగా పూర్తికానున్న పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

మైలవరం: ఎట్టకేలకు వెల్వడం సీసీ రోడ్డు పనులు తుది దశకు చేరుకున్నాయి. నాలుగు నెలలుగా నిర్విరామంగా సీసీ రోడ్డు పనులు కొనసాగించడం గమనార్హం. నూజివీడు-మైలవరం ఆర్ అండ్ బీ రహదారి 25 కి.మీ మేర విస్తరించేందుకు రూ.25 కోట్లు కేటాయించారు. చంద్రాల, వెల్వడం గ్రామ పరిధిలో సీసీ రోడ్డు పనులు మినహా మిగతా రహదారిని విస్తరించారు. ఆ తర్వాత చంద్రాల గ్రామంలో గ్రామస్థులు స్థలాల్ని ఇవ్వడానికి ముందుకు రావడంతో గత మార్చి నాటికి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. వెల్వడంలో సీసీ రోడ్డు విస్తరణకు గృహాలను తొలగించగా, స్థానికుల అభ్యంతరాల మేరకు ఏడాది కాలం పాటు విస్తరణ పనులు నిలిచిపోయాయి. అయితే ఈ ఏడాది మే నెలలో మంత్రి ఉమా జోక్యంతో కాంట్రాక్టర్ తిరిగి అభివృద్ధి పనులు ప్రారంభించారు. నాలుగు నెలలుగా సాగుతున్న పనులు ఈ నెలాఖరుకు పూర్తి కానున్నాయి. ఈ మేరకు వెల్వడంలో పది మీటర్ల వెడల్పుతో 750 మీటర్ల పొడవున నిర్మిస్తున్న రోడ్డులో 700 మీటర్ల పనిని పూర్తి చేశారు. వెల్వడంలో డ్రెయిన్లతో కలపి సీసీ రోడ్డు నిర్మాణం ఒకేసారి చేపట్టడం విశేషం. గ్రామంలో 20 చోట్ల కల్వర్టులు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో సీసీ రోడ్డు నిర్మిస్తుండటంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సీసీ రోడ్ల పనులు జరుగుతున్నందున ట్రాఫిక్‌ను సమీప పడమటి చెరువు కట్టమీదుగా మళ్లించారు. ఈ నేపథ్యంలో వర్షాలు కురిసిన సమయంలో చెరువు కట్టపై ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. వెల్వడంలో సీసీ రోడ్డు పనులు పూర్తి కావడంతో చెరువు కట్టపై ప్రయాణించే వారి కష్టాలు గట్టెక్కాయి. వెల్వడం సీసీ రోడ్డును ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 3న మంత్రి ఉమా ప్రారంభించనున్నట్లు సమాచారం.



తుదిదశకు చేరుకున్న రహదారి పనులు



తాత్కాలిక మార్గం చెరువు కట్టపై ప్రయాణిస్తున్న ఆటోలు

తాగు నీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు



పైప్‌లైన్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కె.తాడేపల్లి(విజయవాడ రూరల్): కొత్తూరు తాడేపల్లి గ్రామంలో తాగునీటి పైపులైన్ లీకేజీ నివారణకు ఆర్ అండ్ బీ అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. విజయవాడ-మైలవరం ఆర్ అండ్ బీ మార్గంలో కె.తాడేపల్లి రహదారి విస్తరణలో భాగంగా జరుగుతున్న పనుల్లో పైప్‌లైన్ పగిలింది. దీనిపై వారం రోజులుగా తాగునీరు వృథా శీర్షికపై మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తకు అధికారులు, పంచాయితీ పాలకవర్గం స్పందించి మరమ్మతులు పూర్తి చేశారు. ఎక్స్‌కవేటర్‌తో పనులు చేయడంతో సోమవారం పైప్‌లైన్ పగిలిందని సర్పంచ్ జ్యోతి, కార్యదర్శి వీరబాబు తెలిపారు.

ప్రభుత్వ ఇన్‌పుట్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి



రైతులకు ఇన్‌పుట్స్‌ను అందిస్తున్న టీడీపీ నేతలు

జి.కొండూరు: నాగార్జున సాగర్ ఎడమ కాలువ కింద ఉన్న ఆయకట్టు రైతుల్లో పత్తి పండించే వారికి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన ఇన్‌పుట్స్(పురుగు మందులు)ను టీడీపీ నేతలు మంగళవారం స్థానిక ఏవో కార్యాలయంలో రైతులకు అందించారు. పత్తిలో అంతర పంట సాగు చేసిన సున్నంపాడు, పినపాక గ్రామాలకు చెందిన 100 మంది రైతులను ఎంపిక చేసి ఆత్మ ఆధ్వర్యంలో 200 ఎకరాలకు సరిపడా ఇన్‌పుట్స్‌ను అందించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఉయ్యూరు వెంకట నరసింహారావు, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు మంగలంపాటి వెంకటేశ్వరరావు, పినపాక సర్పంచ్ గరికపాటి స్వామిదాసు, వేములకొండ వెంకటేశ్వరరావు, గరికపాటి జైపాల్, గాలి శ్రీనివాసరావు, అత్తి సుబ్బారావు, కస్తాల వరప్రసాద్, ఏవో రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విష జ్వరాల పంజా.!

- నున్నలో పెరుగుతున్న డెంగ్యూ కేసులు
- పట్టించుకోని ఆరోగ్య శాఖాధికారులు

విజయవాడ రూరల్: మండల పరిధిలోని గ్రామాల్లో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. జ్వరాలతో బాధపడుతున్న ప్రజలు వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. పలు గ్రామాల్లో డెంగ్యూతో బాధపడుతూ చికిత్స చేయించుకుంటున్న వారు లేకపోలేదు. గ్రామాల్లో దోమలు విపరీతంగా ఉన్నాయి. అధికారులు, పాలకవర్గాలు దోమల నివారణ చర్యలు చేపట్టినా నివారించలేని పరిస్థితులు రూరల్ గ్రామాల్లో నెలకొన్నాయి. అందుబాటులో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు లేకపోవడంతో జ్వరపీడుతుల ఇబ్బందులు వర్ణనాతీతం. రూరల్ మండలంలోని పాతపాడు, నైనవరం, అంబాపురం, తాడేపల్లి గ్రామాల్లో విషజ్వరాల విజృంభిస్తున్నాయి. నున్న గ్రామంలో నలుగురైదుగురుకు డెంగ్యూ లక్షణాలు కన్పించాయి. బీసీ, దళితవాడల్లో జ్వర పీడుతుల సంఖ్య పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నున్న పాతపాడు, నైనవరం, గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పల్లెల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

దమ్ము చక్రాలతో రోడ్లు ధ్వంసం



రహదారిపై దమ్ము చక్రాలతో వెళ్తున్న ట్రాక్టర్

గొల్లపూడి: దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్డు రాకపోకలు సాగిస్తుండటంతో రహదారులు మరమ్మతులకు గురవుతున్నాయి. వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్లకు ఉన్న చక్రాలను తీసివేసి ఇనుపచట్రంతో చేసిన వాటిని అమర్చి పొలాల్లో దమ్ము చేయిస్తుంటారు. నిబంధనల ప్రకారం ఇనుప చక్రాలను పొలాలకు తీసుకు వెళ్లి అక్కడ వాటిని ట్రాక్టర్‌కు అమర్చి పొలంలోకి తీసుకువెళ్ళాలి. అలా కాకుండా కొంతమంది ఇళ్ల వద్దే ఇనుప చక్రాలను బిగించి రోడ్లపైకి వస్తున్నారు. దీంతో రోడ్లు పూర్తిగా ధ్వంసమై పోతున్నాయి. రాయనపాడు, పైడూరుపాడు, గొల్లపూడి ప్రాంతాల్లో దమ్ము చక్రాలతో ట్రాక్టర్‌లు తిరుగుతున్నాయి. వీటిపై అధికారులు దృష్టి సారించకపోతే రహదారులు అధ్వానంగా తయారవుతాయని వాహనదారులు వాపోతున్నారు.

ముగిసిన స్టూడెంట్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం

మైలవరం: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో స్టూడెంట్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం డిజైన్ అండ్ ఎనాలసిస్ ఆఫ్ ఆర్ఎఫ్ యాంటీనాస్ యూసింగ్ హెచ్ఎఫ్ఎస్ఎస్ అనే అంశంపై ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన స్టూడెంట్ సర్టిఫికేషన్ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కే అప్పారావు మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు విలువైన సాంకేతిక విజ్ఞానం అందుతుందన్నారు. కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ బి.రమేష్‌రెడ్డి, బి.శివహరి ప్రసాద్, ఎం.సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

సమన్వయంతో పథకాలు అమలు చేయాలి

ఇబ్రహీంపట్నం: అధికారులు సమన్వయంతో ప్రభు త్వ పథకాలను అమలు చే యాలని ఎంపీపీ చీదిరాల ప్రసూన పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాయలంలో మంగళవారం మండ ల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన పథకాలు ప్రజల ఆదరణ పొందాయని అన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు చెన్నుబోయిన రాధ మాట్లాడుతూ వృద్ధాప్య పింఛన్లు, చంద్రన్న బీమా ప్రజలకు అసరాగా మారాయని అన్నారు. ఎండీవో కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అధికారులు తప్పనిసరిగా ప్రతి గురువారం గ్రామాల్లో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకుని పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టాలని సూచించారు. గృహనిర్మాణ శాఖ ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ కాచవరం, కొండపల్లి ఖిల్లా రోడ్‌లో లేఅవుట్‌లో 733 గృహాలు మంజూరు అయ్యాయన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ చెరుకూరి వెంకటకృష్ణ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి నిధుల కేటాయింపుపై హర్షం

కవులూరు(జి.కొండూరు): పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధికి మంత్రి దేవినేని ఉమా నిధులు విడుదల చేయడంపై కవులూరు గ్రామ వైసీపీ సర్పంచ్ చిన్ని వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం వారు టీడీపీ నేతలతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ తమ గ్రామ అభివృద్ధి నిమిత్తం ఎస్‌డీఎఫ్ నుంచి రూ.15 లక్షలు, ఎంపీ నిధుల నుంచి రూ.9 లక్షలు, ముస్లిం ఏరియాలో, కొత్త కాలనీలో కృష్ణా వాటర్ సరఫరా పైపులైన్ నిమిత్తం రూ.10 లక్షలు, అంగన్‌వాడీ భనవ నిర్మాణానికి రూ.7 లక్షలు, ఎస్సీ ఏరియాలో సీసీ రోడ్ల నిర్మాణంకు రూ.71.50 లక్షలు, 14వ ఆర్థిక సంఘం నుంచి రూ.30.20 లక్షలు, శ్మశానవాటికల అభివృద్ధికి రూ.10 లక్షలు, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం యూనిట్ కోసం రూ.9 లక్షలు మంజూరు చేసినందకు మంత్రి ఉమాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు చెరుకూరి గంగాధరరావు, సీనియర్ నేత జువ్వా రామకృష, పీఏసీఎస్ అధ్యక్షుడు తాడికొండ భాస్కరరావు, గ్రామ ఉపాధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వరరావు, ఓంకారబాబు, బొర్రా సాంబశివరావు, అబ్బూరి రాము, బొర్రా శ్రీనివాసరావు, వీఆర్వో మోహనరావు, కార్యదర్శి సీహెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ, టీడీపీ ప్రజా ప్రతినిధులు

అంగన్‌వాడీ కేంద్రాలకు బక్కెట్లు అందజేత

మైలవరం టౌన్: పట్టణ పరిధిలోని 13 అంగన్‌వాడీ కేంద్రాలకు ప్లాస్టిక్ బక్కెట్లను మంగళవారం దాతలు పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన జూలూరు వెంకటరాఘవరావు జ్ఞాపకార్థం భార్య లక్ష్మీనీరజాక్షి, కుమారుడు సాయికొండలు అంగన్‌వాడీ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీకాంతం, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



శైలశ్రీ బృందం



తప్పెట గుళ్లు



సప్పా శివకుమార్ శిష్య బృందం



వీర నాట్యం.. పిళ్లా ఉమామహేశ్వరరావు బృందం



జయహో.. జానపదం

● అలరించిన నృత్య ప్రదర్శనలు ● అంగరంగ వైభవంగా ప్రపంచ జానపద దినోత్సవం

కర్నాటి లక్ష్మీనరసయ్యకు సత్కారం

విజయవాడ కల్చరల్ : రసవర్ణ వేదం...రస రమ్య నాదం... సరసమయ వేషాలతో కళాకారులు పదం పదం కలిపి జనరంజకమైన జానపదాలను ఆవిష్కరించారు. డప్పు, తప్పెటగుళ్ల మోతలు.. గరగలు, కావడి వంటి ఆరాధ్య నృత్యాలు.. గ్రామీణ సంస్కృతిని తెలియజెప్పే విన్యాసాలు.. బుట్టబొమ్మలు తెలుగు కథాకేళి, శక్తి, భేతాళ వేషాలు ఒకటారెండా ఏకంగా 16 రకాల జానపద కళలు, 30 బృందాల నృత్య ప్రదర్శనలతో సంగీత కళాశాల ప్రాంగణం కళకళలాడింది. జయహో జానపదం అనేలా తెలుగు జానపదాలు ప్రేక్షకులను రంజిల్లజేశాయి. ఏపీ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సత్యనారాయణపురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో ప్రపంచ జానపద దినోత్సవం మంగళవారం అంగరంగవైభవంగా జరిగింది. వైజాగ్ నుంచి బాబ్జీ బృందం నెమలి నృత్యాలు ప్రదర్శించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన శంకరబృందం తప్పెటగుళ్లఓ అలరించగా ముదినేపల్లికి చెందిన సీహెచ్.రాంబాబు బృందం డప్పులతో విన్యాసాలు చేశారు. నగరానికి చెందిన గోపి బృందం పులివేషాలు, కడపకు చెందిన ఓబులేష్ బృందం చెక్క భజనలతో సంకీర్తనా గానాలకు చిందువేశారు. వైజాగ్‌కు చెందిన భాషా షాహిమ్ బృందం బుట్టబొమ్మల వేషాలు, గౌరయ్య బృంద బేతాళ, శక్తివేషాల ఆహ్లాదపరిచే నృత్యాలతో కనువిందు చేశారు. కడపకు చెందిన బండారు ఆంజనేయుల బృందం పిచ్చుగుంట్ల కథ ఆకట్టుకుంది. 'గల్ గల్ సప్పుల్ల గాజుల్ తెస్తానే.. రంగూరంగూల రైకల్ తెత్తానే.. మంజులా మనసు పడితినే..' అంటూ సాగిన తెలుగు జానపదాల బాణీలకు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ముచ్చటగొల్పాయి. సాంస్కృతిక రాయబారి జె.అంబికా ప్రదర్శించిన 'పల్లె ఉత్సవాల' నృత్యం అదరహో అనిపించింది. యల్లా జోష్యుల అనురాధ బృందం - గల్ గల్ గల్ గజ్జెల చప్పుళ్ల అంటూ జానపదం, తయ్యోం తత్తయం అంటూ గిరిజన సంప్రదాయ నృత్యంతో అలరించారు. పల్లె పల్లెను చూడు మా పల్లెనుచూడు అంటూ శైలశ్రీ బృందం, ఆరాధ్య నృత్యాలు కరగాలు, కావడి నృత్యాలతో మావులూరి త్రినాధాచారి, పిళ్లా ఉమామహేశ్వర పాత్రుడు చేసిన నృత్యాలు నేత్రపర్వంగా సాగాయి. నాట్యాచార్యుడు ఘంటసాల పవన్‌కుమార్ జాలరి వేషంతో అభినయంతో ముగ్ధుల్ని చేశారు. పద్మశ్రీ హేమంత్ బృందం కోటికోటిదండాలు కొండ దేవరా అంటూ గిరిజన ఆరాధన ఉత్సవాన్ని ప్రదర్శించగా యువనర్తకి లేఖ్యాభరణి, సెసైభారత్ లేరా వీరా అంటూ జానపద దేశభక్తి గీతానికి నర్తించి అలరించారు. ధూపాటి శ్రీదేవి బృంద కోలాటం ఆకట్టుకుంది. బిఆర్‌టిఎస్ రోడ్డులో జానపద కళాకారులు ఘంటసాల కళాశాల వరకు శోభాయాత్ర నిర్వహించారు.

ప్రముఖ జానపద కళాకారులు, ప్రజానటుడు కర్నాటి లక్ష్మినరసయ్యను రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖపు రాతన సంచాలకుడు డాక్టర్ డి.విజయభాస్కర్ సత్కరించారు. ఈ సందర్భంగా సంచాలకుడు డాక్టర్ డి.విజయభాస్కర్ మాట్లాడుతూ కూచిపూడితో పాటు జానపదాన్ని మరింత ఆదరించాలని సీఎం చంద్రబాబు ఆకాంక్ష అన్నారు. కర్నాటి మాట్లాడుతూ ప్రేక్షక చప్పట్లే జానపద కళాకారుల గుండె చప్పుళ్ల అన్నారు. జానపదం ప్రపంచానికే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో నాట్యాచార్యుడు కేవీ సత్యనారాయణ పాల్గొన్నారు. నాట్యాచార్యుడు సురేంద్రనాథ్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.



ఉప రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు

● 2.25 లక్షల ఇళ్లకు పునాదిరాయి వేయనున్న వెంకయ్యనాయుడు

● పైలాన్ ఆవిష్కరణకు ఏర్పాట్లు చేస్తున్న జిల్లా యంత్రాంగం

● పరిశీలించిన మంత్రి కామినేని

ఆంధ్రజ్యోతి, గుంటూరు/తుళ్లూరు : ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై) పథకం కింద రాష్ట్రానికి మంజూరైన 2.25 లక్షల పట్టణ ప్రాంతాల ఇళ్లకు ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పునాదిరాయి వేయనున్నారు. ఈ నెల 26న వెలగపూడి సచివాలయంలో ఆయన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సన్మానించనుంది. ఆ కార్యక్రమానికి కంటే ముందుగా అక్కడే ఇళ్ల పథకం పైలాన్‌ను ఆయన ఆవిష్కరిస్తారు. ఇందుకోసం విస్తృత ఏర్పాట్లు చేయాల్సిందిగా జిల్లా యంత్రాంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆదేశాలు అందాయి. ఆ మేరకు కలెక్టర్ కోన శశిధర్ నిత్యం అధికారులతో మాట్లాడుతూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వెంకయ్యనాయుడు రాష్ట్రానికి భారీ సంఖ్యలో ఇళ్లను మంజూరు చేశారు. దీంతో లబ్ధిదారులకు గతంలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీ రూపంలో రూ.250 లక్షల నగదు చేతికందుతోంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇళ్ల నిర్మాణాలు బాగా



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి కామినేని , కలెక్టర్ శశిధర్

ఊపందుకొన్నాయి. నివేశన స్థలాలు లేని వారి కోసం జీ+3 భవనాలను నిర్మిస్తున్నారు. వీటికి కూడా సబ్సిడీని అందజేస్తున్నారు. వెంకయ్యనాయుడు కేంద్ర మంత్రిగా ఉన్నపుడు రాష్ట్రానికి పీఎంఏవై కింద 2.25 లక్షల ఇళ్లను మంజూరు చేస్తూ ఫైలుపై సంతకం చేశారు. ఆ ఇళ్లకు శనివారం ఆయన చేతుల మీదగానే పునాదిరాయి వేయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయించారు. వెలగపూడిలో నిర్మించిన హెలిప్యాడ్‌కు సమీపంలోనే పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

తెనాలిలో ఆలపాటి వెంకట్రామయ్య విగ్రహావిష్కరణ

ఉప రాష్ట్రపతి శనివారం మధ్యాహ్నం వెలగపూడిలో తన పర్యటనను ముగించుకొని మూడు గంటలకు బయలుదేరి హెలికాప్టర్‌లో తెనాలికి చేరుకొంటారు. అక్కడ ఆలపాటి వెంకట్రామయ్య శతజయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా వెంకట్రామయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. చావాస్ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం ఐదు గంటలకు పర్యటన ముగించుకొని విజయవాడకు తిరుగు ప్రయాణమౌతారు. వెలగపూడి సచివాలయం వద్ద వేదిక నిర్మించనున్న ప్రాంతాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కోన శశిధర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, సీఆర్‌డీయే కమిషనర్ చెరుకూరి శ్రీధర్, లాండ్సు డైరెక్టర్ చెన్నకేశవరావు, తహసీల్దార్ సుధీర్‌బాబు, రూరల్ ఎస్పీ అప్పలనాయుడు పరిశీలించారు.

'అమ్మ' ఆలయంలో ఆరుగురితో కమిటీ



● ఈవో నిర్ణయాలను పూర్తిగా వ్యతిరేకించిన పాలక మండలి ● దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శితో సుదీర్ఘ సమావేశం
● అంతరాలయ దర్శనం రూ.150కి తగ్గించాలి ● పెద్ద లడ్డూలు, చక్కెరపొంగలికి ప్రసాదంలో ప్రాధాన్యం

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

ఇంద్రకీలాద్రికి ఎగువన, దిగువన జరుగుతున్న అభివృద్ధి పనుల పంచాయితీ ప్రభుత్వ పెద్దల చెంతకు వెళ్లింది. ఈవో సూర్యకుమారి నిర్ణయాలు పాలక మండలికి రుచించకపోవడం, పాలక మండలి సూచనలను ఈవో చూద్దాం.. అనడంతో ఇద్దరి మధ్యా అభిప్రాయ బేధాలు ముదిరి పాకాన పడ్డాయి. దీనిపై రెండు రోజుల క్రితం మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వద్ద పంచాయితీ జరిగిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఈ వ్యవహారాన్ని దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి వద్దకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. పాలక మండలి చైర్మన్ యలమంచిలి గౌరంగబాబు, ఈవో ఎ.సూర్యకుమారి, కమిటీ సభ్యులంతా కలిసి దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి మన్మోహన్‌సింగ్‌తో మంగళవారం బేటీ అయ్యారు. మొత్తం 22 అంశాలను ఆయనకు వివరించారు. అటు పాలక మండలి, ఇటు సూర్యకుమారి ఎవరి అభిప్రాయాలను వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి వద్ద జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలనూ వివరించారు. అన్ని విషయాలను కూలంకషంగా విన్న మన్మోహన్‌సింగ్ ఒక కమిటీని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో గౌరంగబాబు, ఈవో సూర్యకుమారి, ఇద్దరు సభ్యులతోపాటు, దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్ ఉంటారు. వీళ్లంతా కలిసి ఏయే పనులను ఎక్కడెక్కడ చేపట్టాలి, ముఖ్యమంత్రి ఆలోచనలకు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా ఆలయాన్ని ఎలా అభివృద్ధి చేయాలన్న అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు.

ఇదే సమయంలో కొన్ని పనుల విషయంలో తన నిర్ణయాన్ని మన్మోహన్‌సింగ్ స్పష్టం చేశారు. ముఖ్యంగా కమిటీ పట్టుబడుతున్నట్టుగా అంతరాలయ దర్శనం ధర రూ.300 నుంచి రూ.150లకు తగ్గించాలని స్పష్టం చేశారు. ఘాట్ రోడ్డులో ఏర్పాటు చేయనున్న వాటర్ ఫాల్స్‌ను నిలిపివేయాలని నిర్ణయించారు. అమ్మవారిని దర్శించుకున్న తర్వాత శివాలయానికి వెళ్లే దారిలో గల చీరల కౌంటర్‌కు చెంతనే ఉన్న చిన్నగేటును మూసివేసి పెద్ద గేటును తెరవాలని మెజారిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఈశాన్య దిక్కున నిర్మిస్తున్న ప్రసాదాల తయారీ కేంద్రాన్ని యథావిధిగా ఆగ్నేయ దిక్కున ఉంచనున్నారు. ప్రముఖులు, వీఐపీలు వచ్చినప్పుడు దర్శనం అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలు ఇవ్వడం సంప్రదాయంగా వస్తోంది. దీన్ని గర్భాలయం పక్క నుంచి మహామండపానికి మార్చారు. అలాకాకుండా ఆశీర్వచన మండపం (గర్భాలయం పక్కన)లోనే ఇవ్వాలని కరాఖండీగా ఈవోకు చెప్పేశారు.

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు మెట్లకు బొట్లు పెట్టుకుంటూ కొండపైకి వెళ్తారు. ఈ మార్గానికి దిగువన విఘ్నేశ్వరుడు, ఆంజనేయస్వామి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించారు. యాగశాలను మరోచోటకు మార్చకుండా ఇప్పటి వరకు ఉన్న చోటనే ఉంచనున్నారు. గొల్లపూడిలో సుమారు రూ.7కోట్లతో గోశాలను నిర్మిస్తున్నారు. దీనికి బదులుగా హైదరాబాద్, తెలంగాణ జిల్లాల నుంచి వచ్చే భక్తుల కోసం వసతి సముదాయం నిర్మిస్తే బాగుంటుందని మంత్రి వద్ద జరిగిన సమావేశంలోనే నిర్ణయించారు. మన్మోహన్‌సింగ్ దీనికే ఓటు వేశారు. దీనితోపాటు గుంటూరు జిల్లా ఉండవల్లిలో గల మూడెకరాల స్థలంలోనూ ఇదే సముదాయాన్ని నిర్మిస్తే అటు నుంచి వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని భావిస్తున్నారు. దీని నిర్మాణానికి అవసరమైన విరాళాలను సేకరిస్తామని పాలక మండలి, ముఖ్యకార్యదర్శికి స్పష్టం చేసింది.

ఇక పాడి వీధిలో ఉన్న వసతిగృహాన్ని ఉత్తరాంధ్ర నుంచి వచ్చే భక్తుల కోసం వినియోగించడానికి వీలుంటుందని అభిప్రాయపడ్డారు. గాంధీ హిల్స్‌కు పక్కన సీవీ రెడ్డి ప్రాంగణంలో జరుగుతున్న రేకుల షెడ్ నిర్మాణం సరైనది కాదని తేల్చి చెప్పారు. అమ్మవారికి తయారు చేసే ప్రసాదాల్లో పెద్ద లడ్డూలు, చక్కెరపొంగలిని పెంచాలని నిర్ణయించారు. అదే సమయంలో రైల్వేస్టేషన్‌లో కొన్నాళ్లపాటు నడిపించి మూసివేసిన కౌంటర్‌ను మళ్లీ తెరిపించనున్నారు. భక్తులకు నిత్యం జరిగే అన్నదానంలో ఉన్న సాంబార్‌ను కొద్దిరోజుల క్రితం రద్దు చేశారు. దీన్ని పునరుద్ధరించాల్సిందేనని మన్మోహన్‌సింగ్ ఈవోను ఆదేశించారు. త్వరలో ఆరుగురితో కమిటీని ఏర్పాటు చేసి సీఎం ప్రణాళికలకు అనుగుణంగా ఏవిధంగా అడుగులు వేయాలో నిర్ణయాలు తీసుకోనున్నారు.

జీవో 279 రద్దు చేయాల్సిందే..!





ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు, సంఘీభావం తెలుపుతున్న వివిధ సంఘాల జేఏసీ నేతలు

● కదం తొక్కిన మున్సిపల్ కార్మికులు
● ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ భారీ ర్యాలీ
● సంఘీభావం తెలిపిన సంఘాల నేతలు

విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 279 కార్మికుల భవిష్యత్‌ను దెబ్బతీసే విధంగా ఉందంటూ మున్సిపల్ కార్మికులు రోడ్డెక్కారు. సీఐటీయూ అనుబంధ సంఘాలు, మున్సిపల్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) నేతృత్వంలో చలో విజయవాడ ర్యాలీ, ప్రదర్శనకు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా కార్మికులు తరలి వచ్చారు. వివాదాస్పద జీఓ 279 అమలును ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రైల్వేస్టేషన్ నుంచి గాంధీనగర్ ధర్నాచౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ, ఎఐటీయూసీ సంఘాలతో పాటు వివిధ మున్సిపల్ అనుబంధ కార్మిక సంఘాల జేఏసీ నేతలు ర్యాలీలో పాల్గొని కార్మికులకు పూర్తి మద్ధతు పలికారు. ఈ సందర్భంగా సీఐటీయూ జనరల్ సెక్రటరీ ఎంఏ గఫూర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను ప్రభుత్వం కట్టు బానిసలుగా చూస్తోందన్నారు. సమాన పనికి సమాన వేతనం, 279 జీఓ రద్దు వంటి ప్రధాన సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారిందని చెప్పారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేష్ మాట్లాడుతూ జీఓ రద్దు కోరుతూ కార్మికులు సమ్మెచేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో చలో విజయవాడ ర్యాలీ, ప్రదర్శనకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర నాయకుడు సీహెచ్ బాబురావు మాట్లాడుతూ కార్మికుల పక్షపాతినని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పచ్చి కార్మిక వ్యతిరేకవాది అన్నారు. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలతో విసుగు చెందిన కార్మికులు కడుపుమండి రోడ్డెక్కాల్సిన దుస్థితి వచ్చిందని తెలిపారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని జేఏసీ నేతలు ఈ సందర్భంగా హెచ్చరించారు. ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ససుమారు 300 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటుచేశారు. ర్యాలీ, ప్రదర్శనలో ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు సామ్రాజ్యం, ఏఐటీయూసీ నేతలు, మున్సిపల్ జేఏసీ నేతలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

ఉద్యోగుల విధివిధానాలపై శిక్షణ



మాట్లాడుతున్న ఆలిండియా లాయర్స్ యూనియన్ సెక్రటరి ఎన్.శ్రీనివాసరావు

బాపట్ల : ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల సంస్థలో ఉద్యోగుల విధివిధానాలపై రెండురోజుల శిక్షణా తరగతులను నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన శిక్షణకు ఆలిండియా లాయర్స్ యూనియన్ సెక్రటరి ఎన్.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉద్యోగుల బాధ్యతలు గురించి తెలియజేశారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు విషయ పరిజ్ఞానం కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని వివిధ హోదాలలో ఉన్న పలువురు ఉన్నతస్థాయి వ్యక్తుల ద్వారా శిక్షణ ఇప్పించారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బాధ్యతలు, ప్రత్యేకతలు, క్రమశిక్షణా చర్యలు, భారతారాజ్యాంగంలోని అధికరణం 311, విచారణాధికారికి గల విస్తృతాధికారులు, బాధ్యతలు, అవినీతి నిరోధకశాఖ కేసులు గురించి పలువురు తెలిపారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ డి.చక్రపాణి అధ్యక్షత వహించగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విజయవాడ అధికారి కె.శ్రీనివాస్, సీనియర్ అడ్వకేట్ కె.కృష్ణారావు, న్యాయవాదులు ఎం.ఉపేంద్ర, సార్వభౌమరావు, కాకినాడ రాజీవ్‌గాంధీ లా ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ డాక్టర్ పివి.త్రినాధ్, మేడపాటి రామిరెడ్డి తదితరులు పాల్గొని శిక్షణనిచ్చారు.

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

దసరా మహోత్సవాలు ఆరంభానికి 28 రోజులు మాత్రమే గడువుంది. దుర్గ గుడిలో ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పాలక మండలి నిమగ్నమైంది. ఉత్సవాల సమయంలో వీఐపీ, వీవీఐపీల దర్శనాల కోసం ప్రత్యేకంగా పున్నమిఘాట్‌లో ప్రొటోకాల్ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు. కొండపైకి వారు చేరుకోవడానికి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేస్తారు. అయితే సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ముఖ్యుల కోసం ఉదయం 6 నుంచి 8, సాయంత్రం 3నుంచి 4గంటలవరకు, మూలా నక్షత్రం రోజున మాత్రం సాయంత్రం గంట మాత్రమే కేటాయించాలని అనుకుంటున్నట్టు సమాచారం. త్వరలో జరగనున్న సమన్వయ సమావేశంలో దీనికి సంబంధించి తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దసరా ఉత్సవాలలో రెవెన్యూ, పోలీసు, న్యాయవిభాగాల నుంచి ప్రత్యేకంగా కొండపై ప్రొటోకాల్ విభాగాలు కూడా పనిచేస్తాయి.

● అమ్మవారికి స్నపన కార్యక్రమం అనంతరం సెప్టెంబరు 21న దసరా ప్రారంభం రోజున ఉదయం 8 నుంచి మాత్రమే భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. తరువాత ప్రతిరోజూ తెల్లవారుజామున 3నుంచి రాత్రి 11గంటల వరకు దర్శన సౌకర్యం ఉంటుంది. మూలానక్షత్రం రోజున రాత్రి రెండు గంగటల నుంచే దర్శనానికి అనుమతిస్తారు.

● ప్రత్యేక కుంకుమార్చనలు రోజూ ఉదయం 7నుంచి 9గంటలవరకు, 10 నుంచి 12గంటల వరకు, మధ్యాహ్నం 1నుంచి 3 గంటలవరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 6గంటల వరకు జరుగుతాయి. ఒక్కో షిఫ్ట్‌లో 200మంది దంపతులు దాకా పాల్గొనవచ్చు. ఏ షిఫ్ట్‌లో పాల్గొంటామంటే ఆ షిఫ్ట్‌కే టికెట్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

● 27వ తేదీన మూలానక్షత్రం సందర్భంగా ఆరోజు సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య రాష్ట్ర ప్రభుత్వం పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుతుంది. చివరి రోజైన 30వ తేదీన పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, తెప్పోత్సవం, శమీ పూజ, అమ్మవారి పారువేట ఉత్సవం వంటివి జరుగుతాయి.

● **అమ్మవారి అవతార విశేషాలు..**

21వ తేదీ: స్వర్ణకవచాలంకృత కనకదుర్గ, బంగారు వర్ణం చీర 22వ తేదీ బాలాత్రిపుర సుందదీదేవి, లైట్ గులాబిరంగు చీర, 23వ తేదీ గాయత్రిదేవి, కాషాయరంగు చీర, 24వ తేదీ అన్నపూర్ణాదేవి, శాండల్‌వుడ్ పసుపు రంగు చీర, 25వ తేదీ లలితా త్రిపురసుందరి దేవి, బంగారు రంగు చీర, 26వ తేదీ మహలక్ష్మిదేవి గులాబీ రంగు చీర, 27వ తేదీ సరస్వతిదేవి, తెలుపు రంగు చీర, 28వ తేదీ: దుర్గాదేవి, ఎరుపు రంగు చీర, 29వ తేదీ: మహిషాసురమర్ధనిదేవి, ఎరుపు రంగు చీర, 30వ తేదీ: రాజరాజేశ్వరిదేవి ఆకుపచ్చ చీర.

కిలో ఒక్క రూపాయే!

● జిల్లాలో 4865 ఎకరాలలో పశుగ్రాస క్షేత్రాలు
● పాల ఉత్పత్తి పెంపే లక్ష్యం ● మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగుకు చర్యలు

పశువులకు గడ్డికోసం రైతులు ఎదురు చూడనక్కర్లేదు. గడ్డి తెచ్చుకునేందుకు వ్యయ ప్రయాసలు పడక్కర్లేదు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో కలిపి 65,495 ఎకరాలలో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. జిల్లాలోని 973 పంచాయతీలలో 4,865 ఎకరాలలో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కిలో గడ్డి ఒక రూపాయి మాత్రమే..



(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

జిల్లాలో ఇప్పుడిప్పుడే పలు ప్రాంతాలలో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేసే కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. డీఆర్‌డీఏ, పశుసంవర్ధక శాఖల సంయుక్త సహకారంతో ఈక్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నారు. నాణ్యమైన పచ్చిగడ్డి కిలో ఒక రూపాయికే అందివ్వడం, పాల ఉత్పత్తిని పెంచడం, స్వయం సహాయక గ్రూపులలోని మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం పశుగ్రాస క్షేత్రాల ముఖ్య ఉద్దేశం..

ప్రస్తుతం పెదపారుపూడి మండలంలో 19 పంచాయతీలు ఉండగా, 95 ఎకరాలలో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే 35 ఎకరాల భూమిని గుర్తించారు. అయితే 11 ఎకరాలకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నారు. తహసీల్దారు, వ్యవసాయశాఖ అధికారి, వెటర్నరీ వైద్యుడు సభ్యులుగా ఉన్న మండల కమిటీ ఎకరాకు, ఏడాదికి రూ. 30 వేలుగా లీజు మొత్తాన్ని నిర్ణయించారు.

గడ్డి రకాలలో తాజాగా కొ-5 అనే రకం వచ్చింది. ఇది ఏడాదిలో ఆరు నుంచి ఎనిమిది సార్లు కోతకు వస్తుంది. క్షేత్రంలో గడ్డి పెరగడం ప్రారంభమయ్యాక 60 నుంచి 65 రోజుల వ్యవధిలోనే మొదటి కోత కోసుకోవచ్చు. ఆతరువాత 45 రోజులకొకసారి కోత కోసుకోవచ్చు. ఎకరాకు 80 నుంచి 100 మెట్రిక్ టన్నుల గడ్డి దిగుబడి వస్తుంది. ఇది పెంపకందారునికి ఏడాదికి రూ.80 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. గడ్డి పెంపకానికి ఎకరానికి రూ. 25 వేలు వ్యయం అవుతుందని అంచనా. కొ-5లో క్రూడ్ ప్రొటీన్ 8 నుంచి 10 శాతం, డ్రై మాటర్ 20 శాతం ఉంటుంది.

● ఆదాయం ఇలా...

పాలిచ్చే ఒక్కో పశువు రోజుకు 25 నుంచి 30 కిలోల పచ్చిగడ్డిని మేస్తుంది. దీంతో పాల ఉత్పత్తి 20 శాతం మేరకు పెరుగుతోంది. అంటే అదనంగా రెండు లీటర్ల పాలు రోజుకు వచ్చినట్లయితే సంబంధిత రైతుకు రూ. 80 నుంచి రూ. 100 వరకు అదనపు ఆదాయం వస్తుంది. ఇలా లెక్కిస్తే ఏడాదికి రూ. 25 నుంచి 30 వేల వరకు ఆదాయం వస్తుంది.

● మైజ్, షుగర్‌గ్రేజ్‌ల నుంచి..

మైజ్, షుగర్ గ్రేజ్‌లు ఏడాదికి మూడు కోతలు వస్తాయి. ఏడాదికి ఒక ఎకరాకు 40 నుంచి 50 మెట్రిక్ టన్నుల గడ్డి వస్తుంది. 80 నుంచి 90 రోజుల వ్యవధిలో కోత కోయవచ్చు. ఏడాదికి రూ. 40 నుంచి రూ 50 వేల ఆదాయం వస్తుంది. ఈరకం గడ్డిలో 10 నుంచి 12 శాతం మేరకు క్రూడ్ ప్రొటీన్ ఉంటుంది. 30 నుంచి 35 శాతం వరకు డ్రై మ్యాటర్ ఉంటుంది. ఎకరాకు రూ. 15 వేలు చొప్పున ఉత్పత్తి వ్యయం అవుతుంది.





ఖాళీగా ఉన్న ఎస్‌బీఐ కార్యాలయం



గాంధీనగర్ ఎస్‌బీఐ వద్ద ధర్నాలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు ఓబులేషు

ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం

● బ్యాంకుల సమ్మె విజయవంతం ● సంఘటిత శక్తి చూపించామంటున్న నాయకులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

బ్యాంకుల సమ్మె విజయవంతం అయింది. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ల ఆధ్వర్యంలో మంగళ వారం దేశవ్యాప్తంగా ప్రధానమైన తొమ్మిది డిమాండ్లతో బ్యాంకుల సమ్మె జరిగింది. విజయవాడలోని అన్ని పబ్లిక్ సెక్టర్ బ్యాంకులు మూతపడ్డాయి. గాంధీనగర్ లోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ వద్ద జిల్లా వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు మహిళలతో సహా పెద్ద సంఖ్యలో చేరుకుని ధర్నా నిర్వహించారు.

ప్రజా వ్యతిరేక బ్యాంకింగ్ సంస్కరణలు, కార్పోరేట్ ఎన్‌పీఏలను రద్దుచేయడం, బ్యాంక్ ఛార్జీలను పెంచ డాన్ని వ్యతిరేకించడంతో పాటు, ఎన్‌పీఏల రికవరీకి పార్లమెంటరీ కమిటీ సిఫారసులను అమలు చేయాలని, బ్యాడ్‌లోన్ల రికవరికి కఠిన చర్యలు తీసుకోవాలని, ఫైనాన్షియల్ రిజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్ బిల్(ఎఫ్‌ఆర్‌డిఐ)ను ఉపసంహరించాలని, బ్యాంక్ బోర్డు బ్యూరోను రద్దు చేయాలని, అన్ని కేడర్లలోను రిక్రూట్‌మెంట్ నిర్వహించాలని, ఉద్యోగులకు సంబంధించిన అంశాలలో రిజల్యూషన్లు చేయాలని డిమాండ్లతో ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పబ్లిక్ సెక్టార్ బ్యాంకులను నిర్వీర్యం చేయడం ఏమాత్రం తగదని చెప్పారు. ప్రజల డబ్బుకు భద్రత, భరోసా ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న బ్యాంకింగ్ సంస్కరణలు పెద్ద సవాల్ వంటిదని, విలీనాలు, ఇంకా ఇతర అంశాలేవీ కూడా ఉద్యోగులకు సానుకూలంగా లేవని చెప్పారు. ఉద్యోగుల సంఘటిత శక్తి ఏమిటో ఈ సమ్మె నిరూపించిందని అన్నారు. ఏఐబీఈఏ నాయకుడు కేవీఎస్ రావు, ఏఐబీఓసీ నాయకుడు వీఆర్‌కె మోహన్, ఎన్‌సీబీఈ నాయకులు పిఎల్ ప్రకాష్, ఏఐబీఓఏ నాయకుడు జి శ్యామ్‌బాబు, బీఈఎఫ్‌ఐ నాయకుడు ఆర్ అజయ్‌కుమార్‌లు ప్రసంగించారు. మహిళా నాయకురాలు మాధురి ఆధ్వర్యంలో నినాదాలతో హోరెత్తించారు. ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు ఓబులేషు, గఫూర్, అనుబంధ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.

ప్రాచీన ఆయుర్వేద పశుచికిత్సకు జిల్లా ఎంపిక

● నున్నలో రైతులకు అవగాహన కల్పించిన బెంగుళూరు వర్సిటీ ప్రొఫెసర్లు

విజయవాడ రూరల్ : గ్రామీణ ప్రాంతాలలోని పశువులు అంతుచిక్కని వ్యాధులతో మృతి చెందుతున్నాయి. ఈ తరుణంలో, అందుబాటులో ఉన్న మొక్కలతో రైతులే స్వయంగా వైద్యం చేసుకోవటంపై ప్రభుత్వం అవగాహన కల్పిస్తోంది. అందులో భాగంగానే ప్రాచీన ఆయుర్వేద పశుచికిత్సకు కృష్ణాజిల్లాను ప్రాథమికంగా ఎంపిక చేశారు. గ్రామాలలో అందుబాటులో ఉన్న కలబంద, పసుపు, సున్నంతో పాటు ఇతర మొక్కలను ఉపయోగించి చిన్న వ్యాధి నుంచి పెద్ద వ్యాధుల వరకు తగ్గించే విధానాన్ని రైతులకు తెలియజేయనున్నారు. అందులో భాగంగానే బెంగుళూరుకు చెందిన ట్రాన్స్ డిసిప్లినరీ యూనివర్సిటీ ప్రొఫెసర్లు పుణ్యమూర్తి, కుమార్ తదితరులు విజయవాడ రూరల్ మండలం నున్నలోని పశువైద్యశాలను మంగళవారం సందర్శించారు. రైతులతో సమావేశం నిర్వహించారు. సుమారు 120కి పైగా చిన్న వ్యాధులతో పాటు భయంకరమైన పొదుగు వ్యాధి నివారణకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. పశువులను మేతకు తోలుకువెళ్లినపుడే, అక్కడే ఉన్న ఆకులు, అలమలతో సొంతంగా ఆయుర్వేద వైద్యం చేసుకునే పద్ధతులను వివరించారు.



ఆయుర్వేద పశువైద్యంపై నున్నలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ట్రాన్స్ డిసిప్లినరీ యూనివర్శిటీ ప్రొఫెసర్ పుణ్యమూర్తి

జిల్లాలోని అన్ని గ్రామాల్లోని రైతులకు పశుసంవర్ధక శాఖ, కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార పరస్పర సహాయ సంఘం ద్వారా అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. పొదుపు వ్యాధి వస్తే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రొఫెసర్ పుణ్యమూర్తి చెప్పారు. వెంటనే పసుపు, సున్నం, కలబంద మిశ్రమాన్ని పడితే తక్షణమే వ్యాధి నయమవుతుందన్నారు. ఈ విషయం తెలియకపోవటంతో రైతులు ఎంతో ఖరీదైన పశువులను కోల్పోతున్నారన్నారు. రైతుల అవగాహన కార్యక్రమంలో బెంగుళూరు యూనివర్సిటీ ప్రొఫెసర్లు కుమార్, నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్‌డీడీబీ) సీనియర్ మేనేజర్ హరికుమార్, మేనేజర్లు లత, కర్పూరన్ స్వామి, ఆంధ్రా, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల మేనేజర్ బీవీ మహేష్, కృష్ణా పాలసమితి జనరల్ మేనేజర్ (జీఎం) జగన్మోహన్‌రావు, పశుసంవర్ధక శాఖాధికారి డి.ప్రసాద్, నున్న ఏడీ డాక్టర్ రాధాకృష్ణ, పాల సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాల హక్కులను విస్మరించిన ప్రభుత్వం

పీసీసీ అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ

విజయవాడ: కృష్ణా నదీజలాల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోందని కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. పొరుగు రాష్ట్రాలు కర్ణాటక, మహరాష్ట్రలు యధేచ్ఛగా నీటి దోపిడీకి పాల్పడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి ప్రధాన నీటి వనరైన శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లోకి వరద నీరు వచ్చే పరిస్థితి లేకపోవడంతో రాష్ట్రంలోని పది జిల్లాల్లో నీటి లభ్యత కరువయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీతో కలిసి పనిచేస్తున్న ప్రభుత్వం విభజన హామీలు నేరవేర్చడం, కృష్ణా జలాల హక్కుల సాధనలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. నంధ్యాల ఎన్నికలపై పెట్టిన శ్రద్ధ తాగు నీటి అవసరాలను గుర్తించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రతి పక్ష హోదాలో ఉన్న వైసీసీ అధినేత జగన్మోహన్ రెడ్డి రాజకీయ విమర్శలు మినహా ప్రజా ప్రయోజనాలపై దృష్టి సారించకపోవడం రాష్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృష్ణా జలాల సాధనలో దూకుడుగా వ్యవహరించి అఖిలపక్ష ప్రతినిధి వర్గాన్ని ప్రధాన మంత్రి ముందుపెట్టి సమస్య పరిష్కారానికికృషిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

26న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పర్యటన

విజయవాడ, ఆంధ్రజ్యోతి : ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు 26వ తేదీన విజయవాడ రానున్నారు. ఆ రోజు ఉదయం న్యూఢిల్లీ నుంచి బయలుదేరి 9.30 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ 15 నిమిషాల పాటు పరిచయ కార్యక్రమాల అనంతరం హెలికాప్టర్‌లో అమరావతికి బయలుదేరుతారు. 10.30 నుంచి 10.45 గంటల వరకు గార్డ్ ఆఫ్ హానర్ స్వీకరిస్తారు. తరువాత 11 నుంచి 12.30 గంటల వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సత్కార కార్యక్రమంలో పాల్గొంటారు. 12.30 గంటలకు పబ్లిక్ ఫంక్షన్‌లో పాలొంటారు. 12.45కు వెలగపూడిలోని సెక్రటేరియట్‌కు చేరుకుంటారు. 1.15 నుంచి 3 గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు. 3.30 గంటలకు బయలుదేరి హెలికాప్టర్‌లో తెనాలి వెళ్తారు. తెనాలిలో అలపాటి వెంకటరామయ్య శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని, ఆయన విగ్రహాన్ని అవిష్కరిస్తారు. సాయంత్రం 5.10 నిమిషాలకు తెనాలిలో బయలుదేరి హెలికాప్టర్‌లో విజయవాడ గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడినుంచి ఆత్కూరు లో స్వర్ణభారతి ట్రస్ట్ కార్యక్రమంలో పాల్గొంటారు. 27వ తేదీ ఉదయం 9.30, 10.30 మధ్యలో స్వర్ణబారతి ట్రస్ట్‌లో మెడికల్ క్యాంప్‌ను ప్రారంభిస్తారు.

స్వర్ణభారత్‌లో ఏర్పాట్లు పరిశీలన

ఆత్కూరు(ఉంగుటూరు): 27వ తేదీన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఏర్పాటు చేసిన మెడిక్యాంపును ప్రారంభించనున్న దృష్ట్యా మంగళవారం కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణభారత్ ట్రస్ట్ ఆడిటోరియంలో తగిన విధంగా సీటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రధాన వేదికపై ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం వీఐపీల సిట్టింగ్ ఉండాలన్నారు. పంచాయతీ అధికారులు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఈ పర్యటనలో జేసి-2 మార్కండేయులు, నూజివీడు ఆర్‌డివో సిహెచ్ రంగయ్య, డిఎల్‌పివో బాలయోగి, తహసిల్దార్ ఎం.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆవిష్కరణలు.. అభివృద్ధి సోపానాలు

- సృజనాత్మక ఆలోచనలతోనే వ్యాపారావకాశాలు
- మోదీ, చంద్రబాబు పథకాలు యువతకు వరం
- నైపుణ్యాభివృద్ధిని విద్యాసంస్థల కరికులంలో చేర్చాలి
- పీబీ సిద్ధార్థలో ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్ జాతీయ సదస్సు

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్: యూజీసీ, స్కిడ్ స్టార్టప్‌ల సౌజన్యంతో మంగళవారం నగరంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలో 'ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్, అభివృద్ధి సాధనకు వ్యూహాత్మక ముందడుగు' అంశంపై రెండురోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయస్థాయి సదస్సు ప్రారంభమైంది. ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో డాక్టర్ వి.వల్లీకుమారి సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ లక్ష్యాలు, సన్‌రైజ్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లపై రెండు నిమిషాల సీడీని ప్రదర్శించి సభికుల్లో స్ఫూర్తిని నింపారు.



సదస్సు ప్రారంభిస్తున్న ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో డాక్టర్ వి.వల్లీకుమారి

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో కేవీ సత్యనారాయణ.. దేశాభివృద్ధి రేటు మిగిలిన ప్రపంచదేశాలతో పోలిస్తే అధికంగా ఉన్నా ఉపాధి కల్పనలో వెనుకబాటులో ఉండటం అందరూ ఆందోళన చెందాల్సిన పరిణామమంటూ చేసిన కీలకోపన్యాసం ఆలోచింపచేసింది. సిద్ధార్థ అకాడమి అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టార్టప్‌ల స్థాపన దిశగా ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని కోరారు. ప్రిన్సిపల్ మేకా రమేష్ మాట్లాడుతూ సెమినార్ నిర్వహించే అవకాశం తమ కళాశాలకు దక్కడం గర్వకారణమన్నారు. స్కిల్ డవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాన్ని త్వరలోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు.

కళాశాల డీన్, ఎంబీఏ విభాగం హెచ్‌వోడీ, సెమినార్ డైరెక్టర్ రాజేష్ సి.జంపాల సదస్సు లక్ష్యాలను వివరించారు. తొలిరోజు నిర్వహించిన టెక్నికల్ సెషన్స్‌లో హ్యాపీ మైండ్స్ సొల్యూషన్స్ స్టార్టప్ వ్యవస్థాపకుడు లీలాధరరావు, ఆల్‌కెమిస్ట్ ఫైనాన్షియల్ కన్సల్టెంట్స్ వ్యవస్థాపకుడు సీఏ బొప్పన రాజా, సీరియల్ ఎంటర్‌ప్రెన్యూర్, సాప్ మేనేజర్(జర్మనీ) మేదరమెట్ల శ్రీనివాసులు, పయోడ్‌సాఫ్ట్ కన్సల్టెంట్, పీసీఎస్ బిజినెస్ సెంటర్ వ్యవస్థాపకుడు బి.శ్రీచరణ్, 360 డిగ్రీస్ డిజిటల్ స్టూడియో సీఈవో చిట్నేని బాలకృష్ణ, ఇన్‌టీమాల్ ఇన్నోవేషన్స్ అండ్ సాఫ్ట్‌వేర్ వ్యవస్థాపకుడు కోటగిరి విజయ్, సెంటో టెక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు అంగిరేకుల సుదర్శన్‌లు వివిధ అంశాలపై ప్రసంగించారు.

సంస్థల స్థాపన, నిర్వహణ, వినియోగదారులకు చేరువయ్యే క్రమంలో తమ అనుభవాలను సదస్సు ముందుంచారు. మొత్తం వివిధ కళాశాలలు, ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమ వర్గాల నుంచి మొత్తం 64 మంది వివిధ అంశాలపై పత్రసమర్పణ చేశారు. కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, పీవీపీ సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ కొండపల్లి శివాజీబాబు, ప్రెస్ అండ్ మీడియా ఇన్‌చార్జి రెహమాన్, సెమినార్ కోఆర్డినేటర్లు డాక్టర్ బి.జయప్రకాష్, డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు, డాక్టర్ ఎస్.బి.రాజేంద్రప్రసాద్, డాక్టర్ జె.దుర్గాప్రసాద్, పలు స్టార్టప్‌ల అధిపతులు, ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ, స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్, స్కిడ్ స్టార్టప్ ప్రతినిధులు, అధ్యాపకులు, పలు కళాశాలల అధ్యాపకులు, పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. సదస్సులో భాగంగా ప్రసంగించిన వక్తలు ఇంకా ఏమన్నారంటే...

ఐదో తరగతి నుంచే నైపుణ్యాభివృద్ధి

ఐదో తరగతి నుంచే నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ఇప్పటికే శ్రీకారం చుట్టాం. ఎనిమిది నుంచి 12వ తరగతి విద్యార్థులకు 20 నుంచి 25 ట్రేడ్‌లలో నైపుణ్యం కల్పించి భారత ప్రభుత్వతి ధ్రువీకరణ పత్రం అందజేస్తాం. రాష్ట్రంలోని 450 కళాశాలల్లో ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ సెంటర్లు నెలకొల్పాం.

- కేవీ సత్యనారాయణ, ఎండీ, సీఈవో, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

సమాజావసరాలకు తగినట్టు ఉండాలి

ఆలోచన కార్యరూపం దాల్చి స్టార్టప్‌గా మారి ప్రజలకు చేరువ కావాలంటే నాయకత్వ లక్షణాలు అవసరమవుతాయి. సాఫ్ట్ స్కిల్స్ పెంచుకుంటే ఈ దిశగా మార్పు వస్తుంది. నూటికి తొంభై స్టార్టప్స్ లక్ష్యాన్ని చేరడంలో విఫలమవడానికి కారణం ఇదే.

- డాక్టర్ వి.వల్లీకుమారి, సీఈవో, ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ

స్టార్టప్‌లకు ఆర్థికలేమి అడ్డంకి కాదు

ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్‌లో తీసుకురావాల్సిన మార్పులపై చర్చించడానికి సదస్సు ఓ వేదిక అవుతుందని ఆశిస్తున్నా. ఆవిష్కరణలు విజయవంతం కావాలంటే సమర్థవంతమైన టీమ్ వర్క్, టార్గెట్‌ను ఖచ్చితంగా చేరువయ్యే మార్కెటింగ్ టెక్నిక్‌లు ప్రధాన భూమిక పోషిస్తాయి. స్టార్టప్‌లు స్థాపించడానికి ఆర్థిక లేమి అడ్డంకి కాదు.

- రాజేష్ సి.జంపాల, డైరెక్టర్, ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్ నేషనల్ సెమినార్

విద్యార్థుల్లో సామాజిక స్పృహ

మన విద్యార్థుల్లో సామాజిక స్పృహ కూడా అధికమే. కావాల్సిందల్లా పరిశ్రమలు స్థాపించడానికి, ఉపాధి సాధించడానికి అవసరమైన వాతావరణం అభివృద్ధి చేయాల్సి ఉంది.

- డాక్టర్ వేమూరు రవికుమార్, అధ్యక్షుడు, ఏపీ ఎన్ఆర్టీ

వైఫల్యాలు మంచిదే

కొత్త ఆవిష్కరణలు రాత్రికి రాత్రి పుట్టుకొచ్చేయవు. వైఫల్యం ఎదురైంది కదా అని నూతనంగా ఆలోచించడం మానేయకూడదు. లక్ష్యం దిశగా నిర్విరామంగా శ్రమించాలి. **- చామర్ల తిరుమలరావు**

120 ఎకరాలు జరీబు నమోదుకు నో

- జిల్లా స్థాయి కమిటీ నివేదికలు
- రైతులకు ఆర్డర్ కాపీలు

తుళ్లూరు: రాజధానిలో 125 ఎకరాలు జరీబు భూములుగా నమోదు చేసిన వాటిని జిల్లా స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికలు ఆధారంగా కలెక్టర్ పరిశీలించి వాటిని జరీబుగా ప్రకటించలేమని, మెట్టగానే పరిగణిస్తున్నామని తేల్చి చెప్పారు. వివరాల్లోకి వెళితే... లాండు పూలింగ్‌లో ప్రభుత్వం జరీబుకు, మెట్టకు వేర్వేరుగా ప్యాకేజీలు ప్రకటించింది. అప్పట్లో పరిశీలించి జరీబు వాటికి ఆ ప్యాకేజీని అమలు చేశారు. అయితే ఇంకా కొంత భూమిని జరీబుగా పరిగణించాల్సి ఉందని కొందరు రైతులు సీఆర్‌డీఏ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అప్పటి ఆర్డీవో భాస్కరనాయుడు ఆధ్వర్యంలో డివిజన్ కమిటినీ నియమించి పరిశీలించారు. డివిజన్ కమిటీ పరిశీలించి వాటిని జరీబు ప్యాకేజీ కింద నమోదు చేశారు. అందులో మెట్టను కూడా జరీబుగా నమోదుచేసి కొంతమంది అమ్ముకున్నారని సీఆర్‌డీఏకి ఫిర్యాదులు అందాయి. వాటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళటంతో జిల్లాస్థాయి కమిటీని కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ ఫిర్యాదులపై జూలై మొదటివారంలో కమిటీ ఛైర్మన్ సీఆర్‌డీఏ భూవ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు, అగ్రికల్చర్ హార్టికల్చర్, భూగర్భ జలాల అధికారులు పరిశీలించి కలెక్టర్‌కు సీల్డ్ కవర్‌లో నివేదికలు సమర్పించారు. ఆయా భూములలో 20 సంవత్సరాల క్రితం ఏయే పంటలు పండి ఉన్నాయో జిల్లా కమిటీ పరిశీలించి నివేదికలు తయారు చేసింది. వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ బోరుపాలెం, అబ్బరాజుపాలెం, రాయపూడి, కొండమరాజుపాలెం రెవెన్యూ పరిధిలోని 125 ఎకరాలను జరీబులుగా కాకుండా మెట్టగానే పరిగణిస్తున్నట్లు ఆర్డర్ కాపీలను పంపారు. మంగళవారం సీఆర్‌డీఏ డిప్యూటీ కలెక్టర్లు ఆర్డర్ కాపీలను సంబంధిత రైతులకు అందజేశారు.

అత్యాధునిక ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పనకు శ్రీకారం

- రూ.1,520కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచిన ఏడీసీ

ఆంధ్రజ్యోతి, అమరావతి: అభివృద్ధి చెందిన దేశాల్లో కానవచ్చే అత్యాధునిక మౌలిక వసతులను రాజధానిలోనూ ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ యోచనను ఆచరణలో పెట్టడంలో తొలి దశగా అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) తాజాగా పిలిచిన టెండర్లు నిలవబోతున్నాయి. అమరావతిలోని అత్యధిక ప్రాంతాలను పరస్పరం అనుసంధానించేందుకు ఉద్దేశించిన 10 ప్రాధాన్య రహదారుల పొడవునా ప్రపంచస్థాయి ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కల్పించేందుకు మొత్తం రూ.1520.28 కోట్ల అంచనా వ్యయంతో ఈ సంస్థ టెండర్లు ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఆయా రంగాల్లో పేరెన్నికగన్న జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఈ పనులను చేయించాలనుకుంటున్న ఏడీసీ అందుకుగాను ఈ-ప్రొక్యూర్‌మెంట్ విధానంలో బిడ్లను కోరింది. చైనాకు చెందిన సుప్రసిద్ధ సంస్థ జీఐఐసీ ద్వారా అమరావతి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మాస్టర్ ప్లాన్‌ను ఏడీసీ రూపొందింపజేయగా, వివిధ మౌలిక వసతులకు సంబంధించి సమగ్రంగా ఉన్న సదరు బృహత్ ప్రణాళికకు ముఖ్యమంత్రి కొద్ది నెలల క్రితం ఆమోద ముద్ర వేసిన విషయం విదితమే. ఆ మాస్టర్ ప్లాన్‌ను అనుసరించి, రాజధానిలోని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి పరచడంలో భాగంగా ఏడీసీ దానిని కొన్ని ప్యాకేజీలుగా విభజించి, దశలవారీగా అమలుకు ఉపక్రమించింది. తొలిగా.. పైన పేర్కొన్న టెండర్లను పిలిచింది. బిడ్ల స్వీకరణకు వచ్చే నెల 11వ తేదీ వరకూ గడువునిచ్చింది. వివరాలిలా ఉన్నాయి...

- ఈ-6, ఈ-8, ఈ-10, ఈ-12, ఈ-14, ఎన్-4, ఎన్-9, ఎన్-11, ఎన్-14, ఎన్-16 అనే 10 ప్రయారిటీ రోడ్ల వెంబడి అత్యాధునిక, స్మార్ట్ ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేసేందుకు ఈ బిడ్లను ఉద్దేశించారు. ఇందులో భాగంగా ఈ రహదారుల వెంట స్టార్మ్‌వాటర్ డ్రెయిన్లు, వాటర్‌సప్లై నెట్‌వర్క్, విద్యుత్తు మరియు ఐసీటీ వ్యవస్థల కోసం యుటిలిటీ డక్ట్‌లు, రీయూజ్ వాటర్ పైప్‌లైన్లు, వాకింగ్ మరియు సైక్లింగ్ ట్రాక్స్, అవెన్యూ ప్లాంటేషన్, స్ట్రీట్ ఫర్నిచర్ ఇత్యాది వాటి ఏర్పాటుకు సంబంధించిన డిజైన్ల రూపకల్పనతోపాటు నిర్మాణం జరపాల్సి ఉంటుంది.
- వీటిల్లోని మొదటి ప్యాకేజీలో ఈ-10 (ఐనవోలు- పెనుమాకల మధ్య), ఈ-14 (నీరుకొండ- మంగళగిరిల మధ్య), ఎన్-16 (నెక్కల్లు- దొండపాడుల మధ్య) ఉండగా, వీటికయ్యే వ్యయాన్ని రూ.435.20 కోట్లుగా పేర్కొన్నారు.
- 2వ ప్యాకేజీలో ఎన్-9 (ఉద్ధండరాయునిపాలెం- నిడమర్రుల మధ్య), ఎన్-4 (నవులూరు- వెంకటపాలెం), ఎన్-14 (శాఖమూరు- అబ్బరాజుపాలెంల మధ్య) ఉండగా, వీటికి సంబంధించిన ఇన్‌ఫ్రా కల్పనకు రూ.570.80 కోట్లతో అంచనాలు రూపొందించారు.
- ఆఖరి ప్యాకేజీలోని ఈ-6 (మందడం- అనంతవరంల మధ్య), ఈ-8 (నెక్కల్లు- కృష్ణాయపాలెంల మధ్య), ఈ-12 (యర్రబాలెం- నీరుకొండ), ఎన్-11 (లింగాయపాలెం- ఐనవోలుల మధ్య) రోడ్లు ఉండగా, వీటి పనులకు రూ.514.28 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేశారు.

సెక్రటేరియట్, హెచ్‌వోడీల భవనాలపై వర్క్‌షాప్



అధికారులనుద్దేశించి మాట్లాడుతున్న షణ్మోహన్

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానిలో నిర్మించనున్న గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో సెక్రటేరియట్, హెచ్‌వోడీలకు అవసరమైన స్థలంపై వాటి ప్రతినిధులతో సీఆర్డీయే నిర్వహించిన వర్క్‌షాపులో విపులంగా చర్చించారు. విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఇందులో 31 డిపార్ట్‌మెంట్లు, 98 హెచ్‌వోడీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని, తమ కార్యాలయాలకు ఎంతెంత విస్తీర్ణం కావాలో తెలియజేశారు. గవర్నమెంట్ కాంప్లెక్స్ మాస్టర్ ఆర్కిటెక్ట్ అయిన నార్మన్ ఫోస్టర్ ప్లస్ పార్ట్‌నర్స్, ఆ సంస్థతో కలసి పని చేస్తున్న (లోకల్ కొలాబొరేటింగ్ ఆర్కిటెక్ట్) జెనెసిస్ ప్రతినిధులు, సీఆర్డీయే అదనపు కమిషనర్ సగిలి షణ్మోహన్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ పరిపాలనా విభాగం నుంచి వివిధ శాఖలు, విభాగాలకు గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో అవసరమైన ఆఫీస్ స్పేస్‌కు సంబంధించిన వివరాలను సీఆర్డీయే ఇప్పటికే తెలుసుకుంది. ఆ సమాచారం ఆధారంగా ఆయా శాఖలవారీ అవసరాల గురించి వర్క్‌షాపులో సమగ్రంగా చర్చించారు. ఒక్కొక్కదానికి ఎన్ని ఛాంబర్స్ ఉండాలి, అవి ఎలా ఉండాలి, ఎన్ని భవనాలు అవసరమవుతాయి, అవి ఎన్ని అంతస్థుల్లో ఉండాలన్న విషయాలపై చర్చ సాగింది. మొత్తం సుమారు 30 లక్షల చదరపుటడుగుల విస్తీర్ణం ఉండేలా ఈ కార్యాలయాల భవనాల డిజైన్లను రూపొందించనున్నారు. ఈ వర్క్‌షాపులో చర్చించిన అంశాలను ప్రాతిపదికగా తీసుకుని, సచివాలయం, హెచ్‌వోడీల భవన సముదాయాల డిజైన్ ఏవిధంగా ఉండాలనే విషయంపై మాస్టర్ ఆర్కిటెక్ట్ సంస్థ ఒక అవగాహనకు వస్తుందని శ్రీధర్ తెలిపారు.

పెట్టుబడుల ఆకర్షణకు వ్యూహం

అమరావతి ఆర్థికాభ్యున్నతిపై సమావేశం

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానికి దేశ విదేశాల నుంచి పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సీఆర్డీయే, ఏపీఈడీబీ (ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి మండలి) ఉన్నతాధికారుల మధ్య మంగళవారం విస్తృతస్థాయిలో చర్చలు జరిగాయి. విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్న విధంగా ఆర్థిక కార్యకలాపాలు స్వల్పకాలంలోనే ఊపందుకుని, సంపద సృష్టి జరగాలంటే అనుసరించాల్సిన వ్యూహం, పాటించాల్సిన ప్రణాళికపై ఇందులో చర్చించారని తెలిసింది. అంతర్జాతీయస్థాయిలో అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ను మరింతగా ఇనుమడింపజేస్తేనే వివిధ రంగాలకు చెందిన ప్రఖ్యాత సంస్థలు అందులో ఇబ్బడిముబ్బడిగా కొలువు తీరతాయని, అప్పుడే ఈ నగరం ప్రగతిపథంలో దూసుకుపోతుందని అభిప్రాయపడ్డారని సమాచారం. సింగపూర్ నిపుణులు సైతం పాల్గొన్న ఈ సమావేశంలో ఏపీఈడీబీ సీఈవో జాస్తి కృష్ణకిశోర్, సీఆర్డీయే ఎకనమిక్ డెవలప్‌మెంట్ విభాగపు డైరెక్టర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏడీపీకి ఇద్దరు డైరెక్టర్ల నియామకం

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానిలోని 6.84 చదరపు కిలోమీటర్లలో సీడ్ క్యాపిటల్‌ను అభివృద్ధి పరచనున్న అమరావతి డెవలప్‌మెంట్ పార్ట్‌నర్ (ఏడీపీ) బోర్డులో ఇద్దరిని డైరెక్టర్లుగా నామినేట్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారంనాడు ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) సీఎండీ, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శులు డైరెక్టర్లుగా వ్యవహరిస్తారని పేర్కొంది.



క్లాస్.. మాస్



- ఫార్మల్స్‌గానూ, క్యాజువల్స్‌గానూ చినోస్
- కుర్రకారు మనసు దోచేస్తున్న టూ ఇన్ వన్ ఫ్యాషన్
- టాప్‌గా ఏది వేసినా అదరగొట్టే లుక్

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్ : జీన్స్, జీన్స్, జీన్స్... కుర్రాళ్ల ఒంటి మీద ఎప్పుడూ ఇవే కనిపిస్తాయి. అందులోనూ డెనిమ్‌వే అత్యధికం. ఏళ్లుగా వాటిలోనే కనిపిస్తూ కొత్త లుక్ రావాలంటే ఎలా వస్తుంది.. అందుకే వాటిని కాసేపు పక్కన పెట్టి చినోస్ వెంటపడుతోంది విజయవాడ యూత్. కుర్రాళ్ల మనసెరిగి కాబోలు వస్త్రదుకాణదారులు సైతం తమ వస్త్ర శ్రేణిలో చినోస్‌కు సముచిత స్థానం ఇస్తున్నారు.

చినోస్‌తో రోజుకో లుక్

అటు ఫార్మల్స్‌గానూ, ఇటు క్యాజువల్స్‌గానూ టూఇన్ వన్‌గా వేసుకునే వెసులుబాటే చినోస్‌ను యువతకు నచ్చేలా చేసింది. జీన్స్‌లో అలాంటి వెసులుబాటు ఎలాగూ లేదు. అవి వంద శాతం క్యాజువల్సే. చినోస్‌పై షర్ట్ వేస్తే క్లాస్ లుక్ వచ్చేస్తుంది. కాస్త మాస్ లుక్ కావాలంటే టీషర్ట్ వేసేయవచ్చు. ఇంకా వాటిలోని రంగుల్ని అనుసరించి మనలోని క్లాస్, మాస్ పర్సంటేజిని తగ్గించుకోవచ్చు. పెంచుకోవచ్చు. డెనిమ్స్ కంటే కూడా చినోస్ ఒంటికి కూడా అతి సహజంగా సూట్ అయిపోతాయి. జీన్స్‌ను అన్ని కాలాల్లోనూ వేసుకోలేం. కానీ చినోస్‌తో ఆ సమస్యలేదు. కాలాన్ని బట్టి మార్చాల్సిన అవసరం లేకుండా వాటితో నడిపించేయవచ్చు. వేసవిలో కాస్త లైట్ కలర్స్ వేసుకుని వర్షాకాలం, శీతాకాలాల్లో ముదరు రంగులోకి మారితే సరి. జీన్స్‌లో రంగులు పరిమితం బ్లూ లేదంటే బ్లాక్. వాటిపైనే మెరుగులు, చిరుగులు ఏవైనా.. కానీ చినోస్‌తో ఆ బాధ లేదు. గ్రీన్, రెడ్, బ్లూ, బ్లాక్, ఎల్లో... ఇలా వాటిలోనే కాస్త అటుఇటుగా ఎన్ని రంగులైనా మార్చేయొచ్చు. చినోస్‌లో ఎదుటి వారికే కాదు మీకు మీరే రోజూ కొత్తలుక్‌లో కనిపిస్తారు.

సమయం... సందర్భానుసారంగా డ్రెసింగ్



మనం వెళ్లే ప్రదేశం.. సందర్భం.. అక్కడ ఉండే మనుషులు అక్కడి వాతావరణం.. అక్కడి వారి స్వభావం అనుసరించి డ్రెస్ చేసుకునే వెసులుబాటు చినోస్‌తో మన సొంతం అవుతాయి. జీన్స్‌లో అలాంటి సౌలభ్యం ఉండదు. క్లాస్ లుక్ కావాలంటే లేతరంగు చినోస్‌కు బూట్లు తోడవ్వాలి. బయటకు వెళ్లినపుడు రాముడు మంచి బాలుడి ఇమేజ్ కావాలంటే నేవీ బ్లూ చినోస్ మీద పోలో షర్ట్ వేసేస్తే సరి. అదే కలర్‌ఫుల్ చినోస్ వేసి అడుగున మడత పెడితే చాలు మాస్‌లుక్ వచ్చేస్తుంది. రంగుల్లోనే కాదు.. ఫినిషింగ్‌ను అనుసరించి కూడా చినోస్‌లో చాలా మోడల్స్ వస్తున్నాయి. కొన్ని ట్రౌజర్స్ మాదిరి స్ట్రైయిట్ కట్‌లో ఉంటే మరికొన్ని టైట్ ఫిట్‌గా ఉంటాయి. ఒకసారి ట్రయిల్ వేసి చూసుకుంటే మీకు ఏది నప్పుతుందో తేలిపోతుంది. చినోస్‌కు మ్యాచింగ్‌గా సాధ్యమైనంత వరకూ మరీ ఫార్మల్‌గా అనిపించే షర్ట్‌లు, షూ వేయకపోవడమే మేలని నిపుణులు పేర్కొంటున్నారు. అలా వేస్తే కాస్త ఎబ్బెట్టుగా ఉంటాయనేది వారి భావన.

టాప్ ఏదైనా నప్పేస్తాయ్

నిజానికి చినోస్ వస్త్రప్రపంచంలో చాలా ఏళ్లుగానే ఉన్నాయి. చినోస్ అంటే చైనాలో తయారైనవి అర్థం. మొదట్లో ఈ రకం ప్యాంట్లు చైనాలోనే తయారయ్యేవి. వందేళ్ల క్రితమే సైనికుల యూనిఫామ్‌గా వెలుగులోకి వచ్చినా ఫ్యాషన్ ప్రపంచం దృష్టిలో పడి అనేక ప్రయోగాలకు నోచుకుంటున్నది మాత్రం గత కొన్నేళ్లుగానే... మొదట్లో వంద శాతం కాటన్‌తో తయారైనా ఇప్పుడు కాటన్, సింథటిక్‌లను కలిపి తయారుచేస్తున్నారు. అప్పట్లో సామాన్యులు చినోస్‌ను మెచ్చినా ఖాకీ, నేవీబ్లూ, బూడిద రంగుల్లోనే ఎక్కువగా వచ్చేవి. ఫ్యాషన్ గురూలు వీటికి కొత్త రంగులు అద్దడంతో కుర్రకారు దృష్టి వీటి మీద పడింది. ముఖ్యంగా కాలేజి కుర్రాళ్ల మనసు దోచేస్తున్నాయి. జీన్స్ మాదిరిగానే చినోస్‌కు పైన వేసుకోవడానికి ఆప్షన్స్ చాలా ఉంటాయి. టీషర్ట్, వేసి ఆపైన జాకెట్ వేసుకున్నా లేదంటే ఓన్లీ షర్ట్, పోలో, హుడీలు కూడా చినోస్‌కు నప్పుతున్నాయి. ఇంకెందుకు ఆలస్యం చినోస్ వేసుకుని హాయిగా రంగుల మయ ప్రపంచంలో విహరించండి.



ఆరోగ్యానికి పండగ

- చవితి పూజలో పత్రికి ప్రత్యేక స్థానం
- ప్రతి ఆకులోనూ ఓ ఔషధం





వినాయకచవితి.. పిల్లల పండుగ.. ప్రకృతి పండుగ. మట్టి, నీరు, మొక్క వీటి చుట్టూనే తిరిగే పండుగ.. మట్టితో విగ్రహాన్ని తయారు చేసి, ప్రకృతిలో లభించే ఆకులు, పువ్వులు, కాయలను సేకరించి గణనాథుని పూజించడం, ఆ తరువాత సందడి సందడిగా సంబరంగా నీటిలో నిమజ్జనం చేయడం... ఈ మొత్తంలోనూ పెద్దల కంటే పిల్లల సందడే అధికం. పండుగకు ఎవరు ఎన్ని ఆర్భాటాలు చేసినా, గణనాథునికి ఇష్టమైన పత్రితో పూజ చేసి తీరాల్సిందే. మొత్తం 21రకాల ఆకుల్ని (పత్రాలు) తీసుకురావటం పిల్లలకు సరదా. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో యువకులు పత్రి తీసుకురావడాన్ని గొప్ప హోదాగా భావిస్తుంటారు. పూజ కోసం సేకరించే పత్రిలో ఎన్నో ఆరోగ్య వైద్యరహస్యాలు దాగి ఉన్నాయి. పత్రి పేరుతో బాలలకు వృక్షశాస్త్ర పరిజ్ఞానం అందించడం చవితి పండగకు మాత్రమే ఉన్న ప్రత్యేకత. ఈ పత్రిలోని శాస్త్రీయత, వాటిని ఇంటి వైద్యంగా ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం.

సత్యనారాయణపురం : వినాయక చవితి రోజు విఘ్నేశ్వరుడిని 21రకాల ఆకులతో పూజిస్తారు. మాచీపత్రం (మాచపత్రి), దూర్వపత్రం (గరిక), అపామార్గ పత్రం (ఉత్తరేణి), బృహతీ పత్రం (ములక), దుత్తూర (ఉమ్మెత్త) తులసీ, బిల్వపత్రం (మారేడు) బదరీ పత్రం (రేగు) చూతపత్రం (మామిడి), కరవీరపత్రం (గన్నేరు), మరువక పత్రం (ధవణం) శమీపత్రం (జమ్మి), విష్ణు క్రాంత పత్రం, సింధువార పత్రం (వావిలి), అశ్వత్థపత్రతం (రావి), దాడిమీపత్రం (దానిమ్మ), జాజి పత్రం (జాజిమల్లి), అర్జునపత్రం (మద్ది), దేవ దారు పత్రం, గండీ పత్రం (లతాదుర్వా), అర్క పత్రం (జిల్లేడు)

గన్నేరు



గన్నేరు విషపూరితమైన అసోసైనసీ కుటుంబానికి చెందిన చెట్టు. దీన్ని రోస్బే అని అంటారు. జంతువులు వీటిని తింటే విషం వల్ల అక్కడికక్కడే మరణిస్తాయి. వీటిలో ఒలియాండ్రిన్, ఒలియాండ్రిజవిన్ అనే రెండు రసాయినాలు ఎక్కువ మోతాదులో ఉంటాయి. అవి మనిషి శరీరంలోకి వెళ్లినప్పుడు మరణిస్తాడు.

మరువం



ఇది సువాసనలు చిందే చిన్నమొక్క. దీని శాస్త్రీయ నామం సిడ్రస్‌డియోడర్. ఈ ఆకు కీళ్ల నెప్పులకు, చర్మవ్యాధులు, హృదయ సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది. ఈ పత్రాన్ని వేడినిళ్లలో వేసుకొని స్నానం చేస్తే శరీర దుర్వాసన మాయం అవుతుంది.

శమీవృక్షం



హిందువులు ఈ చెట్టును విశేషంగా పూజిస్తారు. పాండవులు అజ్ఞాతవాసంలో తమ ఆయుధాలను ఉంచిన చెట్టు. శాస్త్రీయనామం ప్రోసోపిస్ సైనిజెరా. వైదిక భాషలో శమీవృక్షాన్ని అరణీ అనే పేరుతో పిలుస్తారు. కుష్టురోగ నివారణకు, అవాంఛిత రోమాల నివారణకు జమ్మి ఆకులను ఉపయోగిస్తారు. అయుర్వేదంలో ఆకులు, పువ్వులు, విత్తనాలు, చెట్టు బెరడు అన్నీ ఉపయోగిస్తారు.

శంఖుపుష్పం



పుష్పించే మొక్కలో ఫాబేసి కుటుంబానికి చెందిన ఎగబాకే మొక్క. దీనికి విష్ణు క్రాంతం అనే పేరుకూడా ఉంది. ఈ చెట్టు గుబురుగా పెరుగుతుంది. భూసారాన్ని పెంచుతుంది. దీని వేరు విరేచనకారి. దీని విత్తనాలను నరాల బలహీనతను పోగొట్టడానికి ఉపయోగిస్తారు.

సింధూవార పత్రం

దీనికే వావిలి ఆకు అని పేరు. శాస్త్రీయనామం విటెక్స్‌నెగుండో. సుగంధభరితంగా ఉంటుంది. ఈ ఆకులు వాత సంబంధమైన నొప్పులను, వాపులను తగ్గించేందుకు వాడతారు. పువ్వులను కలరా, కాలేయ, గుండెజబ్బుల నివారణకు వాడతారు. ఈ పత్రాల రసం పిల్లల్లో మూర్ఛ వ్యాధులకు ప్రథమ చికిత్సగా పని చేస్తుంది.

దాడిమీ పత్రం



లలిత సహస్రనామాల్లో అమ్మవారికి దాడిమి కుసమప్రభ అనే నామం కనిపిస్తుంది. దీని శాస్త్రీయ నామం పునికాగ్రనాటం. ఇది పండ్లజాతుల్లో మేలైనది. తినడానికి రుచిగా ఉంటుంది. దీనిలో విటమిన్ ఎ.సి.ఇ.బి5 ఉన్నాయి. దానిమ్మ మనఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. పండ్లలోని ఇల్లాజిక్ యాసిడ్ ను చర్మంపైన రాస్తే సూర్యకిరణాల తాలూకా ప్రభావం నుంచి రక్షణ కలుగుతుంది. శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల సమాహారం. ఇవి కణాల విధ్వంసానికి కారణమయ్యే ఫ్రీరాడికల్స్‌ను తొలిగించి, వృద్ధాప్యాన్ని దూరం చేస్తాయి. అల్జీమర్స్, క్యాన్సర్‌ను అడ్డుకుంటాయి.

అర్జునపత్రం



దీన్నే మద్ది కాకు అంటారు. ఇది ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగపడుతుంది. వ్రణాలను మాన్పడంలో బాగా ఉపయోగిస్తుంది. ఈ చెట్టు బెరడులో కాల్షియం అధికంగా ఉంటుంది. అల్యూమినియం, మెగ్నిషియం కూడా ఉంటాయి. దీని బెరడు అధిక రక్తపోటు, గుండె నొప్పి నివారణకు ఉపయోగపడుతుంది. ఈ బెరడు కాషాయంతో కాలిన గాయాలు, పుళ్లు తగ్గుతాయి.

జిల్లేడు లేదా ఆర్కపత్రం



తెల్లజిల్లేడు, ఎర్రజిల్లేడు, రాజు జిల్లేడు, అనేక రూపాల్లో దొరుకుతుంది. శాస్త్రీయనామం కాలోట్రోపిస్ ప్రోసెరా. ఈ ఆకు చర్మసమస్యలను తగ్గిస్తుంది. ఈ ఆకు పాలను పసుపుతో కలిపి ముఖానికి రాసుకుంటే ముఖవర్ఛస్సు పెరుగుతుంది.

గండకీ పత్రి



ఇది అరణ్యాలలో మాత్రమే అరుదుగా లభిస్తుంది. గండకీ వృక్షపు ఆకు మొండి దీర్ఘవ్యాధులకు దివ్య ఔషధం. ఆస్థమాకు కూడా ఔషధం.

దేవదారు



ఇది ఎక్కువగా అరణ్యాల్లో పెరుగుతుంది. ఈ ఆకులంటే పార్వతీ దేవికి మహాఇష్టం. చల్లని ప్రదేశంలో ముఖ్యంగా హిమాలయ పర్వతాల వద్ద పెరుగుతుంది. శాస్త్రీయనామం సిడ్రస్ డియోదారా. దేవదారు ఆకులను తెచ్చి ఆరబెట్టిన తర్వాత ఆకులను నూనెలో వేసి కాచి చల్లార్చిన తర్వాత నూనే తలకి రాసుకొంటే మెదడుకు కంటి సంబంధరోగాలు ధరిచేరవు. శరీర వేడిని తగ్గిస్తుంది.

బృహతీ పత్రం

ఆకుపచ్చ రంగులో ఉంటుంది. తెల్లని చారలతో గుండ్రని పళ్లతో ఉంటుంది. ఈ చెట్టు గుబురుగా పెరుగుతుంది. దీనిలో తెలుపు, నీలిరంగు పువ్వులు పూసే రెండురకాలు ఉంటాయి. దీనిని ములక అంటారు. ఈ చెట్టు శాస్త్రీయ నామం సోలానం సురాటెన్స్. ఈ ఆకును నీళ్లలో కాచి, ఆకులను ఉప్పుతో కలిపి నూరి, కీళ్ల నెప్పులు ఉన్న చోట కట్టు కడితే ఉపశమనం కలుగుతుంది. ఆ ఆకు చూర్ణం దురదలకు, నొప్పులకు పనిచేస్తుంది. కషాయంతో పుక్కిలిస్తే, నోటి దుర్వాసన పోతుంది.



ఉమ్మెత్త

ఇది చిన్న పుష్ప జాతి మొక్క. దీని శాస్త్రీయ నామం దత్తురా ఫాస్టుయొసా. ఇది ఒక పొద లాంటి శాశ్వత మూలిక. ఈ మొక్కలు ప్రపంచంలోని అన్ని వెచ్చని అడవి ప్రాంతాల్లో పెరుగుతాయి. ఉపిరితిత్తుల వ్యాధి నివారణకు, మానసిక వ్యాధుల నివారణకు ఇది అద్భుత ఔషధం.

తులసి




ఔషధ పరంగానూ, ఆధ్యాత్మికంగానూ ప్రాముఖ్యత ఉన్న మొక్క. శాస్త్రీయ నామవ ఓసినమ్ టెన్యుయిఫ్లోరమ్. ఇందులో రెండు జాతులు ఉన్నాయి. ముదురు రంగులో ఉండే జాతిని కృష్ణతులసి అనీ, కొంచెం లేత రంగులో ఉండే దానిని రామతులసి అనీ అంటారు. ఈ ఆకుల రసాన్ని ఆయుర్వేదంలోనూ, ఇంటి వైద్యంలోనూ విస్తృతంగా వాడతారు. జలుబు, తలనొప్పి ఉదర సంబంధ వ్యాధులకు తులసిని ఔషధంగా వాడతారు.

మారేడు లేదా బిల్వపత్రం



దీని ఆకులు సుగంధభరితంగా ఉంటాయి. పువ్వులు ఆకుపచ్చరంగుతో కూడిన తెలుపు రంగులో ఉండి, కమ్మని వాసన వెదజల్లుతాయి. మారేడు కాయలు గట్టిగా ఉంటాయి. విత్తనాలు చాలా ఉంటాయి. అతిసారం, మొలలు నివారణకు మారేడు పండ్లరసం పనిచేస్తుంది. దీని ఆకుల రసాన్ని తీసుకుంటే చక్కెర వ్యాధి అదుపులో ఉంటుంది.




మామిడి

ఇది భారతదేశపు జాతీయ ఫలం. ఈ మధుర ఫలాలను ఇష్టపడన వారు అరుదు. ఇవి మాంతిఫెరా ప్రజాతికి చెందిన వృక్షాలు. వీటి కాయల్లో కెరోటిన్, విటమిన్ సి, కాల్షియంఎక్కువ.



మాచీ పత్రం : మాచీపత్రం ఒక రకమైన మందు మొక్క. దీని శాస్త్రీయనామం ఆర్టిమీసియా వల్గారిస్. ఇది అస్టరేసి కుటుంబానికి చెందినది. ఈ ఆకు లేత పచ్చరంగులో ఉంటుంది. సువాసనలు వెదజల్లుతుంది. ఈ ఆకుని పసుపు, నువ్వుల నూనేతో కలిపి నూరి ముద్దను చర్మవ్యాధులు ఉన్న చోట రాస్తే, తర్వగా వ్యాధి నివారణ అవుతుంది.



దూర్వారం : ఇంది రెండు కొనలు కలిగి ఉన్న జంట. దీని శాస్త్రీయ నామం సియానోడాన్ డాక్టిలోన్. ఎటువంటి నేలలో అయినా పెరుగుతుంది. ఆకుపచ్చ రంగులో ఉండి సులభంగా దొరుకుతుంది. ఆకారం అస్తవ్యస్తంగా ఉంటుంది. చిన్న మొక్కగా పెరుగుతుంది. డయేరియా, మూత్రసంబంధ వ్యాధులను తగ్గిస్తుంది. మగవారికి సంతాన నిరోధకంగా పని చేస్తుంది.



ఉత్తరేణి : ఆపామార్గపత్రం అని కూడా అంటారు. శాస్త్రీయనామం అఖిరాంధస్ అస్పరా. ఆ ఆకు ముదురు పచ్చరంగులో ఉంటుంది. ఆకారం అస్తవ్యస్తంగా ఉంటుంది. ఉత్తరేణి ఆకుల రసం కడుపునొప్పికి, అజీర్తికి, మొలలకు, ఉడుకు గడ్డలకు, చర్మపు పొంగుకు మంచి మందుగా ఉపయోగ పడుతుంది. దీని వేర్లతో పళ్లు తోమితే చిగుళ్లు, పళ్లు గట్టిపడతాయి. ఆకుల రసాన్ని గాయంపై పూస్తే రక్త స్రావాన్ని నిరోధిస్తుంది.

రాఘవయ్య పార్కులో ఆహ్లాదకర వాతావరణం

కార్పొరేషన్ : నగర ప్రజలకు పార్కుల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా నగర పాలక సంస్థ కృషి చేస్తోందని మేయర్ కోనేరు శ్రీధర్, నగర కమిషనర్ జె.నివాస్ తెలిపారు. ఎంజీ రోడ్డులోని రాఘవయ్య పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన వర్టికల్ గార్డెన్ సెల్ఫీ పాయింట్, ఎల్ఈడీ లైటింగ్ సిస్టమ్ ను మంగళవారం వారు లాంఛనీయంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణా న్ని అందించడానికి నగరపాలక సంస్థ అనేక లక్షల రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు. రాఘవయ్య పార్కులో ఏర్పాటు చేసిన వర్టికల్ గార్డెన్ సెల్ఫీ పాయింట్, ఎల్ఈడీ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయడానికి సుమారు రూ.30 లక్షలు వ్యయం అయినట్లు తెలిపారు. పార్కులో మొట్టమొదటి సారి సెల్ఫీ పాయింట్‌ను ఆకర్షణీయంగా అభివృద్ధి పర్చామని, అదేవిధంగా ఫౌంటెన్‌కు అందంగా రంగులు తీర్చిదిద్దినట్లు తెలిపారు. పార్కులో నగర వాసులు సేద తీరే విధంగా పార్కులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దున్నట్లు చెప్పారు. అనంతరం వర్టికల్ గార్డెన్ సెల్ఫీ పాయింట్ వద్ద మేయర్, కమిషనర్ సెల్ఫీ దిగి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ప్రదీప్‌కుమార్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



వర్టికల్ గార్డెన్ వద్ద సెల్ఫీ దిగుతున్న మేయర్ కోనేరు శ్రీధర్, నగర కమిషనర్ నివాస్

ధార్మిక, విజ్ఞాన పరీక్షల విజేతలకు బహుమతి ప్రదానం

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ఏటా తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆరు, ఏడు తరగతుల విద్యార్థులకు 'ధర్మపరిచయ', ఎనిమిది నుంచి పదో తరగతుల విద్యార్థులకు 'ధర్మ ప్రవేశిక' పేరుతో నిర్వహించిన పరీక్షల్లోని విజేతలకు టీటీటీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీకాంత్‌రెడ్డి మంగళవారం బహుమతులు అందజేశారు. ధర్మపరిచయ విభాగంలో జి.అలేఖ్య (ప్రథమ), ఎ.డి.ఫరీదా బేగం (ద్వితీయ), బి.గాయత్రి (తృతీయ) బహుమతులు గెలుచుకున్నారు. ధర్మప్రవేశిక విభాగంలో వి.నిఖితారెడ్డి (ప్రథమ), టి.పవన్ కల్యాణ్ (ద్వితీయ), ఎస్.యశ్వని(తృతీయ) స్థానాలను సాధించారు. బహుమతి ప్రదానోత్సవంలో టీటీడీ మేనేజర్ శోభారాణి, సమరసతా సేవా ఫౌండేషన్ జిల్లా ప్రచారక్ సురేష్, వీహెచ్‌పీ పీఆర్వో నాగలింగం శివాజీ తదితరులు పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రాలు అందుకుంటున్న విజేతలు

కృష్ణానది జలాల పంపకం సక్రమంగా జరిగేలా చూడాలి

● ఎఫెక్ట్ కమిటీ సభ్యుల వినతిపత్రం



వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర జల వనరుల శాఖ ఎఫెక్ట్ కమిటీ సభ్యులు

విజయవాడ : కృష్ణానదీ జలాల నీటి పంపకాలు సక్రమంగా జరిగేలా చూడాలని యాజమాన్య బోర్డుకు రాష్ట్ర జలవనరుల శాఖ ఎఫెక్ట్ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. నగరంలోని ఒక హోటల్‌లో మంగవారం జరిగిన కృష్టా రివర్ బోర్డు సమావేశంలో ఛైర్మన్ ఎస్.కె.శ్రీవాస్తవను కలిసి వినతిపత్రం అందజేశారు. నీటి పంపకాల విషయంలో బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా పంపకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రాష్ట్ర జలవనరుల శాఖ ఎఫెక్ట్ కమిటీ సభ్యులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణరావు, వివిధ జిల్లాల కమిటీ సభ్యులు ఉన్నారు.

సికింద్రాబాద్, విజయవాడ నుంచి వేలంకిణికి ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్ : దక్షిణ మధ్య రైల్వే వేలంగిణికి ఆరు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు సీపీఆర్వో ఉమామహేశ్వరరావు తెలిపారు. యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ రైళ్లను నడుపుతున్నామన్నారు. సికింద్రాబాద్ - 07060 నెంబర్ గల వేలంకిణి రైలు సెప్టెంబర్ ఐదో తేదీ ఉదయం 7.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.35 కు వేలంగిణి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 07059 నెంబర్‌తో సెప్టెంబర్ తొమ్మిదో తేదీ సాయంత్రం 6.45కు బయలుదేరి మరుసటిరోజు రాత్రి 8.05 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుందన్నారు.

వేలంకిణి-విజయవాడకు రెండు ప్రత్యేక సర్వీసులు

07413 నెంబర్ గల వేలంగిణి - విజయవాడ రైలు సెప్టెంబర్ ఆరో తేదీ మధ్యాహ్నం 12.50కు బయలుదేరి విజయవాడకు మరుసటి రోజు మధ్యాహ్నం 3.10కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 07412 నెంబర్‌తో విజయవాడలో సెప్టెంబర్ ఎనిమిదో తేదీ మధ్యాహ్నం 3.10కు బయలుదేరుతుంది. వేలంగిణికి మరుసటి రోజు 12.25కు చేరుకుంటుంది. ఈ ప్రత్యేక రైళ్లలో స్లీపర్, ఏసీ తరగతులు బెర్తులు అందుబాటులో ఉన్నట్టు రైల్వే అధికారులు తెలిపారు.

కాకినాడ - విజయవాడ మధ్య ప్రత్యేక రైళ్లు...

07061 నెంబర్‌తో కాకినాడ స్పోర్ట్ నుంచి విజయవాడకు సెప్టెంబర్ ఐదో తేదీ ఉదయం తొమ్మిది గంటలకు బయలుదేరి విజయవాడకు మధ్యాహ్నం 1.30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 07062 నెంబర్‌తో విజయవాడలో సెప్టెంబర్ పదో తేదీ మధ్యాహ్నం 1.45కు బయలుదేరి కాకినాడకు సాయంత్రం ఆరు గంటలకు చేరుకుంటుంది.

తెలుగు భాషోద్యమ సమాఖ్య ఉద్యమం

● హామీలు కొండంత - ఆచరణలో శూన్యం

విజయవాడ : ప్రాథమిక స్థాయి నుంచే మాతృభాషకు చిన్నారులను దూరం చేసి, వారి వికాసాన్ని అడ్డుకునే విధానానికి విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తామని తెలుగు భాషోద్యమ సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ సామల రమేష్‌బాబు, కార్యదర్శి డాక్టర్ వి.సింగారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ గ్రంథాలయంలో ఈనెల 23న బుధవారం ఉదయం 11 గంటలకు జరిగే అంశాలపై తెలుగు భాషోద్యమ సమాఖ్య మిత్ర మండలితో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించడానికి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

సూక్తి

మనకోసం చేసే పని
మనతోనే
అంతరించిపోతుంది.
పరుల కోసం చేసేది
శాశ్వతంగా నిలుస్తుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!

2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.



పాండాలకు ఓ ఆసుపత్రి

నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.



జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల బారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకువచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

పదాలు కనుక్కోండి

F I E L K C U S Y E N O H
N P B C A G Z Q T T P F Y
G B N L R Z I Q D A I S Y
P O I F G O Y T E L O I V
R L G D I H C R O L J B Q
H E A E L Q B U G X I B X
H Y W V R O V Q S Q Y L I
Q S F O E A G M P F S Y Y
U L U S L N N I R Q N X A
M R Q W X F D I R O A C S
L T U L I P N E U A P E T
C K V C E X S U R M M X E
D A F F O D I L S D M S R

ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM, HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD, ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?



మీరు చంద్రుడి పైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. ష్యభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....


నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసా హారా? శాకాహారా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్!
టీచర్ : !!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : మందారం
జంతర్‌మంతర్ :
1. భవిష్యత్తు
2. రామాయణం
3. అభివృద్ధి
4. సంవత్సరం
జంబ్లింగ్ వర్డ్స్ :
1. MILK
2. DUTY
3. SALT
4 ROCK

బొమ్మ గీయండి



రంగులు అద్దండి



నర్రా కన్‌స్ట్రక్షన్స్‌పై వేటు

● గడువు దాటినా పూర్తి చేయని ఫలితం ● హైకోర్టు సూచనతో ఆర్ అండ్ బీ చర్యలు ● జేఎన్‌టీయూకే బృందానికి అధ్యయన బాధ్యతలు ● నివేదిక అందాక తిరిగి టెండర్లు ● ఇప్పటికే పలు దఫాల నోటీసులు ● రూ.11లక్షల వరకు జరిమానా



సివిల్ కోర్టు ఆవరణలో అసంపూర్తిగా ఉన్న కోర్టు కాంప్లెక్స్ భవనం

ఆంధ్రజ్యోతి, విజయవాడ : గడువు ముగిసింది! అయినా కోర్టు కాంప్లెక్స్ పూర్తి కాలేదు! కాంప్లెక్స్ నిర్మాణంలో పట్టుమని పది శాతం పనులు కూడా చేపట్టకుండా జాప్యం చేస్తూ వస్తున్న నిర్మాణ సంస్థ 'నర్రా కన్‌స్ట్రక్షన్స్'పై హైకోర్టు సూచనలతో ఆర్ అండ్ బీ వేటు వేసింది. కాంట్రాక్టును రద్దు చేసింది. కోర్టు కాంప్లెక్స్ త్వరితగతిన పూర్తి చేయడానికి, ప్రస్తుత పరిస్థితిపై నివేదిక సమర్పించడానికి కాకినాడ జేఎన్‌టీయూకు ఆర్ అండ్ బీ బాధ్యతలు అప్పగించింది. జేఎన్‌టీయూ ప్రొఫెసర్ల బృందం ప్రాథమిక పరిశీలన జరిపి, రికార్డులు తీసుకు వెళ్లింది. త్వరలో మరోసారి వచ్చి పరిశీలించి పూర్తిస్థాయి నివేదిక సమర్పించనుంది. ఆ నివేదిక ఆధారంగా తిరిగి టెండర్లు పిలుస్తారు.

పాత సివిల్ కోర్టు ప్రాంగణంలో రూ.58 కోట్లతో 'మల్టీ స్టోర్డ్ కోర్టు కాంప్లెక్స్' నిర్మాణ పనులకు ఆర్ అండ్ బీ 2014లో శ్రీకారం చుట్టింది. జీ+7 విధానంలో మొత్తం వివిధ రకాలైన 21 కోర్టులు ఈ కాంప్లెక్స్‌లో కొలువు తీరేలా డిజైన్స్ రూపొందించారు. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టు సంస్థ 'నర్రా కన్‌స్ట్రక్షన్స్'తో ఫిబ్రవరి 14, 2012లో ఆర్ అండ్ బీ ఒప్పందం చేసుకుంది. కాంప్లెక్స్‌ను 2017 ఫిబ్రవరి 13 నాటికి పూర్తి చేసి అప్పగించాలి. కాంప్లెక్స్ పనుల్లో పట్టుమని పది శాతం కూడా పూర్తి కాలేదు. ఆర్ అండ్ బీ అధికారులు 25శాతం జరిగాయని చెబుతున్నారు. కాంట్రాక్టు సంస్థ జాప్యంపై న్యాయవాదుల్లో అసహనం పెరిగి పోయింది. హైకోర్టు న్యాయమూర్తులు విజయవాడ వచ్చినపుడు స్థానిక న్యాయవాదులు ఇదే విషయం ఏకరువు పెట్టారు. సంస్థ తీరుపై విమర్శలు వెలువెత్తాయి. దీంతో ఆర్ అండ్ బీ శాఖాపరంగా అనేక చర్యలు చేపట్టినా కాంట్రాక్టు సంస్థలో స్పందన కన్పించ లేదు. ఫలితంగా ఆర్ అండ్ బీ అధికారులు రూ.11 లక్షల జరిమానా విధించారు. అయినా పురోగతి లేకపోవడంతో చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. సంస్థకు చట్ట ప్రకారం నోటీసులు ఇస్తూ వచ్చింది. ఈలోపు హైకోర్టు స్పందించింది. కాంప్లెక్స్ నిర్మాణంలో జాప్యం సమంజసం కాదని, తక్షణం కాంట్రాక్టు సంస్థను రద్దు చేసి, తిరిగి టెండర్లు పిలవాలని ఆదేశించింది. వారి సూచనలకు ఆర్ అండ్ బీ వెంటనే స్పందించి, సంస్థపై వేటు వేసింది. కాంట్రాక్టు సంస్థకు ఇప్పటివరకు రూ.10 కోట్లు ఆర్ అండ్ బీ చెల్లించినట్టు, ఇంకో కోటి రూపాయలు చెల్లించాల్సి ఉందని సమాచారం.

జేఎన్‌టీయూకు అప్పగించిన బాధ్యతలు ఏమిటి ?

కాకినాడకు చెందిన జేఎన్‌టీయూ ప్రొఫెసర్ల బృందానికి ఆర్ అండ్ బీ బాధ్యతలు అప్పగించింది. ఒకరకంగా ఆ బృందం కన్సల్టెన్సీగా వ్యవహరిస్తుంది. ప్రస్తుతం కాంట్రాక్టు సంస్థ ఎంత వరకు పనిచేసింది? ఇంకా ఎంత మిగిలి ఉంది? అన్న విషయాలను బృందం అధ్యయనం చేయాలి. మిగిలిన పనులకు సంబంధించి తాజా అంచనాలను కూడా ఆ బృందమే రూపొందించాలి. అన్నింటినీ నివేదిక రూపంలో పొందుపర్చి ఆర్ అండ్ బీకు అందజేయాలి.

నివేదిక రాగానే టెండర్లు

శేషుకుమార్, ఆర్ అండ్ బీ ఎస్ఈ

నిర్మాణానికి సంబంధించి ఆశించినంత పనులు జరగలేదు. కేవలం 25 శాతమే పూర్తయ్యాయి. కాంట్రాక్టు సంస్థపై చర్యలు తీసుకున్నందున... అందుకు సంబంధించి నూతన అంచనాలు రూపొందించి జేఎన్‌టీయూ బృందం నివేదిక అందజేయాలి. అది రాగానే తిరిగి టెండర్లు పిలుస్తాం.



తిరిగి ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులు

బందరురోడ్డు విస్తరణ పనులు తిరిగి ప్రారంభం

● గంగూరు - పోరంకి మార్గంలో మెట్టు దిగిన బాధితులు

పెనమలూరు : గంగూరు-పోరంకిలో బందరు రోడ్డు విస్తరణ పనుల నష్టపరిహార విషయంలో వివాదం తలెత్తడంతో కొందరు కోర్టులను ఆశ్రయించారు. దీంతో పనులకు ఆటంకం ఏర్పడింది. అధికారులు వారు చేయాల్సింది చేశారు. చేసేది లేక బాధితులు ఓమెట్టు దిగి వచ్చి కేసు ఉపసంహరించుకుంటామని, నష్టపరిహారం చెల్లించాలంటూ తాహసీల్దార్ వి. మురళీకృష్ణను కలిసి బ్యాంకు అకౌంట్లు, డాక్యుమెంట్లు అందజేశారు. పెనమలూరు మండలపరిధిలోని గోసాల, గంగూరు, కానూరు, పెనమలూరు, పోరంకిలకు చెందిన ప్రాంతీయుల సహకారం అందించడంతో వివాదం సమసింది.

గంగూరు నుంచి పోరంకి వరకు రోడ్డుకు రెండు వైపులా అధికారులు మంగళవారం తిరిగి విస్తరణ పనులు చేపట్టారు. కామయ్యతోపు నుంచి పోరంకి చేపలకుండీల సెంటర్ వరకు 150అడుగులు, అక్కడ నుంచి బందరు వరకు 200 చొప్పున విస్తరణ చేపట్టనున్నారు.

మహిళా సాధికారతకు చేయూత

సూరంపల్లి (గన్నవరం)

మహిళా సాధికారతకు ఊతమిస్తూ మహిళా ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోంది. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు డిజైన్ బ్లౌజ్‌లు, డ్రెస్సుల తయారీలో నిపుణులను తయారు చేస్తోంది. గ్రామీణ ప్రాంత మహిళల జీవితాలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోంది. 45 రోజులపాటు శిక్షణ పొంది వారు ఉన్నతంగా జీవిస్తూ, కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పాటునందిస్తూ, వారితోపాటు మరెంతో మందికి పరోక్షంగా అండగా నిలుస్తున్నారు.

శిక్షణతోపాటు ఉపాధి కల్పించడం, కాస్త ఆర్థికంగా ఉన్న వారికి చిన్న పరిశ్రమ పెట్టుకుంటే వర్క్ ఆర్డర్‌లు ఇప్పించడం జరుగుతోంది. పెద్ద పరిశ్రమలు పెట్టుకునే వారికి బ్యాంకుల ద్వారా రుణం అందించే బాధ్యతను కూడా ఎలీప్ సంస్థ నిర్వహిస్తోంది. ఎంటర్ ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా బ్యాంకర్లు, ఆడిటర్‌లు, మహిళా పారిశ్రామిక వేత్తల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. మహిళలు కూడా ఎంతో ఆసక్తి కనబరుస్తూ శిక్షణ పొందుతున్నారు. శిక్షణ పొందే వారిని 'ఆంధ్రజ్యోతి' పలకరించగా వారి లక్ష్యాలను వివరించారు.



డిజైన్ బ్లౌజ్ కటింగ్‌లో శిక్షణ ఇస్తున్న టీచర్

నేటి నుంచి డిజైనర్ డ్రస్సులు, బ్లౌజ్‌ల తయారీపై ఉచిత శిక్షణ

సూరంపల్లిలో ఎలీప్ సంస్థ పారిశ్రామిక వాడలో ఈనెల 23 నుంచి నెల రోజుల పాటు ఔత్సాహిక మహిళలకు డిజైనర్ డ్రస్సులు, బ్లౌజ్‌ల తయారీపై ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్నట్లు అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఎలీప్) ఛైర్‌పర్సన్ కె.రమాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మరికొందరికి ఉపాధి కల్పించటమే లక్ష్యం



శిక్షణ బాగుంది. అధునాతన పరికరాలతో శిక్షణ ఇస్తున్నారు. డిజైన్‌లు అర్థమయ్యే విధంగా తెలుపుతున్నారు. మరో పది మందికి నేర్పే విధంగా తయారు చేస్తున్నారు. తనతోపాటు మరికొందరికి ఉపాధి కల్పించడమే లక్ష్యం.

- కె.అమరేశ్వరి, పోతవరప్పాడు

ఇతరులకు సహాయం అందిస్తా



సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌కు ఉపయోగపడుతోంది. ఆర్థికంగా నిలిచేందుకు ఇదొక ఉపాధి మార్గంగా భావిస్తున్నాం. ఉచిత శిక్షణ ఇవ్వడం మా అదృష్టం. ఇతరులకు నావంతు సహాయం అందిస్తా.

-ఎల్.శ్రీదేవి, ఆగిరిపల్లి

గ్రామీణ మహిళలకు వరం



గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఎలీప్ ఒక వరం. నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నారు. బ్లౌజ్‌ల తయారీకి మంచి డిమాండ్ ఉంది. కుట్టినందుకు రూ.100 నుంచి రూ.5వేల వరకూ తీసుకుంటున్నారు. దీనిపై శిక్షణ పొందేందుకు ఆసక్తి కలిగింది.

- భార్గవి, చనుపల్లివారిగూడెం

మెళకువలతో కుట్టు శిక్షణ



ఇప్పటివరకూ 15 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చాం. ఒక్కొక్క బ్యాచ్‌కు 30 మంది ఉంటారు. 45 రోజుల్లో పూర్తిశిక్షణ ఇస్తాం. టేబుల్, బ్లాక్ బోర్డుపై పేపర్ కటింగ్‌ను తెలియజేస్తాం. వారికి కుట్టులో మెళకువలు నేర్పిస్తాం. శిక్షణ అనంతరం ఉపాధి సాధించేందుకు వారిలో ఆత్మవిశ్వాసం నెలకొల్పుతాం.

- పి.సింధు, ట్రైనర్

రైతుబజార్ ధరలు



(నిన్నటివి)

టమాటో 37-00, వంకాయ (గులాబీ) 24-00, వంకాయ (గుండ్రం) 18-00, బెండకాయలు 15-00, పచ్చిమిర్చి-సన్నం 13-00, కాకరకాయలు 12-00, బీర నాటు 14-00, క్యాబేజీ 18-00, క్యారెట్ 48-00, దొండకాయలు 18-00, బంగాళా దుంపలు 13-00, ఉల్లిపాయలు 22-00, గోరు చిక్కుళ్ళు 20-00, దోస 10-00, సొరపెద్ద/చిన్న 8-00/7-00, పొట్ల 12-00/10-00, అరటి1కి 8-00/7-00, చిక్కుళ్లనాటు 38-00, చిక్కుళ్ల హైబ్రిడ్ 28-00, చామదుంప 25-00, మునగ పెద్దది/ చిన్నది 5-00/4-00, ఆకుకూరలు 2-00, కంద కేజీ 25-00, బీట్‌రూట్ 22-00, కాప్సికం 47-00, కీరదోస 20-00, ఫ్రెంచ్ బీన్స్ 56-00, ఆకాకర-108-00, పెండలం 20-00, నిమ్మకాయలు డజను 16-00/14-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 10-00/5-00, పొదీన 3-00/7-00, ముల్లంగిదుంప (ఒకటికి) 8-00, పచ్చి మామిడి (పెద్ద/చిన్న) 8-00/6-00, పిచ్చుక పొట్ల 8-00

గరుడ, ఇంద్ర బస్సు రిజర్వేషన్



విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లు ఆర్టీసీ సర్వీసులు

సర్వీసు	సమయం	బస్సు	23	24	25	26
35105	ఉ.04.30	(మియాపూర్,గ)	35	43	46	46
3565	ఉ.05.30	(మియాపూర్,గ)	25	47	41	45
3567	ఉ.06.30	(మియాపూర్,గ+)	35	38	47	46
3581	ఉ.07.30	(బీహెచ్‌ఈఎల్,గ)	40	42	47	45
3657	ఉ.10.30	(మియాపూర్,గ)	31	43	46	45
3858	ఉ.11.30	(ఆర్‌జీఐఎ-గరుడ)	14	23	38	22
3559	మ.13.00	(ఏఎస్‌రావు,గ)	30	38	39	39
3571	మ.13.30	(బీహెచ్‌ఈఎల్)	33	26	41	47
35117	మ.14.15	(ఆర్‌జీఐఏ,గ)	31	19	34	36
3583	మ.14.30	(మియాపూర్,గ+)	32	33	46	47
3886	మ.15.00	(ఆర్‌జీఐఎపి,గ)	21	12	22	31
3573	మ.15.30	(మియాపూర్,గ+)	37	23	44	47
3585	సా.4.30	(మియాపూర్,గ)	38	11	47	39
35133	సా.5.00	(మియాపూర్,గ)	45	27	46	46
35135	సా.05.30	(మియాపూర్,గ)	40	22	44	44
35085	సా.06.30	(మియాపూర్,గ)	45	19	44	47
35189	రా.9.00	(ఆర్‌జీఐ,గ)	26	40	20	25
35155	రా.10.00	(మియాపూర్,గ)	19	22	21	22
35179	రా.10.00	(ఆర్‌జీఐ, ఏపీ,వె)	14	17	11	11
3938	రా.10.00	(మధురవాడ,గ)	24	11	35	39
9377	రా.11.15	(మియాపూర్,గ)	38	38	39	32
3575	రా.10.15	(మియాపూర్,ఏసీ)	31	39	43	45
3599	రా.10.45	(మియాపూర్,గ)	44	43	46	46
3633	రా.10.30	(మియాపూర్,గ+)	43	41	47	45
3579	రా.10.45	(ఏఎస్‌రావు, గ)	35	29	36	37
3838	రా.11.00	(మియాపూర్,గ+)	45	44	46	45
3569	రా.11.15	(మియాపూర్,గ)	32	25	35	31
3545	రా.11.30	(బీహెచ్‌ఈఎల్)	43	31	45	43
3872	సా.5.00	(బెంగళూర్, గ)	23	19	36	12
3874	సా.6.00	(బెంగళూర్, గ)	27	16	37	12
35115	రా.8.30	(వీజేఏ-సీఎస్‌ఐ,గ)	35	28	37	31
3918	రా.9.30	(వీజేఏ-సీఎస్‌ఐ, గ)	36	00	35	25
3876	రా.8.00	(కుప్పం, గ)	20	14	33	22
47140	రా.10.00	(తిరుపతి,ఏసీ)	38	31	46	42
47138	రా.10.30	(తిరుపతి,ఏసీ)	44	25	43	42
35103	రా.10.30	(విశాఖ, ఇంద్ర)	34	32	37	37
6058	రా.9.45	(కడప ఇంద్ర)	14	02	00	35
6727	రా.6.15	(విజయ-ఏటీపీ)	32	00	36	37

వివరాలకు ఫోన్ : 0866- 2523928లో సంప్రదించవచ్చు

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తునాగం డి) జింక్

15. FAME : GOCH : : KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు

17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?


ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడివైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండ్రుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు

36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక ప్రాంతం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు


37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ	8) ఎ	15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
2) బి	9) డి	16) డి	24) బి	32) సి	40) సి
3) ఎ	10) సి	17) బి	25) ఎ	33) బి	41) సి
4) సి	11) ఎ	18) బి	26) బి	34) ఎ	42) బి
5) ఎ	12) సి	19) ఎ	27) సి	35) సి	43) ఎ
6) బి	13) డి	20) సి	28) సి	36) బి	44) బి
7) సి	14) సి	21) బి	29) ఎ	37) డి	45) సి
		22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బీహెచ్ఈఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బీహెచ్ఈఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటీస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బీహెచ్ఈఎల్, ఇడీఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటీ మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఈ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బీఈ/ బీటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డీఆర్‌డీఓ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్‌ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచాయతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అసోం
19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు
34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

			22) డి	31) బి	40) డి
			23) సి	32) బి	41) ఎ
1) ఎ	8) బి	15) సి	24) సి	33) డి	42) ఎ
2) బి	9) డి	16) ఎ	25) ఎ	34) ఎ	43) బి
3) సి	10) డి	17) సి	26) బి	35) బి	44) సి
4) సి	11) ఎ	18) ఎ	27) డి	36) సి	45) సి
5) సి	12) సి	19) ఎ	28) బి	37) ఎ	46) సి
6) బి	13) డి	20) సి	29) ఎ	38) సి	47) ఎ
7) ఎ	14) బి	21) బి	30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్ఫర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

అంగన్‌వాడీలకు సొంత భవనాలు

స్థలాలు గుర్తించాలని కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశం



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

విజయవాడ : జిల్లాలో అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మూడు వేల 812 అంగన్‌వాడీ కేంద్రాలుండగా వాటిలో రెండు వేల 722 కేంద్రాలకు సొంత భవనాలున్నాయని గుర్తించామని, సొంత భవనాలు లేని కేంద్రాల భవన నిర్మాణాలకు తక్షణమే ఆయా ప్రాంతాల్లో స్థలాలను గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాలు అంగన్‌వాడీ భవన నిర్మాణాల కోసం ముందుకొస్తున్న నేపథ్యంలో స్థానిక దాతల సహకారం తీసుకోవాలని సూచించారు. డీఆర్‌ఓ ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఆర్డీఓ ఎస్.హరీష్, డీపీఓ ఆనంద్‌బాబు, ఐసీడీఎస్ పీడీ కె.కృష్ణ పాల్గొన్నారు.

యూత్ రెడ్ క్రాస్ బలోపేతానికి కృషి

జిల్లాలో యూత్ రెడ్‌క్రాస్, జూనియర్ రెడ్‌క్రాస్‌ల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు లక్ష్మీకాంతం తెలిపారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ రేచల్ చటర్జీ (రిటైర్డ్ ఐఏఎస్ అధికారిణి) జనరల్ సెక్రటరీ ఎస్.బాలసుబ్రహ్మణ్యంతో రెడ్‌క్రాస్ సేవలపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సేవలు విస్తృతం చేసి యువతకు చేయూతనిచ్చే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. కళాశాలల్లో జూనియర్ రెడ్‌క్రాస్ సంస్థలు పనిచేసే విధంగా యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశామన్నారు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకును బలోపేతం చేయడానికి కార్పొరేట్ రెస్పాన్సిబులిటీ కింద నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నామని అందులో భాగంగా జిల్లాలోని తహసీల్దార్లకు నిధుల సేకరణకు సూచించామన్నారు. అనంతరం రెడ్‌క్రాస్ సంస్థ చైర్మెన్ రేచల్ చటర్జీ మాట్లాడుతూ యువతకు వృత్తి నైపుణ్యం పెంపొందించే విధంగా వివిధ కోర్సులపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంస్థ కార్యాలయ నిర్వహణకు కావల్సిన స్థలం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రెడ్‌క్రాస్ అధ్యక్షులు డాక్టర్ ఎం.శ్రీధర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఇళ్ల రవి, ఆర్డీఓహరీష్. తహసీల్దార్ శివరావు సమావేశంలో పాల్గొన్నారు.

యువతలో నైపుణ్యం పెరగాలి

స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో



మాట్లాడుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో సత్యన్నారాయణ



దేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

మొగల్రాజపురం : భారతదేశ యువతలో నైపుణ్యం పెరగాలని, వివిధ దేశాల యువత నైపుణ్యతతో పోల్చుకుంటే మన దేశ యువత నేర్చుకోవాల్సింది చాలా ఉందని స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో కె.వి. సత్యన్నారాయణ అన్నారు.

పీబీ సిద్ధార్థ కళాశాల, యూజీసీ, స్టార్టప్ స్కిడ్‌ల సంయుక్త భాగస్వామ్యంలో పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో రెండురోజుల పాటు జరిగే ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్ నేషనల్ సెమినార్ మంగళవారం ప్రారంభం అయ్యింది. ఆయన మాట్లాడుతూ ఆర్థికాభివృద్ధి భారతదేశంలో ఏడు శాతం వున్నదని, ఆంధ్రప్రదేశ్‌లో 12 శాతం ఉందన్నారు. అయినప్పటికీ ఉద్యోగాభివృద్ధి కేవలం రెండు శాతంగానే ఉందని ఆయన విచారం వ్యక్తం చేశారు. భారత జనాభాలో ఎక్కువగా 15 నుంచి 29 సంవత్సరాల వయస్సున్న యువతలో 30 శాతం మందికి ఉద్యోగంతో పాటు నైపుణ్యం కూడా కొరవడిందన్నారు. ఇది దేశ ఆర్థికాభివృద్ధికి ఆందోళన కలిగించే అంశమని అభిప్రాయపడ్డారు. ఇందుకు ముఖ్య కారణగాలు యువతలో నాయకత్వ లక్షణాలు లోపించడం, నిర్వహణా నైపుణ్యం లేకపోవడం, భావ ప్రకటనా నైపుణ్యం కొరవడటం వంటి ప్రధాన లోపాలు ఉన్నాయని ఆయన వివరించారు. ప్రస్తుతం యువతకు మంచి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వారు ఏకాగ్రత, ఆసక్తితో తాము చేసే పనిని పరిశీలన చేయడం ద్వారా అవగాహన పెంచుకోవచ్చునని సూచించారు. మేక్ ఇన్ ఇండియా పిలుపు మేరకు వందల కొద్ది అంకుర కేంద్రాలు నెలకొల్పినా వాటి నుంచి వచ్చిన ఆలోచనలు 90 శాతం విఫలం అయ్యాయని అందుకు ముఖ్యకారణం వినూత్నంగా ఆలోచించలేకపోవడమేనని అన్నారు. ఇన్నోవేషన్స్ సొసైటీ సీఈవో ప్రొఫెసర్ వి. వల్లీకుమారి మాట్లాడుతూ యువతలో వందలకొద్ది ఆలోచనలు ఉన్నా వాటిలో అవిష్కరణలకు సరిపడా ఉండటం లేదన్నారు. మన చుట్టూ ఉన్న సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి మార్గాలు వెతికితే కొత్త ఆలోచనలు వస్తాయన్నారు. విద్యార్థులు సమయ పాలన, అంకిత భావం, కఠోర శ్రమ, వ్యూహాత్మక ప్రణాళికలతో విజయం సాధించవచ్చునని ఉద్బోధించారు.

ప్రభుత్వ సలహాదారు డాక్టర్ వేమూరు రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో ఐదు బిలియన్‌ల మంది ఇన్నోవేషన్‌కు బదులుగా ఇమిటేషన్‌కే మక్కువ చూపుతున్నారన్నారు. ఇన్నోవేషన్‌కే ప్రస్తుతం మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. అనంతరం పలువురు అధ్యాపకులు, విద్యార్థులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, కళాశాల డీన్, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ రాజేష్ సి జంపాల, డైరెక్టర్ వి.బాబురావు, స్టార్టప్ స్కిడ్ ప్రతినిధులు శీలం కృష్ణ, మీడియా ఇన్‌చార్జి డాక్టర్ ఎండీరహమన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి



సబ్‌కలెక్టర్ కార్యాయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న దళిత బహుజన పరిరక్షణ సంఘం నేతలు

విజయవాడ : దళితులను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని ప్రభుత్వం తక్షణమే బర్తరఫ్ చేయాలని దళిత బహుజన పరిరక్షణ సంఘం నేతలు డిమాండ్ చేశారు. మంత్రి ఆదినారాయణ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ దళిత సంఘం నేతలు మంగళవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏఓ లతీఫ్ బాషాకు వినతి పత్రం అందజేశారు. దళిత బహుజన పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పీతల శ్యాంకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి మిరియాల చిన్నరామయ్య, పాల్గొన్నారు.

సీఎం ప్రకటనపై ఆర్యవైశ్యుల హర్షం



కేక్ కట్ చేస్తున్న ఆర్య వైశ్య కార్పొరేషన్ సాధన కమిటి నాయకులు

వన్‌టౌన్ : నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో సీఎం ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని ప్రకటన చేయటంపై ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన సమితి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పాతబస్తీ జెండా చెట్టు రోడ్డులోని సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు..

అనంతరం సాధన సమితి నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వి.కె.నరసింహారావు సుబ్బారావు, వాసవీ విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడు, టీడీపీ అర్బన్ అధికార ప్రతినిధి దింటకుర్తి వీరరాఘవ ఉదయ్‌కుమార్ తదితరులు, నాయకులు, పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

ఆక్సిజన్ సరఫరా నిమిత్తం

ప్రభుత్వాసుపత్రికి రూ.16లక్షల నిధులు

ప్రభుత్వాసుపత్రి : స్థానిక ప్రభుత్వాసుపత్రికి ఆక్సిజన్ సరఫరా నిమిత్తం మంగళవారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) రూ. 16 లక్షల నిధులను విడుదల చేశారు. ఇటీవల గోరక్‌పూర్, చత్తీస్ ఘడ్‌లలో రోగులకు, శిశువులకు ఆక్సిజన్ అందక. మృత్యువాత పడిన విషయం విదితమే. ప్రభుత్వాసుపత్రి అధికార్లు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసి ఆక్సిజన్ సరఫరా వివరాలపై ఉన్నతాధికారులకు నివేదికలు అందజేయగా వెంటనే నిధులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది.

రొయ్యూరు ఇసుక క్వారీ పునఃప్రారంభం

నిబంధనలు పాటించాలి : ఎమ్మెల్యే కల్పన



రొయ్యూరు ఉచిత ఇసుక క్వారీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కల్పన, జడ్పీ ఫ్లోర్ లీడర్ పద్మావతి, సర్పంచ్ సుబ్బారావు, తహసీల్దార్ భద్రు

రొయ్యూరు (తోట్లవల్లూరు) : ఉచిత ఇసుక విధానంలో రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిబంధనలను కార్మికులు తప్పక పాటించాలని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. రొయ్యూరు ఇసుక క్వారీని కల్పన మంగళవారం పునఃప్రారంభించారు. ఆమె కార్మికులతో మాట్లాడుతూ ఒక ట్రాక్టర్‌లో (3 క్యూబిక్ మీటర్లు) ఒక యూనిట్ ఇసుక లోడింగ్ చేసినందుకు రూ 300 మాత్రమే కార్మికులు తీసుకోవాలని, రహదారి అభివృద్ధి మరమ్మతులకు మరో రూ 100 వసూలు చేయాలని తెలిపారు. అలాగే ఐదు కిలో మీటర్ల లోపు గ్రామాలకు ఇసుక రవాణాకు రూ 440, పది కిలోమీటర్ల లోపు గ్రామాలకు రవాణా చేస్తే రూ 660, ఆపైన దూరానికి ప్రతి కిలోమీటరుకు రూ 30 చొప్పున ట్రాక్టర్ల డ్రైవర్లు వసూలు చేయాలని కల్పన సూచించారు. రేట్ల వివరాల బోర్డుని రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేశారన్నారు. జడ్పీ ఫ్లోర్ లీడర్ తాతినేని పద్మావతి మాట్లాడుతు మూడేళ్ళ క్రితం క్వారీ నిర్వహించిన డ్వాక్రా మహిళలకు రావాల్సిన రూ 18 లక్షలు ఇంత వరకు విడుదల కాలేదని, ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. కల్పన జోక్యం చేసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

తహసీల్దార్ జి భద్రు, ఎంపీడీవో ఎస్‌ఈ పద్మసుధ, వైస్ ఎంపీపీ పిఎస్ కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు మూడే శివశంకర్, ఎస్సై ప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి లుక్కా రేణుకారావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కవిలికట్ట విజయకుమార్, సీనియర్ నాయకుడు చాగర్లమూడి గోపాలరావు, శ్రీనివాసరావు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



క్వారీలో ఇసుక లోడింగ్‌కి వసూలు చేయాల్సిన రేట్ల బోర్డుని ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశం ఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-విజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	ఆన్‌బెలి
అన్నపూర్ణ	నేనేరాజు నేనేమంత్రి
అప్సర	జయ జానకి నాయక
శ్రీదుర్గాకళామందిర్	తమ్ముడు
జయరామ్	నక్షత్రం
కళ్యాణచక్రవర్తి	ఖైదీ నెం.150
కపర్ది	ఫిదా
నవరంగ్	ఆన్‌బెలి
నీలిమ	జయ జానకి నాయక
రాజ్	ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి
రామ్‌గోపాల్	ఆనందోబ్రహ్మ
రాజకుమారి	ఆనందోబ్రహ్మ
రాఘవేంద్ర	ఆనందోబ్రహ్మ
స్వర్ణప్యాలెస్	ప్రతిక్షణం
శకుంతల	నిన్నుకోరి
శైలజ	ప్రేమ పనిలో ఉన్నా
శ్రీనివాసమహల్	నేనేరాజు నేనేమంత్రి
స్వాతి	ఆనందోబ్రహ్మ
సౌమ్య	జయ జానకి నాయక
వెంకటేశ్వరప్యాలెస్	ఆనందోబ్రహ్మ
వెంకటస్వర్ల ప్యాలెస్	దర్శకుడు
యువరాజ్	ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనే మంత్రి
పాయకాపురం	
రవీంద్ర సినిమాస్	ఆనందోబ్రహ్మ
	నేనే రాజు నేనేమంత్రి
	జయ జానకి నాయక
స్వర్ణలక్ష్మి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	ప్రతిక్షణం
పటమట	
దుర్గామహల్	నేనేరాజు నేనేమంత్రి
రామకృష్ణ	లై
వినాయక్	జయ జానకి నాయక
విజయలక్ష్మి (కానూరు)	జయ జానకి నాయక
పోరంకి	
బాలాజీ సినీవిల్లా	ఆనందోబ్రహ్మ
వెంకటకృష్ణ	నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస	జయ జానకి నాయక
కంకిపాడు	
శ్రీవిజయలక్ష్మి	ఆనందోబ్రహ్మ
శ్రీచంద్ర	జయ జానకి నాయక
శ్రీరామచంద్ర	నేనేరాజు నేనేమంత్రి
గన్నవరం	
శాంతి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వర	నేనేరాజు నేనేమంత్రి
ఇబ్రహీంపట్నం	
బాలాజీ	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వర డీలక్స్	నేనేరాజు నేనేమంత్రి
శివకృష్ణ(కొండపల్లి)	జయ జానకి నాయక

ఊర్వశి ఐనాక్స్:	ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, జయ జానకి నాయక, లై, ఆన్‌బెల్
మీరజ్ సినిమాస్:	ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, ఆన్ బెల్, జయ జానకి నాయక
వైస్క్రీన్:	ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై
పీవీఆర్ సినిమాస్:	ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెల్, ఫిదా
క్యాపిటల్ సినిమాస్:	ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెల్, ఫిదా, టాయిలెట్, డన్‌కిర్క్, విక్టరీ హౌస్
ఎల్ఈపీఎల్ఐనాక్స్:	ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెల్, ఫిదా

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)		వెన్‌కాబ్ (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	95, 103, 114	ఫారం ధర	88
చికెన్ విత్ స్కిన్	184	రిటైల్ ధర	103
చికెన్ స్కిన్‌లెస్	194	చికెన్ విత్ స్కిన్	144
		చికెన్ స్కిన్‌లెస్	170

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.2,99,000
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.27,750
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402

డిజిటల్ రూపంలో సాంకేతిక పరిజ్ఞానం అందించాలి

● కేఎల్‌యూలో 29 నుంచి ఆవిష్కరణ సదస్సు

విజయవాడ సెంట్రల్ : సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా కె.ఎల్. యూనివర్సిటీలో ఈనెల 29నుంచి 31వ వరకు ఆవిష్కరణల సదస్సు నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కిలే హాస్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ సోల మన్ డార్విన్ వెల్లడించారు. మ్యూజియం రోడ్డులోని కె.ఎల్. యూనివర్సిటీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్మార్ట్ విలేజెస్‌ను అభివృద్ధి చేసే బృహత్ పథకంలో భాగంగా కె.ఎల్.యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా సంయుక్తంగా ప్రభుత్వ సహకారంతో మూడు రోజులపాటు ఓపెన్ ఇన్నోవేషన్ ఫోరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓపెన్ ఫోరం లక్ష్యాలను, సదస్సులో చర్చించనున్న అంశాలను వివరించారు. కార్యక్రమంలో కె.ఎల్.యూనివర్సిటీ ఉపకులపతి ఎల్.ఎస్.ఎస్.రెడ్డి, రిజిస్ట్రార్ టి.ఉమామహేశ్వరరావు మాట్లాడారు. సమావేశంలో ఓపెన్ ఫోరం యూనివర్సిటీ ఛైర్మన్ ఎం.కిషోర్‌బాబు, నైపుణ్యాభివృద్ధి విభాగం డీన్ శ్రీకాంత్, ఇన్నోవేషన్ కేంద్రం ఇన్‌చార్జ్ రాజశేఖర్ పాల్గొన్నారు.

సిటీ డైరీ

సెమినార్

విషయం : ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్ సెమినార్ రెండో రోజు
సమయం : ఉదయం 10 గం. కు
వేదిక : సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల

జయంతి

విషయం : ఏపీసీసీ ఆధ్వర్యంలో ప్రకాశం పంతులు జయంతి
సమయం : ఉదయం 11 గం. కు
వేదిక : ఆంధ్రరత్నభవన్

వినాయక ప్రతిమల పంపిణీ

విషయం : జీఈవీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ
సమయం : ఉదయం 11.30కు
వేదిక : పిన్నమనేని పాలి క్లినిక్ ప్రాంగణం

బైక్ విడుదల

విషయం : న్యూసిటీ 100 ఇఎస్ బైక్ విడుదల
సమయం : సాయంత్రం 4.30కు
వేదిక : వరుణ్ బజాజ్, బెంజ్‌సర్కిల్ వద్ద

ప్రమాణ స్వీకారోత్సవం

విషయం : లయన్స్ క్లబ్ బోధనల ప్రమాణ స్వీకారోత్సవం
సమయం : సాయంత్రం 6.00కు
వేదిక : ఎంబీ భవన్

సంగీత విభావరి

విషయం : సినీ సంగీత విభావరి
సమయం : సాయంత్రం 6.00కు
వేదిక : కౌతా పూర్ణానందం కళావేదిక, గాంధీనగర్

జయంతి

విషయం : టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి
సమయం : సాయంత్రం 6.30కు
వేదిక : ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల, ఎస్ఎన్‌పురం

కో ఆప్టెక్స్‌లో రాయితీపై వస్త్రాల అమ్మకం



జ్యోతి వెలిగించి రాయితీ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న పంచుమర్తి అనురాధ

విజయవాడ సెంట్రల్ : చేనేత కార్మికుల జీవనోపాధి పెంచేందుకు ప్రతి ఒక్కరూ విధిగా చేనేత వస్త్రాలను వాడాలని ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు పంచుమర్తి అనురాధ కోరారు. ఏలూరు రోడ్డు, కాంగ్రెస్ ఆఫీసు సమీపంలోని కో ఆప్టెక్ షోరూంలో ప్రారంభించిన రాయితీల కౌంటర్‌ను ఆమె మంగళవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తమిళనాడు ప్రభుత్వ చేనేత సహకార సంస్థ కో-ఆప్టెక్స్ వినాయక చవితి, టీచర్స్ డే పర్వదినాలను పురస్కరించుకుని వస్త్రాల కొనుగోలుపై సెప్టెంబర్ 14వ తేదీ వరకు 20 నుంచి 30 శాతం వరకు ప్రత్యేక రాయితీ అందిస్తోందని, వినియోగదారులు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో షోరూం మేనేజర్ హసన్ ఫరూక్, సమాచార శాఖ సహాయ సంచాలకుడు ఐ.సూర్యచంద్రరావు, కో ఆప్టెక్స్ రీజనల్ మేనేజర్ కె.అరుణ్ రాజన్, సిబ్బంది పాల్గొన్నారు.



గొల్లపూడిలో నిర్మాణాలు పరిశీలిస్తున్న రాఘవయ్య, పద్మశేఖర్

గోశాల పరిశీలించిన వాస్తు సలహాదారు

గొల్లపూడి : గొల్లపూడిలో దేవాదాయ శాఖ కార్యాలయం పక్కన నిర్మిస్తున్న గోశాలను మంగళవారం వాస్తు సలహాదారు రాఘవయ్య, దుర్గగుడి పాలకమండలి సభ్యుడు జి.పద్మశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సూచన మేరకు స్థలాన్ని పరిశీలించామని తెలిపారు. దుర్గగుడి వద్ద భక్తులకు వేచివుండేందుకు ప్రత్యేక గదులు లేనందున ఈ ప్రాంతంలో వాటిని నిర్మిస్తే దేవస్థానానికి ఆదాయంతోపాటు, భక్తులకు సౌకర్యంగా వుంటుందని తెలిపారు. అనంతరం వేణుగోపాల స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో దుర్గగుడి పాలకమండలి సభ్యులు పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర విమోచన వారోత్సవాలు 27 నుంచి

● యువసేన జిల్లా అధ్యక్షుడు వేముల ఆనంద్

ఇబ్రహీంపట్నం : వడ్డెర విమోచన వారోత్సవాలు ఈనెల 27 నుంచి ప్రారంభిస్తున్నట్లు వడ్డెర యువసేన జిల్లా అధ్యక్షుడు వేముల ఆనంద్ పేర్కొన్నారు. కొండపల్లి ఖిల్లాపై మంగళవారం జరిగిన జిల్లా యువసేన కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 36 సంచార కులాలు, జాతులు ఉన్నాయని అందుకే విమోచన వారోత్సవాలు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి రాము, ప్రధాన కార్యదర్శి బండారు రాజు, నగర అధ్యక్షుడు కుంచం బాలకృష్ణ, కుంచం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు చింతల శివకృష్ణ, జిల్లా సమన్వయ కర్త వేముల శ్రీనివాస రావు పాల్గొన్నారు.

రోజ్ షోకు స్థల పరిశీలన


రాజీవ్‌గాంధీ పార్కును పరిశీలిస్తున్న నగర కమిషనర్ నివాస్

కార్పొరేషన్ : ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబోయే రోజ్ షో కోసం నగరంలోని పలు ప్రాంతాలను నగర కమిషనర్ జె.నివాస్ మంగళవారం పరిశీలించారు. నగరపాలక సంస్థ, రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర అర్బన్ గ్రీనరీ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ సంయుక్తంగా డిసెంబరు 23 నుంచి 25వరకు విజయవాడలో 36వ ఆల్ ఇండియా రోజ్ కన్వెన్షన్ అండ్ గులాబీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు హార్టీకల్చరిస్ట్ పుండరీకాక్షుడు, సంబంధిత అధికారులతో కలిసి కమిషనర్ పలు ప్రదేశాలను పరిశీలించారు. అభ్యుదయకాలనీలో రోజ్‌గార్డెన్ ఉన్నప్పటికీ, జాతీయ స్థాయిలో జరిగే రోజ్ షోకు సరిపోదని పుండరీకాక్షుడు వివరించారు. జాతీయ స్థాయిలో ఈ షోకు సుమారు 250మంది ప్రతినిధులతోపాటు, విదేశాల నుంచి కూడా డెలిగెట్స్ వచ్చే అవకాశం ఉందని కమిషనర్ దృష్టికి తెచ్చారు. భవానీఘాట్, పున్నమి ఘాట్ వద్ద రాష్ట్ర అర్బన్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ పర్యవేక్షణలో, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సుమారు ఐదె కరాల స్థలంలో నిత్యం పూలు పూసే విధంగా రోజ్‌గార్డెన్ అభివృద్ధి పర్చ డంతోపాటు, అదే ప్రాం తంలో రోజ్ షో కోసం సుమారు 250 స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆయన వివరించారు. రోజ్ షోకు వచ్చే ప్రతినిధులు నగరంలోని పలు ప్రదేశాలు సందర్శించే అవకాశమున్నందున ఎయిర్‌పోర్టు నుంచి జాతీయ రహదారిలోని గ్రీనరీ, నగర పరిధిలోని బెంజ్ సర్కిల్, స్క్యూబ్రిడ్జ్, ఎంజీ రోడ్డు సెంట్రల్ డివైడర్లు, తదితర ప్రదేశాల్లో గ్రీనరితోపాటు, వివిధ రకరకాల పూల మొక్కలతో ఆకర్షణగా కనిపించేలా తీర్చిదిద్దాలని అధికారులను నివాస్ ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టీకల్చర్ ప్రదీప్‌కుమార్, రాష్ట్ర రోజ్ సొసైటీ ప్రతినిధులు టి.అఖిలాండేశ్వరరాణి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కందిపప్పుతో జాతీయగీతం


కందిపప్పుతో అక్షరాలు చెక్కుతున్న కౌషిక్

పెనమలూరు : పేద కళాకారుడు, ప్రపంచ రికార్డులదారుడు పామార్తి శివ స్థాపించిన శివ ఆర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థి ఇమ్మడిశెట్టి కౌషిక్ జాతీయగీతానికి చెందిన జనగణమణ అక్షరాలను కందిపప్పుతో చెక్కి చరిత్ర సృష్టించాలనే ప్రయత్నం చేస్తున్నాడు. ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, కొమలి దంపతుల కుమారుడు కౌషిక్ నారాయణ స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. కళలపై ఆసక్తి పెంచుకొన్న అతను తాడిగడప శివ ఆర్ట్స్ అకాడమీలో చేరి ఏడాదిపాటు శిక్షణ పొందాడు. దీంతో 'ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్' వారి అనుమతితో కందిపప్పుతో జనగణమణ గీతాన్ని చెక్కుతున్నాడు. ఒక్కోక్క అక్షరం చెక్కడానికి 10 నిమిషాలు పడుతుంది. ఇప్పటివరకు ఎవరూ కందిపప్పుతో చెక్కలేదని ప్రపంచరికార్డు సొంతం చేసుకోవాలని పట్టుదలతో సాధన చేస్తున్నాడు. గతంలో పెన్సిల్ ముక్కులపై పేర్లు చెక్కాడు, చాక్‌పీస్‌లపై పేర్లు చెక్కడం నేర్చుకొని ఎన్నో తయారు చేశాడు. బొమ్మలు వేయడం, కళాకారుడుగా మంచి పేరు సంపాదించాలనే లక్ష్యంతో కౌషిక్ చేస్తున్న వినూత్నమైన లక్ష్యానికి అకాడమీ అభినందించింది. త్వరలో మొత్తం అక్షరాలు చెక్కి రికార్డు సాధించనున్నాడు.

తలాక్ విషయంలో ముస్లిం లా బోర్డు విఫలం

● మైనార్టీ డెమొక్రటిక్ రాష్ట్ర అధ్యక్షుడు అల్తాఫ్ రజా


సమావేశంలో మాట్లాడుతున్న అల్తాఫ్ రజా

కొండపల్లి (ఇబ్రహీంపట్నం) : తలాక్ విషయంలో ముస్లిం పర్సనల్ లా బోర్డు తమ వాదన వినిపించడంలో విఫలం చెందిందని ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎ.అల్తాఫ్ రజా అన్నారు. కొండపల్లిలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుప్రీం కోర్టు మత పరమైన విషయాల్లో జోక్యం చేసుకోమంటూనే ప్రభుత్వానికి ఆరు నెలల లోపు చట్టం చేయాలని సూచించిందని పేర్కొన్నారు.

కొంతమంది ముస్లింలు వ్యతిరేకిస్తున్నారనే భావన తీసుకువస్తున్నందున పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టే ముందు ముస్లింల నుంచి ఓటింగ్ తీసుకుని దాని ఆధారంగా బిల్లు పాస్ చేయాలని కోరారు. ముస్లింల విడాకుల సమస్యకు నిరక్ష్యరాస్యత, పేదరికం కారణంగా జరుగుతున్నాయని తెలిపారు. వారి పట్ల ప్రభుత్వాలకు చిత్త శుద్ధి ఉంటే పేదరికం, నిరక్ష్యరాస్యత పోగొట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు తలాక్ విషయంలో సరైన విధానాలు అనుసరించి, స్పష్టమైన వాదనలు వినిపించకపోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు రెహ్మాన్, మహ్మమద్ ఆలీ జిన్నా, ఖాజా, బాషా తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్యాంజలి

విజయవాడ కల్చరల్ : అవార్డులు విద్యార్థుల్లో మరింత పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని కేంద్ర సంగీత నాటక అకాడమి పురస్కార గ్రహీత వేదాంతం రాధేశ్యామ్ అన్నారు. సత్యనారాయణపురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో ఎస్.ఫైన్ ఆర్ట్స్ సెంటర్, శ్రీవాగ్దేవి కూచిపూడి నృత్యాలయ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నృత్యాంజలి కార్యక్రమంలో ఏడుగురు చిన్నారులకు నృత్యదీపిక అవార్డులు ప్రదానం చేశారు. సభలో ఆయన మాట్లాడుతూ చిన్నారుల్లో ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే వారిలో మరింత వికాసం చిగురిస్తుందన్నారు. పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ, ప్రముఖ హైకోర్టు న్యాయవాది డాక్టర్ జి.వి.ఎస్.ఆర్.ఎస్.ఎస్.వరప్రసాద్‌లు మాట్లాడుతూ సృజన కలిగిన చిన్నారులను ప్రోత్సహిస్తే మరికొంత మంది విద్యార్థులకు వారు స్ఫూర్తిగా నిలుస్తారాన్నరు.



మాదిరెడ్డి త్రిష నృత్యం



నృత్యదీపిక అవార్డులను చిన్నారులకు అందజేస్తున్న వేదాంతం రాధేశ్యామ్, కోగంటి సత్యం

నృత్యదీపిక అవార్డుల ప్రదానం

కూచిపూడి నాట్యంలో చిన్న వయసులోనే చక్కని ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రశంసలు అందుకుంటున్న విద్యార్థినులు తడవర్తి కుసుమిత విజయనగరం, తాడిపర్తి నాగతేజస్వీ అమలాపురం, మాంబుళ్లి ధన్యశ్రీ విజయవాడ, మునగాల యశ్వంతలక్ష్మి మంగళగిరి, ఎస్.రేష్మితా అపూర్వ అమలాపురం, ఆళ్లశ్రీ సాయిలాస్య విజయవాడలకు నృత్యదీపిక అవార్డులు ప్రదానం చేసి సత్కరించారు. ప్రదర్శనలిచ్చిన కళాకారులను సత్కరించారు.

నటరాజుకు నృత్యాంజలి

చిన్నారులు తమ నాట్యంతో నటరాజుకు అంజలి ఘటించారు. తడవర్తి కుసుమిత - వర్ణంకు, తడవర్తి నాగతేజస్వి - భోశంభో అంశానికి, ఎమ్‌ధనశ్రీ - హిందోళతిల్లానకు, రేష్మిత అపూర్వ - బృందావన నీలయే కీర్తనకు, ఆళ్ల శ్రీసాయిలాస్య - కృష్ణంక లయసఖి సుందరం, మునగాల యశ్వంతలక్ష్మి- ఆనందతాండవం, మాదిరెడ్డి త్రిశ - భోశంభో అంశాలకు లయబద్ధంగా నర్తించారు. తదుపరి పాండిచ్చేరి బృందం శ్రీకృష్ణ, సురేంద్రనాథ్‌లు - గణపతి స్తుతి, దశవతారం, సూర్యష్టకంతో నర్తించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సప్పాశివకుమార్, సురేంద్రనాథ్, పిళ్లా ఉమామహేశ్వరరావు పాత్రుడు, వాత్సల్య లక్ష్మిపాల్గొన్నారు.

కురులు చూడు.. కురులందం చూడు..



యువతులతో ర్యాంప్ వాక్‌లో జావెద్ హబీబ్

ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీలైఫ్

కట్టుబొట్టులో ఎంత అందంగా కనిపించినా.. కురులలో దాగి ఉన్న సొగసు మగువలు మరింత అందంగా కనిపించేలా చేస్తుంది. ఫ్యాషన్ ప్రపంచంలో హెయిర్ ఒక ట్రెండై పోయింది. యువతకు ఓ మంచి ఉపాధి కూడా జడలు

హెయిర్ స్టైల్ ఫ్యాషన్ షోలో జావెద్ హబీబ్ సందడి

రోజులు జుట్టు విరగబోత పెరిగిపోవడంతో హెయిర్ డిజైన్లు యువతను ఆకట్టుకుంటున్నాయి.

ఈ డిజైన్లలో ఉన్న రకాలపై ప్రముఖ హెయిర్ డిజైనర్ జావెద్ హబీబ్ విజయవాడలో మంగళవారం సెమినార్ నిర్వహించారు. అమ్మాయిలు, అబ్బాయిల హెయిర్ డిజైన్లను ఆయన వివరించారు. "స్కిల్ ఇండియా ప్రోగ్రాంలో నేనొక మంచి ప్లేయర్‌నని, హెయిర్ స్టైల్ డిజైన్ యువతకు మంచి ఉపాధిగా మారిందని, దేశంలో ఏర్పాటు చేసిన 360 డిజైన్ స్కూళ్లలో చాలా మంది యువతీ యువకులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. విజయవాడలోని అకాడమీ, వైజాగ్‌లోని స్కూల్‌కు మంచి ఆదరణ వస్తుందన్నారు. బెజవాడలో హెయిర్ స్టైల్స్ పెరుగుతోందని, తలకు రంగులు వేయడం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ రావని, దాన్ని అప్లై చేయడంలో తేడాలు వస్తేనే సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని జావెద్ హబీబ్ చెప్పారు.



నన్ను చూడు.. నా కురులను చూడు

ఘనంగా పురుషోత్తమ భారతి మహాస్వామి జన్మదినం

విజయవాడ కల్చరల్ : శివగంగ పీఠాధిపతి పురు షోత్తమ భారతి మహాస్వామి జన్మదిన వేడుకలు మంగళ వారం ఘనంగా జరిగాయి. సత్యనారాయణపురం శివరా మకృష్ణ క్షేత్రంలో చతుర్మాస దీక్ష నిర్వహిస్తున్న పురుషోత్తమ మహాస్వామి మంగళ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు స్వామిని ఆత్మీక దర్శనం చేసుకున్నారు. స్వామి చేస్తున్న అనుష్ఠానంను తిలకించి తన్మయులయ్యారు. దేవాలయ ప్రాంగణంలో శ్రీవెంకటేశ్వరస్వామి, సీతారామ చంద్రులకు, చంద్రశేఖర స్వామివార్లకు అభిషేకాలు నిర్వహించారు. శ్రీచక్రార్చన త్రికాల పూజలు జరిపి వేదపండితులు చతుర్వేద పారాయణం చేశారు. రామకోటి ధర్మాధికారి శిష్లాహనుమత్, సేతు మాధవశర్మ, ఎస్.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న స్వామిజీ

బీజేపీతో టీడీపీ తెగతెంపులు చేసుకోవాలి

● ముస్లిం, క్రిష్టియన్ ఐక్యవేదిక

గాంధీనగర్ : బీజేపీతో టీడీపీ తెగతెంపులు చేసుకోవాలని దళిత, ముస్లిం, క్రిష్టియన్ జేఏసీ చైర్మన్ ఎస్‌కె జలీల్ సూచించారు. గాంధీనగర్‌లోని ముస్లిం ఐక్యవేదిక కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జలీల్ మాట్లాడుతూ ముస్లిం, దళిత క్రిష్టియన్‌లు టీడీపీకి దూరం అవ్వటానికి కారణం బీజేపీతో పొత్తు పెట్టుకోవడమే అన్నారు. రిజర్వేషన్‌లు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. అందరికీ సమన్యాయం చేస్తామన్న టీడీపీ ఎస్టీ, ఎస్సీ, బీసీ మైనార్టీలకు అన్యాయం చేస్తోందన్నారు.

● సుప్రీం తీర్పు కేంద్రానికి చెంపపెట్టు..

తలాక్ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టు వంటిదని జలీల్ పేర్కొన్నారు. మత, ఆచార వ్యవహారాలలో ముస్లింలను సంప్రదించకుండా బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు సరైనవి కావన్నారు. సమావేశంలో జేఏసీ నాయకులు అప్పికట్ల జీవరత్నం, ఎస్ఎ షుకూర్, అబ్దుల్ అజీజ్, అబ్దుల్ రహమాన్, ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నవరసభరితం సౌమ్య నాట్యం



విజయవాడ కల్చరల్ : ప్రముఖ నర్తకి భాగవతుల సౌమ్య ప్రదర్శించిన నృత్యాంశాలు నవరస భరితంగా సాగాయి. మొగల్రాజపురంలోని మధుమాలక్ష్మి చాంబర్‌లోని విజయవాడ కల్చరల్ సెంటర్‌లో మంగళ వారం కల్చరల్ సెంటర్, నాట్యస్వర, శ్రీనివాసా హేచరీస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నాట్య ప్రవంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సౌమ్య బృందం చక్కని నృత్యాంశాలు ప్రదర్శించారు. సరస్వతీ పూజతో ప్రారంభించి, రాగమాలిక రాగంలో "అమరావతి" అనే అంశానికి నర్తించారు. ఆనంద భైరవిలో పలుకే బంగారమాయేనా దశావతారం, అన్నమాచార్య కీర్తన "క్షీరాబ్దికన్యకు" వంటి సంకీర్తనలకు నర్తించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమంలో ప్రముఖ మృదంగ విద్వన్మణి దండమూడి సుమతీ రామ్మోహన్, డాక్టర్ వెన్నా వల్లభరావు, కల్చరల్ సెంటర్ సీఈవో ఈమని శివనాగిరెడ్డి, భాగవతుల వెంకట రామశర్మ, గోళ్ల నారాయణ రావు, డాక్టర్ గుమ్మా సాంబశివరావులు నర్తకి సౌమ్యను సత్కరించారు.

త్రిశూలం కాదు .. పచ్చి మిరపకాయే !



ఈ ఫొటోలో కన్పిస్తుంది త్రిశూల కాదు మూడు పచ్చి మిరపకాయలు కృత్తివెన్నులోని ఓవ్యాపారి వద్దకు వచ్చిన మిరపకాయల్లో ఈ మిరపకాయ దర్శనమిచ్చింది. ఒకే కాడ (ముచ్చిక)కు మూడు మిరపకాయలు ఉండటంతో ఈ ఆకారం నెలకొంది. దీన్ని పలువురు ఆశ్చర్యంగా తిలకించారు. - కృత్తివెన్ను

ప్రణాళికలు సిద్ధం చేయాలి

విద్యాధరపురం : చనమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ ప్రాంతంలో మురుగునీటి కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ లక్ష్మీకాంతం నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్, రెవెన్యూ శాఖ అధికారులతో ఫ్లైఓవర్ వద్ద ముంపు సమస్య పరిష్కారానికి మురుగునీటి కాలువ నిర్మాణం, సర్వీసు రోడ్డు విస్తరణపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుడమేరు వరద, అధిక వర్షాల కారణంగా పాతబస్తీలో ముంపు సమస్య ఎదుర్కొంటున్న ప్రాంతంలో డ్రెయినేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సర్వీస్ రోడ్డును కార్పొరేషన్, పంచాయతీ, సీఆర్డీఏ అధికారులు పరిశీలించి, వెడల్పు చేసేందుకు నివేదికలను రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో వీఎంసీ కమిషనర్ జె.నివాస్, డీఆర్వో వేణుగోపాలరెడ్డి, విజయవాడ ఆర్డీవో ఎస్.హరిష్, తహసీల్దార్ ఆర్.శివరామ్, సిటి ప్లానర్ ఎ.లక్ష్మణరావు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులపట్ల అప్రమత్తం

ఉంగుటూరు: అపరిచిత వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని ఉంగుటూరు ఎస్సై సుబ్రమణ్యం అన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం పోలీసులు మైక్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇటీవల కమిషనరెట్ పరిధిలో జరుగుతున్న వరుస దొంగతనాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ బ్యాంక్ ఖాతా వివరాలు ఇతరులకు చెప్పకూడదని, ఇంటికి దూరప్రాంతాలకు వెళ్లేటప్పుడు విలువైన వస్తువులు బ్యాంక్ లాకర్‌లో ఉంచుకొని వెళ్లాలన్నారు.



మైక్ ప్రచారం చేస్తున్న పోలీసులు

గ్రామాల్లో విషజ్వరాల పంజా...!

● నున్నలో పెరుగుతున్న డెంగ్యూ కేసులు ● పట్టించుకోని ఆరోగ్య శాఖాధికారులు

విజయవాడ రూరల్ : గ్రామాల్లో విషజ్వరాలు విజృంభించాయి. జ్వరాల బారీన పడి వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. పలు గ్రామాల్లో డెంగ్యూతో బాధపడుతూ చికిత్స చేయించుకుంటున్నారు. . అందుబాటులో వైద్య, ఆరోగ్య శాఖ వారు లేకపోవడంతో జ్వరపీడితుల ఇబ్బందులు వర్ణనాతీతం. విజయవాడ రూరల్ మండలంలో నున్న పాతపాడు, నైనవరం, అంబాపురం, తాడేపల్లి గ్రామాల్లో విషజ్వరాల పంజా కోరల్లో ప్రజలు చిక్కుకున్నారు. నున్న గ్రామంలో నలుగురైదుగురిలో డేంగీ లక్షణాలు కన్పించాయి. దళితవాడల్లో జ్వరపీడుతుల సంఖ్య పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. వైద్య ఆరోగ్య శాఖవారు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నున్న పాతపాడు, నైనవరం, గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా వుంది. దీంతో దోమలు విపరీతంగా పెరిగి పోతున్నాయి.నివారణ చర్యలు నామమాత్రమేనని స్థానికులు ఆరోపిస్తున్నారు.

హనుమాన్‌జంక్షన్ అభివృద్ధికి తోడ్పడాలి

సీఆర్‌డీఏ కార్పొరేషన్ సీఎమ్డీ లక్ష్మీపార్థసారథికి విజ్ఞప్తి

హనుమాన్‌జంక్షన్ రూరల్: హనుమాన్‌జంక్షన్ అభయాంజనేయుడికి సీఆర్‌డీఏ కార్పొరేషన్ సీఎమ్డీ లక్ష్మీపార్థసారథి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఆమె స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్థానిక తెలుగుదేశం నేతలు ఆమెను కలిశారు. హనుమాన్‌జంక్షన్ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. రెండుకిలోమీటర్ల మేర జంక్షన్ నాలుగురోడ్లకూడలి నుంచి వేలేరు అడ్డరోడ్డువరకు సెంటర్‌లైటింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మార్జిన్‌లు, డివైడర్‌ల మధ్య గ్రీనరీని ఏర్పాటు చేయాలని కోరారు. సీఆర్‌డీఏ పరిధిలోని బాపులపాడు అభివృద్ధికి చేయూతనిస్తే హనుమాన్‌జంక్షన్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతోందని వివరించారు. జిల్లా తెలుగురైతు సంఘం అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు, దేశం నేతలు కొల్లివెంకట్రావు, మాజీ జడ్పీటీసీ వేగిరెడ్డి పాపారావు పాల్గొన్నారు.



ఆంజనేయస్వామి గుడిలో పూజలు చేసిన అనంతరం కార్పొరేషన్ సీఎమ్డీ లక్ష్మీ పార్థసారథిని కలిసిన దేశం నేతలు





సమ్మెతో తెరుచుకోని హనుమాన్‌జంక్షన్‌లోని ఆంధ్రాబ్యాంకు బ్రాంచి, ఎస్‌బీఐ

మూతపడిన బ్యాంకులు

హనుమాన్‌జంక్షన్ రూరల్: హనుమాన్‌జంక్షన్‌లో బ్యాంకులు మూతపడ్డాయి. ప్రభుత్వాలు జాతీయ బ్యాంకులను ప్రైవేటీకరణ చేస్తోందని ఆందోళన వ్యక్తంచేస్తూ బ్యాంకు ఉద్యోగసంఘాల పిలుపుమేరకు మంగళవారం బ్యాంకుసిబ్బంది సమ్మెకు దిగడంతో వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. ఈనెలలో 13, 14, 15 తేదీల్లో వరుస సెలవులురావడం, ఇప్పుడు ముందస్తు సమాచారం లేకుండా బ్యాంకు సిబ్బంది సమ్మెకు దిగటంపట్ల వినియోగదారులు అసహనం వ్యక్తం చేశారు.

నేరాలు, అసాంఘిక శక్తులకు చెక్

● నున్న, పాతపాడులో 25 సీసీ కెమేరాలు ● స్థల పరిశీలన చేసిన ఎస్ఐలు

నున్న (విజయవాడ రూరల్): గ్రామాలలో నేరాల అదుపు, అసాంఘిక శక్తుల గుర్తింపు, నిఘాను కట్టుదిట్టం చేసేందుకు సీసీ కెమేరాలను ఏర్పాటు చేయనున్నారు. నున్న రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సుమారు 25కు పైగా సీసీ కెమేరాలు రానున్నాయి. అందులో భాగంగానే ఎస్ఐలు శివప్రసాద్, నాగేశ్వరరావు సీసీ కెమేరాలు ఏర్పాటు చేసే ప్రాంతాలపై సర్వే నిర్వహించారు. రామచంద్రపాలెం క్రాస్‌రోడ్డు, నున్న కోటకట్ట సెంటర్, రావిచెట్టు సెంటర్, చెరువు సెంటర్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, పాతపాడు రోడ్డు, హైస్కూల్‌లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంక్, కో ఆపరేటివ్ బ్యాంక్‌లు సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకున్నారు. నెల రోజులలో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు ఎస్ఐ శివప్రసాద్ తెలిపారు. ఇటీవల జరుగుతున్న నేరాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ కమిషనర్ డి.గౌతంసవాంగ్ ఆదేశాల మేరకు వీటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



సీసీ కెమేరాల ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్న నున్న రూరల్ ఎస్ఐ శివప్రసాద్

ముస్తాబాదలో పల్లె నిద్ర

సమస్యలు తెలుసుకున్న మైనార్టీ కార్పొరేషన్ ఈడీ ఎన్ఎస్ కృపవరం

ముస్తాబాద(గన్నవరం): మండల పరిధిలోని ముస్తాబాదలో మంగళవారం రాత్రి మైనార్టీ కార్పొరేషన్ ఈడి ఎన్ఎస్ కృపవరం పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. పీహెచ్‌పీలో నైట్ ఏఎన్ఎంలు లేకపోవటం వలన గర్భిణీలు ఇబ్బందులు పడతున్నారని చెప్పారు. రాత్రి వేళల్లో నొప్పులు వస్తే విజయవాడ వెళ్లక తప్పటం లేదన్నారు. నిధులు లేకపోవటం వలన డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి జరగలేదన్నారు. వెదురుపావులూరు రోడ్డును అభివృద్ధి చేయాలని, డంపింగ్ యార్డు లేక రోడ్డు వెంబడి చెత్త వేస్తున్నట్లు ఈడి దృష్టికి తీసుకువచ్చారు. సీసీ రోడ్లు అభివృద్ధి జరుగుతున్నాయని, డ్రైనేజీలకు నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ గ్రామ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. సర్పంచ్ కైలే ఆదిలక్ష్మీ, కార్యదర్శి వెంకటేశ్వరమ్మ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్‌బాజీ, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ హాజీ భాషా పాల్గొన్నారు.



పంచాయతీ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ఈడీ కృపవరం



పొలం వద్దనే వేపపిండిలో యూరియా కలుపుతున్న రైతు

భూసార పరీక్షల ప్రకారమే ఎరువుల్ని వాడాలి

పాతపాడు (విజయవాడ రూరల్): విజయవాడ రూరల్‌లోని పాతపాడు, కుందావారి కండ్రిక గ్రామాల్లో వ్యవసాయ శాఖ మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించింది. వరిపైరు దుబ్బు చేరువదశలో ఉన్నందున నీరు పలచగా వుంచాలని వ్యవసాయాధికారి మురళీకిషోర్ సూచించారు. రెండోదఫా ఎరువులు వాడే రైతులు భూసార పరీక్షను అనుసరించి ఎరువుల్ని వాడాలన్నారు. వేప పిండి కలిపిన యూరియాను వాడాలని రైతులకు సూచించారు.



ఎంపికలను పరిశీలిస్తున్న ఎంపీపీ గుదె ఇందిర

ప్రభుత్వ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

ఉంగుటూరు: ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగించుకోవాలని ఎంపీపీ గుదె ఇందిర అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీ రుణ లబ్దిదారుల ఎంపికలు మంగళవారం జరిగాయి. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎంపికైన లబ్ధిదారులు యూనిట్‌లను ఏర్పాటు చేసి తద్వారా అభివృద్ధి చెందాలన్నారు. ఎంపీడీవో శివప్రసాద్ మాట్లాడుతూ 508 మంది ఎస్సీ అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా 276మంది హాజరయ్యారని చెప్పారు. బుధవారం ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ, తదితర రుణాలకు ఎంపికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జన్మభూమి, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు, తేలప్రోలు కేడిసీసీ బ్యాంక్, చిన్న అవుటపల్లి సిండికేట్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.



వినాయక నిమజ్జనం జరిగే ప్రదేశాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నిమజ్జనంలో నిబంధనలు పాటించాలి

ఉంగుటూరు: నిబంధనలకు అనుగుణంగా వినాయక విగ్రహాలను నిర్వాహకులు ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. పంచాయతీ, రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా మండలంలోని వినాయక నిమజ్జన ప్రదేశాలను మంగళవారం పరిశీలించారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన మొదలు నిమజ్జనం జరిగేవరకు తమ కార్యక్రమాలను తెలియజేయాలన్నారు. నూజివీడు డిఎల్‌పివో బాలయోగి, ఈవోపిఆర్‌డి నరసింహారావు, ఎస్సై సుబ్రమణ్యం, ఆర్ఐ రత్నకుమారి, వైస్‌ఎంపీపీ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాఠశాలల్లో నైపుణ్య శిక్షణ కేంద్రాలు

ఆత్కూరు(ఉంగుటూరు): రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ పాఠశాలలు, కళాశాలల్లో 470 నైపుణ్య శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు నైపుణ్య అభివృద్ధి ప్రత్యేక కార్యదర్శి గంటా సుబ్బారావు తెలిపారు. ఉంగుటూరు మండలం ఆత్కూరు జెడ్పీ హైస్కూల్ నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వారిలోని నైపుణ్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య శిక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా శిక్షణా తరగతులను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఆత్కూరు జెడ్పీ హైస్కూల్‌ను ఎంపిక చేశారన్నారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ కమిషనర్ శైలజ, హెచ్‌ఎం శాంతకుమారి, ఉపాధ్యాయుడు మధుసూదన్ రావు, వైస్‌ఎంపీపీ సింహాచలం పాల్గొన్నారు.

ముగిసిన శ్రావణమాస పూజలు

గన్నవరం: స్థానిక శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో గత నెల రోజులుగా జరుగుతున్న శ్రావణమాస పూజలు ముగిశాయి.అమ్మవారి ఆలయంలో సుహాసిని స్త్రీలు పుష్పాలతో సహస్ర నామార్చనలు చేశారు. అర్చకులు షోడశ ఉపచార పూజలు జరిపారు. భూమండలం సుభిక్షంగా, సశ్యశ్యామలంగా ఉండాలని శ్రీ మహాలక్ష్మీ అనుగ్రహం మానవాళికి కలగాలని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు జాస్తి శ్రీధర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



పూజలు చేస్తున్న మహిళలు

కౌలు రైతులకు గుర్తింపు కార్డుల పంపిణీ

ఉంగుటూరు: మండలంలో 1560 మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసినట్లు మండల వ్యవసాయ అధికారిణి హెప్సిబా రాణి తెలిపారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు 284 కార్డులకు గాను బ్యాంకుల నుంచి రూ.53.68లక్షల వరకు రుణాలు పొందారని, 1560 మందికి రుణాలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.


గుర్తింపు కార్డులను అందజేస్తున్న ఏవో హెప్సిబా రాణి

రూ.100 కోట్ల నిధులతో రోడ్లు అభివృద్ధి

గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్

గన్నవరం: మండలంలోని బూతిమిల్లిపాడు రహదారి అధ్వానంగా ఉందని తులీప్ గార్డెన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మంగళవారం వినతి పత్రం అందజేశారు. త్వరితగతిన అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ రూ.100కోట్ల పైగా నిధులతో రహదారులను అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. ప్రధానంగా రోడ్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ రహదారికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నారు. ఎయిర్‌పోర్టు విస్తరణలో గన్నవరం-బూతిమిల్లిపాడు మధ్య ఉన్న బుద్ధవరం గ్రామం వద్ద రహదారి పోతుందని చెప్పారు. అజ్జంపూడి, బుద్ధవరం, బూతిమిల్లిపాడు, మానికొండ వైపు నుంచి గన్నవరం వచ్చే వారికి ప్రత్యామ్నాయ రోడ్డును నిర్మించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. దీని వలన బుద్ధవరం గ్రామ చివరి నుంచి మానికొండ వరకూ రోడ్డు అభివృద్ధి చేసేందుకు కొద్దిగా సమయం పడుతుందన్నారు. ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణంతో పాటే ఈ రహదారి కూడా అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర నాయకుడు చలసాని ఆంజనేయులు, ఎంపీపీ పత్రా కవిత, జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ, టీడీపీ మండల అధ్యక్ష కార్యదర్శులు పడమట సురేష్, గొంది శివకోటేశ్వరరావు, అన్నే లక్ష్మణరావు, మరీదు రాంబాబు, గుర్రం చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే వంశీకి రోడ్డు పరిస్థితిని తెలుపుతున్న స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకురాలు


పరిహారం అందజేస్తున్న బ్రహ్మచారి

సంక్షేమ బోర్డులో సభ్యత్వం ఉండాలి

అజ్జంపూడి(గన్నవరం): సంక్షేమబోర్డులో కార్మికులందరూ తప్పనిసరిగా సభ్యత్వం కలిగి ఉండాలని సీఐటీయు మండల కార్యదర్శి మోటమర్రి నాగ బ్రహ్మచారి అన్నారు. మండల పరిధిలోని అజ్జంపూడి గ్రామానికి చెందిన ఇరువురు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుంచి వచ్చిన రూ.40వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం చూస్తుందన్నారు. నిధులను పక్కదారి మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కార్మికులందరూ సమిష్టిగా పోరాడితేనే సాధించుకున్న బోర్డును కాపాడుకోగలమన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు బత్తుల శ్రీనివాసరెడ్డి, భాగ్యరాజ్, డి.రవి పాల్గొన్నారు.


చంద్రన్న బీమా అందజేస్తున్న సర్పంచ్ కోటేశ్వరరావు

చంద్రన్న బీమా అందచేత

సూరంపల్లి(గన్నవరం): సూరంపల్లికి చెందిన బాణోతు మణి సహజ మరణం చెందగా చంద్రన్న బీమా నుంచి మంజూరైన రూ.5వేలు మంగళవారం సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రన్న బీమాను ప్రతి ఒక్కరు నమోదు చేయించుకోవాలన్నారు. కుటుంబానికి మిగిలిన రూ.25వేలు ఖాతాలో జమవుతాయన్నారు.


పొలాలను పరిశీలిస్తున్న అధికారులు

సేంద్రియ పద్ధతిలో నాణ్యమైన పంట

కేసరపల్లి(గన్నవరం): సేంద్రియ వ్యవసాయంతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించటమే కాకుండా నాణ్యమైన పంట పండించవచ్చని ఏడీఏ జెఎస్ జయప్రద అన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కేసరపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ డ్రిప్ పద్ధతి ఆవలంభించటం ద్వారా లాభాలు పొందవచ్చన్నారు. ఏవో తేజశ్వి మాట్లాడుతూ సీవోసీ కార్డుల ద్వారా రుణాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.శివనాగరాజకుమారి, ఎంపీఈవోలు వి.భవాని, రవికిరణ్, జ్యోతి, లక్ష్మణ్, నరేంద్ర, శివనాగరాజు, ఆత్మ ఏటీఎం రజియ సుల్తానా పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గన్నవరం: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ అక్కినేని వెంకట దుర్గా ప్రసాద్ తెలిపారు. సివిల్ సప్లై గోదాములు, కేసరపల్లి, అప్పారావుపేట, అజ్జంపూడి, బుద్దవరం, దుర్గాపురం, మేధా టవర్స్, సుందరయ్య కాలనీ, వీరపనేనిగూడెం, తెంపల్లి, మెట్లపల్లి, బల్లిపర్రు, ఉషా స్పిన్నింగ్‌మిల్ ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి 3.30గంటల వరకు మరమ్మతులనిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు.



మాట్లాడుతున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి మురళీమోహన్

నెరవేరని అదనపు పెన్షన్ హామి

గన్నవరం: రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు 10వ పీఆర్‌సీ కమిషన్ సిఫారసు చేసిన 70 ఏళ్లు నిండిన వారికి 10శాతం అదనపు పెన్షన్‌పై ఇచ్చిన సీఎం హామీ నేటికి అమలు చేయకపోవటం దారుణమని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి వల్లభనేని మురళీ మోహన్ అన్నారు. మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో అధ్యక్షులు పెద్ది వెంకటరత్నం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 10వ పే రివిజన్ తాలూక 10నెలల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. కార్పొరేట్ వైద్య సేవలు అందటం లేదన్నారు. ప్రతి 6 నెలలకు చెల్లించాల్సిన కరువుభత్యం పెండింగ్‌లో ఉంటున్నాయన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సిహెచ్ నాగేశ్వరరావు, జాస్తి పిచ్చియ్య, వై.రామచంద్రరావు, విజయకుమారి, మురళీ గోవర్ధన్, సాహెబ్, వైడూర్యం తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గన్నవరం: తపాలా ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వామపక్ష నాయకులు కొండా వీరాస్వామి, కళ్లం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలని కోరుతూ వారం రోజులుగా ఆందోళన చేస్తున్న తపాలా ఉద్యోగులకు మంగళవారం సీపీఐ, సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తపాలా సేవలు అందిస్తున్న ఉద్యోగల గోడు కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవాలన్నారు. లేకుంటే వామపక్షాలన్ని రోడ్డెక్కాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్య క్రమంలో పరసా వెంకటేశ్వరరావు, పిల్లి మహేష్, తాతబ్బాయి, ఏసుదాసు, తపాలా ఉద్యోగుల బ్రాంచ్ కార్యదర్శి బడుగు గౌరీ శంకరరావు, శర్మ, ఆంజనేయులు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న తపాల ఉద్యోగులు, వామపక్ష నాయకులు


మరమ్మతులు నిర్వహిస్తున్న సిబ్బంది

హమ్మయ్యా... పైపులైన్ లీకేజీ ఆగింది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కె. తాడేపల్లి (విజయవాడ రూరల్) : కొత్తూరు - తాడేపల్లి గ్రామంలో మంచినీటి పైపులైన్ లీకేజీ నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ఆర్ అండ్ బి అధికారులు విజయవాడ మైలవరం ఆర్ అండ్ బి మార్గంలోకి కొత్తూరు, తాడేపల్లి రహదారి విస్తరణలో భాగంగా జరుగుతున్న పనుల్లో పైప్‌లైన్ పగిలింది. దీంతో మంచినీటి పైప్‌లైన్ లీకేజీ పట్టదా అన్న శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తకు అధికారులు, పంచాయతీ పాలకవర్గం మంగళవారం స్పందించి పనులు పూర్తి చేశారు. పైపులైన్‌కు ఎక్స్‌కవేటర్ పెట్టడంతో సోమవారం పైప్‌లైన్ పగిలిందని సర్పంచ్ జ్యోతి, కార్యదర్శి వీరబాబు చెప్పారు. మంగళవారం నుంచి నీటి సరఫరా యదావిధంగా జరుగుతుందన్నారు.

బలహీనవర్గాల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

గన్నవరం: బలహీన వర్గాల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు అన్నారు. తెంపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన జంట హత్యల ఘటనలో గాయాలపాలై చికిత్స పొందుతున్న జొన్నలగడ్డ అవినాష్‌కు రూ.3.79 లక్షలు సీఎం సహాయనిధిని మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా బసవరావు మాట్లాడుతూ బాధితులకు అండగా నిలిచేందుకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఎంతో శ్రమిస్తున్నారన్నారు. మూడు రోజులలో వైద్య సేవలందించేందుకు సీఎం సహాయనిధిని మంజూరు చేయించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పత్రా కవిత, జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ, టీడీపీ మండల అధ్యక్షులు పడమట సురేష్, కార్యదర్శి గొంది శివ కోటేశ్వరరావు, నాయకులు కాట్రు శేషుకుమార్, అన్నే లక్ష్మణరావు, తెంపల్లి సర్పంచ్ నిమ్మకూరి విజయ్‌కుమార్, కొలుసు కిరణ్, చిల్లా జ్ఞానేంద్రనాయుడు పాల్గొన్నారు.


సీఎం సహాయనిధిని అందజేస్తున్న ఏఎంసీ ఛైర్మన్ బసవరావు

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

గన్నవరం: రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రవాణా శాఖ, జాతీయ రహదారి, కెఎల్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం గన్నవరం పట్టణంలో సర్వే నిర్వహించారు. 6 బృందాలుగా సర్వే చేస్తున్నారని ఎంవీఐ వి. శ్రీనివాస్ తెలిపారు. డివైడర్‌లు, కల్వర్టులు, అప్రోచ్ రోడ్లు, సిగ్నల్స్ బోర్డులు ఎంత ఉండాలి, ఎలా ఉండాలనే దానిపై సర్వే చేస్తున్నట్లు చెప్పారు. ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ నిబంధన ప్రకారం సర్వే చేసి ప్రభుత్వానికి నివేదించటం జరుగుతుందన్నారు. నిభందనలు పూర్తిగా అమలైతే ప్రమాదాలు తగ్గుతాయన్నారు. కెఎల్‌యు ప్రొపెసర్ రాహుల్, ఎంవిఐ రవికుమార్, నేషనల్ హైవే సిబ్బంది, సివిల్ విద్యార్థులు పాల్గొన్నారు.

నెట్‌వర్క్ వీడియో రికార్డింగ్ సిస్టమ్‌ను మూసివేసిన వ్యక్తిపై కేసు

కానూరు (పెనమలూరు): ప్రభుత్వ కార్యాలయంలో నెట్‌వర్క్ వీడియో రికార్డింగ్ సిస్టమ్‌ను మూసివేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

పోలీసుల కథనం ప్రకారం కానూరు వంద అడుగుల రోడ్డులోని ఏపీ మినరల్ కార్పొరేషన్‌లోని నెట్‌వర్క్ వీడియో రికార్డింగ్‌ను అదే కంపెనీలో పనిచేస్తున్న మంజుకృష్ణ మూసివేయడంతో కంపెనీలో విధులకు ఆటంకం కలిగింది. దీని వల్ల నష్టం ఏర్పడిందంటూ కంపెనీ జీఎం ఎ.వెంకటేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న విస్తరణాధికారి షరీఫ్

వరి పొలం గట్లపై కంది సాగు లాభం

గంగూరు/ కానూరు (పెనమలూరు): వరి పొలం గట్లను కంది సాగుకు ఉపయోగించి రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని వ్యవసాయ విస్తరణాధికారి ఎం.డి.షరీఫ్ తెలిపారు. కానూరు, గంగూరు గ్రామాల్లో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందికి అదనంగా ఎరువులు, పురుగు మందులు వాడనవసరం లేదన్నారు. కంది వేర్లు గాలిలో ఉన్న నత్రజనిని స్థిరీకరించి మొక్కకు, నేలకు అందించడం వల్ల నేల సారాన్ని పెంచటంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. కందిపై అక్షింతల పురుగుల సంతతి పెరిగి వరిపై వచ్చే గోధుమ, ఆకుపచ్చ దోమల ఉధృతిని తగ్గిస్తాయన్నారు. కలుపు ఉధృతి తగ్గి తద్వారా వరిలో వచ్చే తెగుళ్ల వ్యాప్తిని నివారిస్తుందన్నారు.



రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి శ్రీనివాస్

ఆకుపచ్చ పురుగును నివారించాలి

ఆకునూరు (ఉయ్యూరు): వరిలో ఆకుపచ్చ పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో సిహెచ్.శ్రీనివాస్ అన్నారు. ఆకునూరులో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. దారుల నాటు వేసిన బుడ్డియ్య వరి పొలాన్ని సందర్శించి దానిలో ఆకుపచ్చ పురుగు ఆశించడాన్ని కనుగొన్నారు. నివాణకు చేపట్టాల్సిన చర్యలను రైతులకు వివరించారు. విస్తరణాధికారి మణిమాల, రైతులు పాల్గొన్నారు.



స్థానికులు అప్రమత్తంగా ఉండాలని మైక్ ప్రచారం చేస్తున్న పోలీసు

దొంగతనాల నివారణకు ప్రచారం

కంకిపాడు: దొంగతనాలను నివారించేందుకు పోలీసు శాఖ విస్తృత ప్రచారం చేస్తోంది. గ్రామాల్లో ఆటోల ద్వారా సిబ్బంది ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే చైన్ స్నాచింగ్‌లు, ఇళ్లల్లో దొంగతనాలు, ఏటీఎం పిన్ నంబర్ తెలుసుకొని నగదు డ్రా చేయడం వంటివి ప్రధానంగా జరుగుతున్నాయి. అయితే వీటిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. బస్టాండ్లలో షీ టీమ్స్ ఏర్పాటు చేసి ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. మారకపోతే సస్పెక్ట్, రౌడీషీట్లు తెరుస్తున్నారు. గ్రామాల్లో దొంగతనాలు అరికట్టేందుకు ప్రత్యేకంగా ప్రచారం, చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారు.

ఊరు వేళ్లే ముందు సమాచారం ఇవ్వాలి: ఎస్సై హనీష్ బాబు

ఊరు వెళ్లే సమయంలో పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలి. రోడ్డుపై నడిచే సమయంలో బంగారు ఆభరణాలను చీరతో కప్పుకుంటే మంచిది. అనుమానితులు కనిపిస్తే వెంటనే 100కు, లేదా పోలీస్ స్టేషన్ నంబర్ 0866 - 2822233కు ఫోన్ చేస్తే పది నిమిషాల్లో పోలీసులు మీ ముందు ప్రత్యక్షమవుతారు.

అన్ని ప్రాంతాలకు సమానంగా సాగునీరు

ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు

కోమటిగుంట (కంకిపాడు): కృష్ణా డెల్టా పరిధిలోని అన్ని ప్రాంతాల రైతులను దృష్టిలో పెట్టుకొని సకాలంలో సాగు నీరందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు అన్నారు. కోలవెన్ను పరిధిలోని కోమటిగుంట రెగ్యులేటర్‌ను తూర్పు కృష్ణా ప్రాజెక్టు చైర్మన్ గుత్తా శివరామకృష్ణ ప్రసాద్‌తో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది ఇప్పటి వరకు శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి చుక్కనీరు విడుదల చేయలేదన్నారు.

కేవలం పట్టిసీమ నుంచి కృష్ణా, గుంటూరు జిల్లాల రైతులను ఆదుకునేందుకు 28 మోటార్ల ద్వారా ఇప్పటి వరకు 98.9 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ యాక్షన్ ప్లాన్ ప్రకారం 2200 క్యూసెక్కులు నీటిని విడుదల చేయాల్సి ఉండగా నీటి లభ్యతను బట్టి నాలుగు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామన్నారు. దిగువనున్న బంటుమిల్లి, పామర్రు, పెద్దపట్నం, వేల్పూరు, లక్ష్మీ పురం, బల్లిపర్రు ప్రాంతాల్లో ఇంకా సాగు నీటి అవసరముందన్నారు. రైతులు 50 శాతం సాగు నీటి ద్వారా వ్యవసాయం చేసుకోవాలని మిగిలిన 50 శాతం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగు చేసుకోవాలని సూచించారు. ఈఈ మోహనరావు, డీఈ బాబు, ఏఈ నారాయణరావు, తెన్నేరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మాగులూరు గాంధీ తదితరులు పాల్గొన్నారు.



ఇరిగేషన్ ఏఈ, రైతులతో మాట్లాడుతున్న ఎస్ఈ శ్రీనివాసరావు

కేన్సర్ బాధితురాలికి టీడీపీ ఆర్థిక సాయం



ఆర్థిక సాయం చేస్తున్న మొక్కపాటి శ్రీనివాస్

యనమలకుదురు (పెనమలూరు రూరల్): యనమలకుదురు లంబాడీ పేటకు చెందిన కేన్సర్ బాధితురాలు ఉషారాణి వైద్య ఖర్చులకు గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కమిటీ అధ్యక్షుడు మొక్కపాటి శ్రీనివాస్, నాయకులు టి.గోపి, వీరస్వామి, కోటేశ్వరరావు, కొండా, గఫూర్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కాకినాడ ఉప ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే బృందం

పోరంకి (పెనమలూరు): టీడీపీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు కాకినాడ నగరపాలక ఎన్నికల ప్రచారానికి పోరంకి నుంచి ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ముఖ్య కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి విజయానికి గత రెండు వారాలుగా విస్తృత ప్రచారం చేశారు. ఈ నెల 29న జరగనున్న కాకినాడ నగర పాలక ఎన్నికలకు బయలుదేరుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యేతో పాటు 20 మందికిపైగా కార్యకర్తలు తరలి వెళ్లారు. నంద్యాల ఓటర్లు పూర్తిగా వన్‌సైడ్‌గా ఓటు వినియోగించుకోనున్నారని జోస్యం చెప్పారు.

కానూరులో విద్యుత్ కోత నేడు

కానూరు (పెనమలూరు రూరల్): కానూరులో విద్యుత్ తీగల మరమ్మతుల దృష్ట్యా బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ కొడాలి మేఘనాథ్ తెలిపారు. మహదేవపురం కాలనీ, సనత్‌నగర్, పంట కాల్వ రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

అత్త అదృశ్యంపై ఫిర్యాదు

కానూరు (పెనమలూరు): అత్త అదృశ్యమైనట్లు కోడలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలానికి చెందిన చనమోలు వెంకటరావమ్మ (85) ఈ నెల 10న కానూరులోని కోడలు లీలావతి ఇంటికి వచ్చింది. మనమరాలు వివాహం అనంతరం 16వ తేదీ దుగ్గిరాల బయలుదేరి అదృశ్యమైంది. కోడలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తాడిగడపలో చోరీ

తాడిగడప (పెనమలూరు): తాడిగడపలోని ఒక ఇంట్లో చోరీ జరిగినట్లు మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన బండి రాజీవ్ భార్య కలిసి సోమవారం ఉద్యోగానికి వెళ్లారు. రాత్రి 8 గంటలకు వచ్చే సరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని వెండి, బంగారు వస్తువులతో పాటు రూ.15 వేలు కనిపించలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెనమలూరులో అభివృద్ధి పనులకు బ్రేక్

నంద్యాల, కాకినాడ ఉప ఎన్నికల ప్రచారానికి తరలివెళ్లిన కాంట్రాక్టర్లు

పెనమలూరు: నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో మండలంలో అభివృద్ధి పనులకు బ్రేక్ పడింది. టీడీపీ అధిష్ఠానం ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు నంద్యాల ఎన్నికల ప్రచార బాధ్యతలు అప్పగించడంతో ఆయనతో పాటు మండలం నుంచి కాంట్రాక్టర్లు అక్కడికి వెళ్లారు. దీంతో ఇక్కడ అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. అధికారులు నోరు మెదపడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. గ్రామాల్లో పనులు అర్ధాంతరంగా నిలిపివేయడంతో కొంతమంది ప్రజాప్రతినిధులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. 'కాంట్రాక్టర్లు ఎమ్మెల్యే వెంట వెళ్లారు.. ఏం చెయ్యమంటారు'? అని అధికారులు తిరిగి ప్రశ్నిస్తున్నారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు మండల సమావేశంలో అధికారులను నిలదీస్తామని హెచ్చరిస్తున్నారు. నంద్యాల ఎన్నికల ప్రచారానికి కాంట్రాక్టర్లు వెళ్లడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. దాదాపు 20 రోజులుగా మండలంలో అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో పరువుపోతుందని అధికారులు బయటకు పొక్కనివ్వడం లేదు. నంద్యాల ముగించుకున్న కాంట్రాక్టర్లు కాకినాడ ప్రచారానికి వెళ్లారు. వారికి పనులు ఇచ్చిన అధికారులు ప్రజలకు ఏం సమాధానం చెబుతారో వేచి చూడాలి.



ఎస్‌బీఐ ఎదుట నిరసన తెలుపుతున్న బ్యాంకుల ఉద్యోగులు

ఉద్యోగుల సమ్మెతో మూతపడ్డ బ్యాంకులు

ఉయ్యూరు: పట్టణంలో ఉద్యోగుల సమ్మెతో మంగళవారం ప్రభుత్వరంగ బ్యాంకులు మూతపడ్డాయి. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ పిలుపు మేరకు ఉద్యోగులు ఒక రోజు సమ్మెలో పాల్గొన్నారు. దీంతో ఖాతాదారులు ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగులు ప్రధాన రహదారిపై ప్రదర్శన చేసి స్టేట్ బ్యాంకు ఎదుట నిరసన తెలిపారు. ప్రభుత్వరంగ బ్యాంకులను నష్టాల సాకుతో ప్రైవేటీకరించొద్దని, బ్యాంకుల సంఖ్య కుదింపు ఆలోచన విరమించుకోవాలన్నారు. కార్పొరేట్ సంస్థలు, బడాపారిశ్రామికవేత్తల బకాయిలు రద్దు చేయాలనుకోవడాన్ని మానుకోవాలన్నారు. నాయకులు శివప్రసాద్, బి.ప్రభాకరరావు, ఎం.వి.ఎస్.మూర్తి, శ్రీనివాస్, సాయిబాబు, నాగసంధ్య పాల్గొన్నారు.

అత్తింటి వారిపై వేధింపుల కేసు

యనమలకుదురు (పెనమలూరు): పుట్టింటి నుంచి అధిక సొమ్ము తీసు కురమ్మని వివాహితను వేధిస్తున్న అత్తింటి వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం యనమలకుదురుకు చెందిన పుచ్చకాయల నాగ ప్రసన్నను గుంటూరు జిల్లాకు చెందిన నాగభూషణం 2013లో వివాహం చేసుకున్నాడు. వివాహమైనప్పటి నుంచి తక్కువ కట్నం తెచ్చావని, ఇంకా కావాలని మా ఆస్తికి సరిపడా కట్న కానుకలు తీసుకురావాలంటూ భర్త, అత్త వేధిస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మురుగు పారుదలకు చర్యలు

కానూరు (పెనమలూరు రూరల్): కానూరు పంచాయతీ పరిధిలో బందరు రోడ్డుకిరువైపులా డ్రెయిన్లలో మురుగు నీరు, వర్షపు నీరు పారేందుకు పంచాయతీ అధికారులు మంగళవారం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎక్స్‌కవేటర్ సాయంతో పూడికతీత పనులు చేపట్టారు.



ఉయ్యూరు రైతు బజార్ ధరలు

టమాటా 38, వంకాయలు 24/18, బెండకాయలు 15, మిర్చి 14, కాకరకాయలు 12, బీరకాయలు 14, క్యాబేజి 18, క్యారెట్ 49, దొండకాయలు 18, బంగాళదుంపలు 14, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుడు 20, దోసకాయలు 10, సొరకాయ 7/8, పొట్లకాయ 12/10, అరటికాయ 8/7, చిక్కుడు 38/28, చామదుంపలు 25, ములగకాయ ఒకటి 4/5, కంద 25, ఆకుకూరలు కట్ట 2, బీట్‌రూట్ 23, కీరదోస 21, బీన్స్ 57, క్యాప్సికమ్ 47, చిలగడ దుంప 26, కొత్తిమీర కట్ట 10/5, పుదీనా 3/7, ముల్లంగి 8, బజ్జీమిర్చి 20, నిమ్మకాయలు డజను 14/16, కోడిగుడ్డు ఒకటి 3-75 (నిన్నటివి)



నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన ఎన్టీఆర్ గృహం

గృహానికి గ్రహణం!

• శాఖల మధ్య సమన్వయ లోపం • మంజూరు కాని ఎన్ఆర్ఈజీఎస్ నిధులు • నత్తనడకన నిర్మాణాలు

కంకిపాడు

మండలంలోని వివిధ గ్రామాల్లో 2016లో ప్రభుత్వం నిర్వహించిన ప్రజా సాధికార సర్వేలో సుమారు 7355 మంది పేదలకు ఇళ్ల లేవని నిర్ధారించారు. అనంతరం జరిగిన గ్రామ సభల్లో 4293 మందిని అర్హులుగా గుర్తించారు. మొదటి విడత ప్రభుత్వం 610 ఇళ్ల మంజూరు చేసింది. నిధుల విడుదల ఆలస్యమవుతుండటంతో సంఖ్య పూర్తిగా పడి పోయింది.

ప్లాస్టింగ్ దశలో 60, శ్లాబ్ దిశలో 92, గోడల దిశలో 73, బేస్‌మెంట్ దిశలో 125, పునాదుల దిశలో 90 ఉండగా అసలు ప్రారంభించని 170 వరకు ఉన్నాయి. దశల వారీగా 410 ఇళ్లకు రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించగా ఉపాధి హామీ పథ కం నుంచి రావాల్సిన రూ.58 వేలలో ఒక్క రూపాయి కూడా అందలేదు. మొదటి దశలో ఇళ్ల నిర్మాణం పూర్తికాక పోయినా, మళ్లీ 2016 - 17, 2017 - 18 కింద మరో 200 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఉన్న వాటినే నిర్మించకుండా వదిలేస్తే కొత్తగా మంజూరు చేసిన వాటిని ఇంకెవరికి ఇస్తారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఉన్న వారికి 90 రోజుల పని దినాలకు రూ.194 చొప్పున రూ.14,460, ఇటుక రాళ్లకు రూ.25,540, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.15 వేలు మంజూరు చేయాల్సి ఉంది.

ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణం పేదలకు కలగానే మిగిలింది. అటు గృహ నిర్మాణ శాఖ... ఇటు ఎన్ఆర్ఈజీఎస్ అధికారుల మధ్య సమన్వయం లోపించింది. ప్రభుత్వం క్రమం తప్పకుండా నిధులు విడుదల చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం రూపాయి మంజూరు చేయలేదు. దీంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు రావడం లేదు. దీంతో పథకం నీరుగారిపోతోంది.

తప్పుకున్న ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు

పని ఒత్తిడి అధికంగా ఉందంటూ ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు ఈ పథకం నుంచి తప్పుకున్నారు. ఇకపై ఇళ్ల కొలతలు, బిల్లులు చెల్లించటం వంటి వాటిని ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం అధికారులకు అప్పగించారు. దీంతో అసలే సిబ్బంది కొరత కారణంగా ఇబ్బం దులు పడుతున్న గృహ నిర్మాణ శాఖ అధికారులూ చేతులెత్తేశారు.

రూపాయి కూడా వచ్చిన దాఖలాలు లేవు

ఎన్టీఆర్ గృహాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.92 వేలు చెల్లిస్తుండగా రూ.58 వేలు ఉపాధి హామీ కింద కేంద్ర ప్రభుత్వ చెల్లించాలి. అయితే రాష్ట్ర ప్రభుత్వం దశల వారీగా సుమారు రూ.2 కోట్లు చెల్లించగా, కేంద్ర ప్రభుత్వం రూపాయి కూడా చెల్లించలేదు. దీంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు.

శిక్షణ ఇస్తున్నారు



జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి బిల్లులు ఆలస్యమవుతున్నాయి. మరోవైపు పని ఒత్తిడి అంటూ వారు తప్పుకున్నారు. ఉపాధి హామీ పథకంపై అవగాహన లేని గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఇప్పుడే శిక్షణ ఇస్తున్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం నుంచి బిల్లులు రావడం ఆలస్యమవుతోంది.

- రవికాంత్, గృహ నిర్మాణ శాఖ ఈడీ

గ్రామాల్లో తిరగలేకున్నాం



రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులను అధికారులతో మాట్లాడి లబ్ధిదారులకు సకాలంలో వేయించగలుగుతున్నాము. ఉపాధి హామీ పథకం బిల్లులు పడకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ద్వారా మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్తాం.

తుమ్మల జగదీష్, కోలవెన్ను టీడీపీ అధ్యక్షుడు

బిల్లులు అందక అవస్థలు పడుతున్నాం



సక్రమంగా బిల్లులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. దశల వారీగా కేటాయించిన బిల్లులు ఆలస్యమవుతుండగా అప్పులు తీసుకువచ్చి నిర్మించుకోవాల్సిన పరిస్థితి. ఇంటి నిర్మాణం పూర్తయ్యేలోగా పూర్తి బిల్లులు మంజూరు చేయాలని కోరుకుంటున్నాం.

- ఎ.నరేంద్ర, లబ్ధిదారుడు



ర్యాలీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు, విద్యార్థులు

మట్టి వినాయకుణ్ణే పూజిద్దాం

ఉయ్యూరు: పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితికి మట్టి విగ్రహాలను పూజించాలని కోరుతూ ఉయ్యూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక వీరమ్మతల్లి ఆలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు మట్టి వినాయకుడి విగ్రహాలు చేతబూని నినాదాలు చేస్తూ ప్రదర్శన చేశారు. రోటరీ అధ్యక్షుడు ఎస్.సంపత్‌కుమార్, కొండలు, ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బాబ్జి, సుధాకర్, సాంబశివరావు, ఉయ్యూరు ఇంగ్లీషు మీడియం స్కూల్ డైరెక్టర్ ఎం.కె.బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకుడు, పరమేశ్వరుడు వేషధారణల్లో స్కూల్ విద్యార్థుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.



వనితా కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

ఆర్టీసీ వనితా కార్డుల పంపిణీ

ఉయ్యూరు: తెల్లరంగు రేషన్ కార్డుల వారికి ఆర్టీసీ కల్పిస్తున్న వనితా కార్డుతో చార్జీలో రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ అన్నారు. గిరిజన కాలనీలో రేషన్ దుకాణం వద్ద వనితా కార్డులను మంగళవారం అందజేశారు. తెల్లకార్డు కలిగిన వారు రూ.100 చెల్లించి ఈ కార్డు తీసుకుంటే చార్జీలో రాయితీతో పాటు రూ.లక్షప్రమాద బీమా ఉంటుందన్నారు. రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాగిత కొండ, డిపో మేనేజర్ రత్నకుమార్ పాల్గొన్నారు.

బదిలీ అయిన హెచ్‌ఎంకు సత్కారం

ఈడుపుగల్లు (కంకిపాడు): ఈడుపుగల్లు జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం పనిచేసి బదిలీపై వెళ్తున్న ఝాన్సీరాణిని ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఎంఈవో కనకమహాలక్ష్మి, హెచ్‌ఎం ప్రభాకర్, వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు మండవ శ్రీనివాస్, సీఆర్పీలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎంయూ నాయకులు

కార్మిక హక్కులు కాపాడేది ఎన్ఎంయూ

ఉయ్యూరు: కార్మిక హక్కులను కాపాడేది నేషనల్ మజ్దూర్ యూనియన్ మాత్రమేనని ఎన్ఎంయూ రీజియన్ అధ్యక్షుడు ఆర్.సుబ్బారావు అన్నారు. యూనియన్ ఆవిర్భవించి 50 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఉయ్యూరు బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించి యూనియన్ జెండాను ఆవిష్కరించారు. యూనియన్ సాధించిన విజయాలను గుర్తు చేశారు. జోనల్ సెక్రటరీ టి.ఎల్.రెడ్డి, డిపో అధ్యక్షుడు టి.ఆర్.కాంత్, కార్యదర్శి యాకూబ్, మైరావణుడు, చింతా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

చవితి నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

ఉయ్యూరు: పట్టణంలో వినాయక చవితి పందిళ్లు వేసి ఉత్సవాలు నిర్వహించే వారు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సీఐ సత్యనారాయణ అన్నారు. వినాయక చవితి నవరాత్రులు నిర్వహించే ప్రదేశాలను అగ్నిమాపక, విద్యుత్ శాఖల అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీలకు పలు సూచనలు చేశారు. అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎల్ఐ పి.వి.కుమార్ పాల్గొన్నారు.

నిమజ్జనంలో అప్రమత్తంగా ఉండాలి

ఉప్పులూరు (కంకిపాడు): వినాయకుడి నిమజ్జన సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై హనీష్ బాబు చెప్పారు. ఉప్పులూరులో రైవస్ కాలువ, కంకిపాడులో బందరు కాలువ వద్ద నిమజ్జన ప్రాంతాలను విద్యుత్, రెవెన్యూ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. విద్యుత్ శాఖ అధికారి నవీన్, ఉప్పులూరు, కంకిపాడు వీఆర్వోలు శివప్రసాద్, ఏడుకొండలు, బి.రవి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

కంకిపాడు: కార్పొరేషన్లు అందిస్తున్న రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో వేమూరి వెంకటరా మకృష్ణ అన్నారు. కార్పొరేషన్ రుణాల మంజూరుకు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కార్పొరేషన్ల రుణాలకు అర్జీదారులు సంఖ్య తక్కువగా ఉంటుందన్నారు.

బుధవారం కంకిపాడు, ఈడుపుగల్లు, మంతెన, నెప్పల్లి గ్రామాల పరిధిలో అర్జీలు పెట్టుకున్న వారు హాజరు కావాలని సూచించారు. వివిధ గ్రామాల బ్యాంకు మేనేజర్లు, స్థానిక కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ఎంపీలకు ప్రభుత్వ గుర్తింపు పట్ల హర్షం

ఉయ్యూరు: ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్ల సేవలను గుర్తిస్తూ చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ఆర్ఎంపీ డాక్టర్ల అసోసియేషన్ హర్షం ప్రకటించింది. స్థానిక రామా ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో మంగళవారం అసోసియేషన్ ఉయ్యూరు ఏరియా అధ్యక్షుడు ఎన్.రాంబాబు ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. అసోసియేషన్ నాయకులు బి.బ్రహ్మేశ్వరరావు, కె.ఏసుదాసు, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నివేశన స్థలాలు పరిశీలన

ఉయ్యూరు: పట్టణంలో పేదల నివేశన స్థలాలకు కేటాయించిన భూమిని నగర పంచాయతీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, కమిషనర్ శేఖరరావు మంగళవారం పరిశీలించారు. త్వరలో ఈ భూమిలో పేదలకు ప్రభుత్వం పక్కా గృహాల నిర్మాణం చేపట్టనున్న సందర్భంలో పరిశీలించి పలు సూచనలు చేశారు.

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

కంకిపాడు: రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఎల్లారావు తెలిపారు. స్థానిక విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ విపత్తు నిర్వాహణ సంస్థ ఉత్తర్వుల మేరకు ఈ నెల 23 నుంచి 25 తేదీల మధ్య భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

వేల్పూరు అభివృద్ధే ధ్యేయం

వేల్పూరు (కంకిపాడు): అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని వేల్పూరు సర్పంచ్ చెన్నుబోయిన జయరామ్ అన్నారు. ఎంపీ మరియు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రాధాన్యక్రమంలో రోడ్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న పలు రోడ్ల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

గ్రామ సభలు సద్వినియోగం చేసుకోవాలి

రెవెన్యూ గ్రామ సభలను రైతులు, స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని వేల్పూరు సర్పంచ్ జయరామ్ అన్నారు. వేల్పూరులో మంగళవారం గ్రామ సభ జరిగింది. ముగ్గురికి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఏడు అర్జీలను స్వీకరించారు. డిప్యూటీ తహసీల్దార్ దుర్గా ప్ర సాద్, ఈవో సునీత, గ్రామ రెవెన్యూ అధికారులు ఉస్మాన్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డైరీ



ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ బుధవారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

ఎమ్మెల్సీ డైరీ



ఎమ్మెల్సీ వెంకన్న బుధవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

వాన కురిస్తే నీట మునగడమే..



వాన కురిస్తే పాఠశాల ప్రాంగణం నీట మునగాల్సిందే. అవసరమైతే తరగతి గది నుంచి బయటకు వస్తే నీటిలో నుంచి వెళ్లాల్సిందే. ఇది సర్కిల్-1 కార్యాలయం సమీపంలోని పుచ్చలపల్లి లీలాసుందరయ్య నగరపాలక సంస్థ పాఠశాల దుస్థితి. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని చెబుతున్న అధికారుల మాటలు నీటి మూటలవుతున్నాయి. దీనికి ఉదాహరణ ఈ పాఠశాలే. కాలనీతోపాటు చుట్టు పక్కల నుంచి 70 మంది వరకు విద్యార్థులున్నారు. పాఠశాల ప్రాంగణం పల్లంగా ఉండటంతో చిన్నపాటి వర్షం కురిసినా నీరు నిలుస్తోంది. సమస్యను పలుమార్లు వీఎంసీ ఇంజనీరింగ్ అధికారులకు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదు. దీంతో నిత్య విద్యార్థులకు అవస్థ తప్పడంలేదు. అధికారులు స్పందించి స్కూల్ ప్రాంగణాన్ని మెరక చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. - చిట్టినగర్

రాళ్ల కుప్పలను తొలగించండి



పెజ్జోనిపేట (పాతరాజరాజేశ్వరిపేట) : గోతులు లేకపోతే రాళ్లు.. పెజ్జోనిపేటలో అనేక వీధులు ఇలాగే కనిపిస్తున్నాయి. ఆర్‌సీఎం స్కూల్ ఎదురుగా రాళ్ల కుప్పలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనుల నిమిత్తం రోడ్డును తవ్వి, వాటి శిథిలాలను ఒక పక్కగా వేశారు. నెలలు గడుస్తున్నా వాటిని తొలగించే నాథుడే లేడు. రాత్రి వేళల్లో వీటిని గమనించని పాదచారులు, వాహనచోదకులు గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి రాళ్ల కుప్పలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

సితార సెంటర్‌లో అడ్డగోలుగా ఆటోలు



కబేళా : సితార సెంటర్ వద్ద ఆటోలను అడ్డదిడ్డంగా నిలుపుతున్నారు. సితార సెంటర్ నుంచి సొరంగం మీదుగా వెళ్లటానికి భారీ వాహనాలకు అనుమతి లేదు. ద్విచక్ర వాహనాలకే అనుమతి ఉంది. అయితే ఆటోవాలాలు వన్‌వేలో ఇష్టానుసారం వెళ్తున్నారు. సొరంగం నుంచి వచ్చే వాహనాలకు ఇవి అడ్డుగా వెళ్లడంతో ట్రాఫిక్ నిలుస్తోంది. పక్కనే బస్సు ప్రయాణికులు నిల్చోడానికి అవకాశం ఉండటం లేదు. అధికారులు ఆటోవాలాలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అభివృద్ధి పథంలో..

అభివృద్ధి పథంలో 30వ డివిజన్ దూసుకుపోతోంది. చిన్నపాటి వర్షం వచ్చినా మురుగు, వర్షపునీటితో తటాకంలా ఉండే వీఎంసీ కాలనీ రహదారులను నేడు సీసీ రోడ్లుగా మార్చారు. భారీ వర్షం కురిసినా చుక్కనీరు నిలవడం లేదు. పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలు నాటారు. స్థానికుల ఇబ్బందులను గుర్తించిన కార్పొరేటర్ గుర్రం కనకదుర్గ ఆయా ప్రాంతంలో పల్లంగా ఉన్న మూడు రోడ్లు ఎత్తు పెంచి సీసీ రోడ్లను వేయాలని కౌన్సిల్‌లో పెట్టగా ఆమోదం లభించింది. సుమారు రూ.35లక్షలతో వీఎంసీ కాలనీలో రెండు రోడ్లు, సిండికేట్ బ్యాంక్ కాలనీ ప్రధానరోడ్డును నిర్మించారు. -చిట్టినగర్



వీఎంసీ కాలనీ ఒకటో లైన్‌లో సిమెంట్ రోడ్డు



మొక్కలు నాటుతున్న కాలనీ సభ్యులు



సిండికేట్ కాలనీలో కొత్తగా వేస్తున్న రోడ్డు

ఘనంగా పర్యూషన్ పండుగ



జైనుల ముఖ్యపండుగల్లో ఒకటైన పర్యూషన్‌ను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ పండుగ 18వ తేదీ ప్రారంభమైంది. 25 వరకు వేడుకలు జరుగుతాయి. వేడుకల్లో ఐదో రోజైన మంగళవారం మహవీర్ భగవాన్ జన్మకల్యాణ్ చేశారు. పాతబస్తీ పూలబావి వీధిలోని శ్రీ సంభవనాధ్ రాజేంద్రసూరి జైన శ్వేతాంబర్ ఆధ్వర్యాన జైన ఆలయంలో అహ్మదాబాద్ నుంచి వచ్చిన మత పెద్దలు దర్శిల్ బన్సాలి, నీరవ్‌మోడీ, హర్షిల్ వోహారాల బృందం ప్రత్యేక ప్రవచనాలతో భక్తులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు బవర్‌లాల్ సంఘ్వీ, మిఠాలాల్ రాథోడ్ , ఉపాధ్యక్షుడు అమీర్ చంద్‌జైన్ ట్రస్ట్ ప్రతినిధులు మనోజ్‌కోఠారి పాల్గొన్నారు. -వన్‌టౌన్

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నకు సత్కారం



అర్జునవీధిలో టీడీపీ అర్బన్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నను విజయవాడ బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యాన మంగళవారం ఘనంగా సత్కరించారు. సంఘ అధ్యక్షుడు జువ్వాది, సంఘ సభ్యులు వెంకన్నను పాతబస్తీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వెంకన్నను శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. సంఘ సభ్యులు పి.రామారావు, ఆర్.కృష్ణబాబు, దుర్గేశ్వరరావు, గణపతి తదితరులు పాల్గొన్నారు. - వన్‌టౌన్

ఐదేళ్లుగా రిటైనింగ్‌వాల్ నిర్మించడంలేదు

కబేళా : మారుతీనగర్ కొండప్రాంతంలో రిటైనింగ్ వాల్ కూలి ఏళ్లు దాటుతున్నా పట్టించుకునే వారే లేరు. 29వ డివిజన్ మారుతీనగర్‌లో ఐదేళ్ల క్రితం రిటైనింగ్ వాల్ కూలింది. ఇంతవరకు తిరిగి నిర్మించలేదు. ఈ ప్రాంతంలో మొక్కలు మొలిచి పెద్దవయ్యాయి. ఇది విరిగిపోవడంతో కొండపై నుంచి వచ్చే మురుగు మెట్లపైకి చేరుతోంది. మెట్లు పాకుడుపట్టి జారేలా కనిపిస్తున్నాయి. కొండపైకి వెళ్లే దారిలో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. కాల్వ పక్కన ఉన్న రోడ్డు బీటలు వారింది. వాన కురిస్తే రిటైనింగ్ వాల్ వద్ద మట్టి, రాళ్లు జారిపడుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

పట్టించుకున్న వారే లేరు



కమిషనర్లు మారుతున్నా పట్టించుకున్న వారే లేరు. అనేక మందికి వినతిపత్రాలు ఇచ్చాం. ఎలాంటి ఉపయోగం లేదు. మెట్లపై పాకుడు పట్టడంతో జారుతోంది.
-బి.చంద్రకళ



రిటైనింగ్‌వాల్ నిర్మించాల్సిన ప్రాంతమిదే

వ్యాధుల నుంచి కాపాడేందుకే ఎంఆర్

చిట్టినగర్ : పిల్లలను ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడేందుకు తట్టు-రుబెల్లా టీకాలు వేయిచాలని విద్యాంజలి ఇంగ్లీషు మీడియం స్కూల్ డైరెక్టర్ కోనాల వంశీకృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డాక్టర్ కె.ఎల్.వి.పి. అనురాధ పర్యవేక్షణలో మంగళవారం వించిపేట స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులకు టీకాలు వేశారు. ఆయన మాట్లాడుతూ 9నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు వీటిని వేయించాలని సూచించారు. పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో మూతపడ్డ బ్యాంకులు



వస్త్రలత ఎదురుగా మూసేసిన ఎస్‌బీఐ



ఆర్ఆర్ అప్పారావు వీధిలో ఆంధ్రాబ్యాంకు

వన్‌టౌన్ : పాతబస్తీ, విద్యాధరపురం, భవానీపురంలో బ్యాంకు ఉద్యోగులు చేపట్టిన బంద్ మంగళవారం ప్రశాంతంగా జరిగింది. బ్యాంకింగ్ రంగంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక సంస్కరణలకు నిరసనగా యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యు.ఎఫ్.బి.యు.) ఆధ్వర్యాన దేశవ్యాప్తంగా బ్యాంక్ ఉద్యోగుల సమ్మె జరిగింది. దీంతో పలుప్రాంతాల్లో ఆంధ్రాబ్యాంక్, ఎస్.బి.ఐ., కెనరా బ్యాంక్, వివిధ బ్యాంకుల బ్రాంచులు మూసివేశారు. వివిధ బ్యాంకుల అధికారులు మాట్లాడుతూ పీఎస్‌బీల విలీన ప్రయత్నాలను ఉద్యోగ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. దీంతో బ్యాంకుల శాఖలు తగ్గి ఉద్యోగుల అవసరాలు తగ్గుతాయన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకు (పి.ఎస్.బి.)లను నిర్వీర్యం చేసి వాటిని ప్రైవేటీకరించేందుకే ప్రభుత్వం సంస్కరణలు చేపట్టిందని, అందుకు నిరసనగా సమ్మె చేసినట్లు తెలిపారు. సమ్మెకు సి.ఐ.టి.యు. పశ్చిమ నగర కమిటీ మద్దతు తెలిపింది.

ఆర్టీసీ కార్మికులను మోసగిస్తున్నారు

- ఈయూ నేతలు



మాట్లాడుతున్న షేక్‌సుభానీ

విద్యాధరపురం : ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయడంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు ఆర్టీసీ కార్మికులను మోసం చేస్తున్నారని ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ పి.దామోదరావు, విజయవాడ జోనల్ కార్యదర్శి షేక్ సుభాని తెలిపారు. విద్యాధరపురంలోని ఈయూ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం విద్యాధరపురం డిపో సర్వసభ్య సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ ఆ యూనియన్ రాష్ట్ర నేతలు యాజమాన్యంతో కుమ్మక్కై కార్మిక సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. డిపోకు ఇరువైపులా మద్యం దుకాణాలు ఉండటంతో రాత్రి వేళల్లో డ్యూటీ దిగి వెళ్లటానికి అనేక ఇబ్బందులు పడుతున్నట్లు మహిళా కార్మికులు యూనియన్ నాయకులకు వివరించారు. ఈ సమస్యపై డిపో మేనేజర్‌తో మాట్లాడనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, డిపో అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బారావు, జి.జె.రావు, నాగూర్, రీజనల్ నేతలు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల వెతలు తీరేదెన్నడో..

చిట్టినగర్ : అగ్రిగోల్డ్ బాధితుల వెతలు తీరేదెన్నడో అని, ఆత్మహత్యలు చేసుకున్న బాధిత కుటుంబసభ్యులకు ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా ఎప్పుడు చెల్లిస్తారని సీపీఐ నగర కార్యదర్శి, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు దోనేపూడి శంకర్ ప్రశ్నించారు. మంగళవారం రాత్రి చిట్టినగర్ విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఉన్నత న్యాయస్థానం అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి ఖాతాదారులకు చెల్లించాలని తీర్పునిచ్చినా ప్రభుత్వం తాత్సారం చేస్తోందన్నారు. బాధితులకు అండగా ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు చేపట్టిన బస్సుయాత్ర ఈ నెల 26న నగరంలోకి ప్రవేశిస్తుందని ఈ సందర్భంగా జరిగే సభలో అగ్రిగోల్డ్ బాధితులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ నేత కోరాడ రాంబాబు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ఆర్.యాకోబు, డి.వి.రమణబాబు, తదితరులు పాల్గొన్నారు.

కుంగిన రోడ్డు

ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డులో మరమ్మతులు



విద్యాధరపురం : ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులోని అరవింద వీధి ఎదురుగా రహదారి మధ్యలో కుంగింది. వీఎంసీ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి మరమ్మతులు చేశారు. వీఎంసీ డ్రెయినేజీ విభాగం అధికారులు ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులో పైపుల ఏర్పాటు పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆ రోడ్డులో పలుచోట్ల తవ్వేశారు. సోమవారం అరవింద్ వీధికి ఎదురుగా ఆర్టీసీ వర్క్‌సాపు రోడ్డు మధ్య రోడ్డు కుంగింది. దీంతో స్థానికులు, భయపడ్డారు. పలువురు కార్పొరేషన్ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారు కుంగిన రోడ్డుకు మరమ్మతులు చేశారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతాలోపంతో రోడ్లు కుంగుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

చెత్తకుండీ ఏర్పాటు చేయండి సారూ...



పూర్ణానందంపేట (పాతరాజరాజేశ్వరిపేట) : పూర్ణానందంపేట జోసఫ్ వీధిలో తరచూ చెత్త సమస్య ఎదురవుతోంది. రోజుల తరబడి రోడ్డుపైనే చెత్త కనిపిస్తోంది. చెత్తలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువగా ఉంటున్నాయి. ప్లాస్టిక్ కవర్లలో చెత్తను నింపి రోడ్డుపైనే పడేయడంతో, వాటిని ఆవులు, కుక్కలు చెల్లాచెదురు చేస్తున్నాయి. అధికారులు చెత్తకుండీలు ఏర్పాటుచేస్తే రోడ్డుపై చెత్త కనపడదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

స్విమ్మింగ్‌పూల్‌లో పైప్‌లైన్ ఏర్పాటు

చిట్టినగర్ : కె.ఎల్.రావుపార్కు స్విమ్మింగ్‌పూల్‌లో పాడైన ప్రధాన వాటర్ పైపులైన్‌ను మంగళవారం నగరపాలక సంస్థ వాటర్ సప్లై సిబ్బంది తొలగించి నూతన పైపులైన్ ఏర్పాటు చేశారు. కొన్ని రోజులుగా స్విమ్మింగ్ పూల్‌లో వాటర్ పైపులైన్ నాలుగైదు చోట్ల తుప్పుపట్టి పాడవడంతో నీరు వృథాగా పోతోంది. నీరు నిలిచిన ప్రాంతంలో జారిపడుతున్నారు. సమస్యను కోచ్ రఫీ ఇంజనీరింగ్, కార్పొరేటర్ కనకదుర్గ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన అధికారులు వాటర్ పైపులైన్ మార్చి కొత్తది వేశారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్య

విద్యాధరపురం : రామరాజ్యనగర్‌లో డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడినట్లు మంగళవారం భవానీపురం పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. రామరాజ్యనగర్‌కు చెందిన నక్కా విజయ్‌కుమార్ (25) రెండు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. వీరికి కుమారుడు (11 నెలలు) ఉన్నాడు. విజయ్‌కుమార్ ఆటో డ్రైవర్. ఇతను సోమవారం అదే ప్రాంతంలో ఉన్న అత్తగారి ఇంట్లో భార్య, కుమారుడిని వదిలి ఇంటికి వచ్చాడు. మంగళవారం మధ్యాహ్నాం స్థానికులు చూడగా విజయ్‌కుమార్ ఇంట్లో ఉరివేసుకుని కనిపించాడు. విషయం తెలుసుకున్న కుమార్ భార్య, ఆమె కుటుంబ సభ్యులు అతని ఇంటికి వచ్చారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నిఘా నేత్రం

స్థల పరిశీలనలో ఎస్సైలు శివప్రసాద్, నాగేశ్వరరావు



- శివారులో ఇప్పటికే 25 సీసీ కెమెరాలు
- మరో 69 కెమెరాల ఏర్పాటుకు రంగం సిద్ధం
- రెండు నెలల్లో పూర్తిస్థాయిలో ..



పాయకాపురం : నగర శివారు ప్రాంతాలపై పోలీసులు నిఘా పెంచనున్నారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా శివారుల్లో భారీగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అడుగడుగునా సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు.

కెమెరాల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

స్థానికంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు అనువైన స్థలాల కోసం పాయకాపురం పోలీసులు కొన్ని రోజులుగా స్థలాన్వేషణలో పడ్డారు. ప్రధాన కూడళ్లలో స్తంభాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కెమెరాలు ఏర్పాటు చేయనున్న కంపెనీ సిబ్బందితో కలిసి పలు ప్రాంతాలను అధ్యయనం చేశారు.

ఎక్కడెక్కడ... ?

స్టేషన్ పరిధిలోని వాంబేకాలనీ సెంటర్, జీప్లస్‌త్రీ గృహాలు, ప్రకాష్‌నగర్ సెంటర్, పోలీస్‌స్టేషన్ ఏరియా రాజీవ్‌నగర్, కండ్రికకాలనీ, నున్న పరిసర ప్రాంతాల్లో పలుచోట్ల కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. పాయకాపురం ప్రాంతంలో ఇప్పటికే 25 వరకు సీసీ కెమెరాలు ఉన్నాయి. వీటికి తోడుగా మరో 69 కెమెరాలను అధికారులు ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఈ ప్రాంతం పూర్తిగా నిఘానీడలోకి వచ్చేస్తుంది.

మరో రెండు నెలల్లో...

పాయకాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియ మరో రెండు నెలల్లో పూర్తవుతుందని పోలీసులు, సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు.

ప్రస్తుతం ముఖ్యకూడళ్లలో అధ్యయనం చేస్తున్నామని పూర్తి స్థాయి అవగాహనకు వచ్చాక కెమెరాలు ఏర్పాటుచేస్తామని ఎస్సైలు శివప్రసాద్, నాగేశ్వరరావు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
విజయవాడ మధ్య
4
బుధవారం 23 ఆగస్టు 2017
అజిత్‌సింగ్ నగర్ । సత్యనారాయణపురం । గాంధీనగర్ ।పాయకాపురం ।మధురానగర్ ।గవర్నర్‌పేట



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న బుధవారం పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోండి

అజిత్‌సింగ్‌నగర్ : దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఎం 53వ డివిజన్ కమిటీ మంగళవారం అజిత్‌సింగ్‌నగర్ లెనిన్ సెంటర్‌లో సంతకాల సేకరణ చేశారు. మహిళా సంఘం నేత పి. శాంతి మాట్లాడుతూ అజిత్‌సింగ్‌నగర్‌లో జనావాసాల మధ్య చెత్త డంప్ చేస్తుండటంతో శివారు ప్రాంతాలు దోమల ఉత్పత్తి కేంద్రంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంతకాలను మునిసిపల్ కమిషనర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు.

క్లిక్.. పోస్ట్

Click.. Post

సింగ్‌నగర్, పాయకాపురం, సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, గవర్నర్‌పేట, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు.
మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 8885972333 -సత్యనారాయణపురం

సిద్ధమవుతున్న చవితి పందిళ్లు



గంగానమ్మ గుడి సెంటర్‌లో చవితి పందిరి



న్యూఆర్ఆర్‌పేటలో..



లూనా సెంటర్‌లో విఘ్నేశ్వరుడి గుడి

అజిత్‌సింగ్‌నగర్ : వినాయక చవితి వేడుకలకు అజిత్‌సింగ్‌నగర్ ముస్తాబవుతోంది. ఈ నెల 25 నుంచి చవితి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు స్థానిక యువకులు కమిటీలుగా ఏర్పడి ముఖ్య కూడళ్లలో సన్నాహాలు చేశారు. వర్షాకాలం దృష్ట్యా వాటర్ ప్రూఫ్ పందిళ్లను ఏర్పాటు చేస్తున్నారు. అజిత్‌సింగ్‌నగర్ లూనాసెంటర్‌లోని విఘ్నేశ్వర ఆలయం వద్ద ప్రత్యేకంగా వేదికను సిద్ధం చేశారు. వాంబేకాలనీ సీ బ్లాకులో కంచి ధనశేఖర్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యాన నిర్వహించే వేడుకల కోసం హైదరాబాద్ నుంచి గణనాథుడు విగ్రహాన్ని మంగళవారం అర్ధరాత్రి తీసుకొచ్చారు. సింగ్‌నగర్ గంగానమ్మ గుడి సెంటర్, న్యూరాజరాజేశ్వరిపేట ముఖ్య కూడళ్లలో ఏర్పాట్లు చేస్తున్నారు.

పండగకు మూడు రోజుల ముందుగానే శివారు ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడుతోంది. ఉత్సవాల తొమ్మిది రోజులు సాయం వేళ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పోరాటాలతోనే అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం

- రేపు సింగ్‌నగర్‌లో బాధితుల సమావేశం
- సీపీఐ నగర నేత కె.వి. భాస్కరరావు

అజిత్‌సింగ్‌నగర్ : పోరాటాలతోనే అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరుగుతుందని సీపీఐ నగర కార్యదర్శి వర్గసభ్యుడు కె.వి. భాస్కరరావు స్పష్టం చేశారు. అజిత్‌సింగ్‌నగర్ 55వ డివిజన్ సీపీఐ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేఖరుల సమావేశంలో భాస్కరరావు మాట్లాడుతూ ఈ నెల 24న(గురువారం) సాయంత్రం 4గంటలకు సింగ్‌నగర్ కృష్ణాహోటల్ సెంటర్‌లో అగ్రిగోల్డ్ బాధితుల సదస్సు జరుగుతుందన్నారు. బాధితులు ఆధార్ కార్డులతో పాటు అగ్రిగోల్డ్ సంస్థ ఇచ్చిన బాండ్లతో రావాలని తెలిపారు. సమావేశంలో 56వ డివిజన్ కార్యదర్శి కె.రామరాజు (రాము), మైలవరపు సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సినీ నటుడు చిరంజీవి జన్మదిన వేడుకలు



సినీ నటుడు చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు మధురానగర్‌లో ఘనంగా జరిగాయి. పిల్లలు, వృద్ధులకు పండ్లు పంచారు. మెయిన్‌రోడ్డులో జరిగిన వేడుకల్లో రాష్ట్ర చిరంజీవి యువత ప్రతినిధులు కృష్ణప్రసాద్, శ్యాంప్రసాద్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సుగుణబాబు, రాకేష్‌నాథ్, శేఖర్, వంశీ తదితరులు పాల్గొన్నారు. - మధురానగర్

రోజా వ్యాఖ్యలు అసహనం కలిగిస్తున్నాయి

- టీడీపీ అర్బన్ నేత 'కళ్లే'

అజిత్‌సింగ్‌నగర్ : వైసీపీ ఎమ్మెల్యే రోజా వ్యాఖ్యలు మహిళా లోకానికి అసహనం కలిగిస్తున్నాయని టీడీపీ అర్బన్ కార్యాలయ కార్యదర్శి కళ్ళే నాగేశ్వరరావు మండిపడ్డారు. అజిత్‌సింగ్‌నగర్ సెంట్రల్ టీడీపీ కార్యాలయంలో ఆయన మంగళవారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. నంద్యాలలో వైసీపీ ఓడిపోవడం ఖాయమని ముందే గ్రహించిన ఆ పార్టీ నేతలు మతిస్థిమితం తప్పి మాట్లాడుతున్నారన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా జగన్ వ్యాఖ్యలుంటే, ఎమ్మెల్యే ఉమాను ఏకవచనంతో సంబోధించిన రోజా తీరు సరికాదని హితవు పలికారు. వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

'సంక్షేమం'తో ఫలితాలు



పాయకాపురం : సంక్షేమ పథకాలు చక్కని ఫలితాలిస్తున్నాయని 55వ డివిజన్ కార్పొరేటర్ పిరియా జగదాంబ అన్నారు. పాయకాపురం శాంతినగర్‌లో చంద్రన్న బీమా లబ్ధిదారులైన రెండు కుటుంబాలకు బుధవారం కార్పొరేటర్ నగదును అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్, కార్యదర్శి అమరనాథ్, తెలుగుయువత అర్బన్ నేత పిరియా సోమేశ్వరరావు పాల్గొన్నారు.

న్యూఆర్ఆర్ పేటలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు



యంత్రంతో పారిశుధ్య చర్యలు

అజిత్‌సింగ్‌నగర్ : న్యూరాజరాజేశ్వరిపేటలో పారిశుధ్య మెరుగుపై కార్పొరేషన్ ప్రజారోగ్యశాఖ దృష్టి పెట్టింది. ఇక్కడి పారిశుధ్య పరిస్థితులపై ఆంధ్రజ్యోతి వరుస కథనాలు ప్రచురించింది. దీంతోపాటు ఇటీవల మూడేళ్ల బాలుడు విషజ్వరంతో మృతి చెందిన నేపథ్యంలో ఈ ప్రాంతంపై దృష్టి సారించారు. ఏఎంహెచ్‌వో బాబూశ్రీనివాస్ న్యూఆర్ఆర్ పేటలోనే ఉండి పర్యవేక్షిస్తున్నారు. మంగళవారం పారిశుధ్య కార్మికుల సమ్మె కావడంతో యంత్రం సాయంతో జీప్లస్‌త్రీ గృహసముదాయాల ఆవరణలో మట్టి నిల్వలను, పచ్చగడ్డి, చెత్త, వ్యర్థాలను తొలగించారు. బాబూశ్రీనివాస్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ఇంటింటి సర్వే చేపట్టామని, 20 మందికి జ్వర లక్షణాలు ఉన్నట్లు గుర్తించి, రక్త పరీక్షలు చేయించామని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా 'కార్పొరేషన్'లో వసతులు



మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ గోగుల రమణారావు

అజిత్‌సింగ్‌నగర్ : కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల్లో వసతులు కల్పిస్తున్నామని డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణారావు తెలిపారు. అజిత్‌సింగ్‌నగర్ ఎంకే బేగ్ నగరపాలక సంస్థ పాఠశాల విద్యాకమిటీ సమావేశం మంగళవారం జరిగింది. స్వచ్ఛ కృష్ణ - స్వచ్ఛ పాఠశాల నిర్వహించాలన్న కలెక్టర్ ఆదేశాల మేరకు జరిగిన సమావేశంలో పాఠశాల అభివృద్ధికి పలు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అనంతరం డిప్యూటీ మేయర్ విద్యాశాఖ అధికారులు, విద్యార్థులతో కలిసి వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీవైఈవో రవికుమార్, విద్యాకమిటీ చైర్మన్ మంగపట్ల నవీన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు చప్టాలు

- రూ.4లక్షలతో జీప్లస్‌త్రీ గృహాల వద్ద ఏడు చోట్ల ఏర్పాటు
- త్వరలో రాకపోకలు ప్రారంభం



రాధానగర్ ప్రధాన రహదారిని కలుపుతూ చప్టాలు



జీప్లస్‌త్రీ గృహాల వద్ద

పాయకాపురం : రాధానగర్‌లోని జీప్లస్‌త్రీ గృహాల వద్ద చప్టాల నిర్మాణాన్ని వీఎంసీ ఎట్టకేలకు చేపట్టింది. రూ.4లక్షల వ్యయ అంచనాతో ఏడు చోట్ల ప్రధాన కాలువలపై వీటిని నిర్మిస్తున్నారు. చప్టాల నిర్మాణం పూర్తైతే జీప్లస్‌త్రీ వాసులు రాధానగర్ ప్రధాన రహదారి మీదుగా రాకపోకలు సాగించే అవకాశముంటుంది. జీప్లస్‌త్రీ గృహాల్లో సుమారు 250కుటుంబాలు వరకు నివసిస్తున్నాయి. ఏడేళ్లుగా ఉంటున్నా స్థానికులు ప్రధాన రహదారి మీదుగా రాకపోకలు సాగించే అవకాశం కలగలేదు. జీప్లస్‌త్రీ నివాసాలకు ప్రధాన రహదారికి మధ్య పెద్ద కాలువ ఉండటంతో స్థానికులు అంతర్గత రోడ్లను రాకపోకలకు వినియోగించేవారు. అప్పటినుంచి స్థానికులు చప్టాలు ఏర్పాటు చేయాలని కోరగా ఎట్టకేలకు స్పందించిన అధికారులు వీటిని రెడీ చేస్తున్నారు.

నాలుగు రోజుల్లో పూర్తి : రామారావు, ఏఈ

నాలుగు రోజుల్లో చప్టాల ఏర్పాటు పనులు పూర్తి చేస్తామని ఏఈ రామారావు తెలిపారు. మరో నాలుగుచోట్ల పనులు చేపడుతున్నాం.

ఆంధ్రజ్యోతి
విజయవాడ మధ్య
5
● బుధవారం 23 ఆగస్టు 2017
అజిత్‌సింగ్ నగర్ । సత్యనారాయణపురం । గాంధీనగర్ ।పాయకాపురం ।మధురానగర్।గవర్నర్‌పేట

పారిశుధ్యం అధ్వానం

పాయకాపురం : శాంతినగర్‌లో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా తయారైంది. కాల్వల్లో మురుగు ముందుకు కదలని పరిస్థితి కనిపిస్తోంది. శాంతినగర్ మెయిన్‌రోడ్డు, దేవినేని గాంధీపురం తదితర ప్రాంతాల్లో సిబ్బంది పూడికలు తీయడంలేదని స్థానికులు చెబుతున్నారు. నెలల తరబడి తీయకపోవడంతో మురుగు పేరుకుని కదలడం లేదు. దుర్వాసనతోపాటు దోమలు పెరిగిపోయాయి. అధికారులు పారిశుధ్యాన్ని మెరుగు పరచాలని స్థానికులు కోరుతున్నారు.



నిఘా నేత్రం



స్థల పరిశీలనలో ఎస్సైలు శివప్రసాద్, నాగేశ్వరరావు

- శివారులో ఇప్పటికే 25 సీసీ కెమెరాలు
- మరో 69 కెమెరాల ఏర్పాటుకు రంగం సిద్ధం
- రెండు నెలల్లో పూర్తిస్థాయిలో ..



పాయకాపురం : నగర శివారు ప్రాంతాలపై పోలీసులు నిఘా పెంచనున్నారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా శివారుల్లో భారీగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అడుగడుగునా సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు.

కెమెరాల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

స్థానికంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు అనువైన స్థలాల కోసం పాయకాపురం పోలీసులు కొన్ని రోజులుగా స్థలాన్వేషణలో పడ్డారు. ప్రధాన కూడళ్లలో స్తంభాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కెమెరాలు ఏర్పాటు చేయనున్న కంపెనీ సిబ్బందితో కలిసి పలు ప్రాంతాలను అధ్యయనం చేశారు.

ఎక్కడెక్కడ... ?

స్టేషన్ పరిధిలోని వాంబేకాలనీ సెంటర్, జీప్లస్‌త్రీ గృహాలు, ప్రకాష్‌నగర్ సెంటర్, పోలీస్‌స్టేషన్ ఏరియా రాజీవ్‌నగర్, కండ్రికకాలనీ, నున్న పరిసర ప్రాంతాల్లో పలుచోట్ల కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. పాయకాపురం ప్రాంతంలో ఇప్పటికే 25 వరకు సీసీ కెమెరాలు ఉన్నాయి. వీటికి తోడుగా మరో 69 కెమెరాలను అధికారులు ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఈ ప్రాంతం పూర్తిగా నిఘానీడలోకి వచ్చేస్తుంది.

మరో రెండు నెలల్లో...

పాయకాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియ మరో రెండు నెలల్లో పూర్తవుతుందని పోలీసులు, సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు.

ప్రస్తుతం ముఖ్యకూడళ్లలో అధ్యయనం చేస్తున్నామని పూర్తి స్థాయి అవగాహనకు వచ్చాక కెమెరాలు ఏర్పాటుచేస్తామని ఎస్సైలు శివప్రసాద్, నాగేశ్వరరావు తెలిపారు.

ఎండను భరించాలి.. వానకు తడవాలి..



పాత రైల్వేగేట్ జంక్షన్‌లో షల్టర్ లేక అవస్థలు

బీఆర్టీఎస్ రోడ్డులోని పాత రైల్వేగేటు వద్ద, జీఎస్‌రాజు రోడ్డు గాయత్రి కల్యాణ మండపం వద్ద, సీతన్నపేట జంక్షన్ వద్ద బస్‌షెల్టర్లు లేక ప్రయాణికులు ఎండను భరిస్తూ.. వానకు తడుస్తున్నారు. సత్యనారాయణపురం ప్రాంతంలో అనేక ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలతో పాటు కాలేజీలు అధికంగా ఉన్నాయి. ఎక్కువ మంది బస్‌లనే ఆశ్రయిస్తుంటారు. ఆయా ప్రాంతాల్లో బస్‌షెల్టర్లు లేక పోవడంతో ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వీటిని ఏర్పాటు చేయించాల్సి ఉంది.

-సత్యనారాయణపురం

గాయపడిన దూడ.. గోశాలకు



సత్యనారాయణపురం : గాయాలపాలైన ఆవుదూడను శ్రీవత్స త్రయి గోసేవాసమితి, సురభి గోసేవాసమితి, టీడీపీ నేతలు రక్షించారు. అనంతరం ఆవుదూడను గోశాలకు తరలించారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలో చెత్తను తొలగించే వాహనం మంగళవారం మధ్యాహ్నం రివర్స్ చేసేటప్పుడు గిరి వీధి సీతారామచౌక్ వద్ద పడుకొని ఉన్న దూడ కాళ్లపైనుంచి వెళ్లడంతో దాని గిట్టలు ఊడిపోయాయి. అది పెద్దగా అరుస్తుండటంతో చలించిన స్థానికులు కార్పొరేటర్‌కు, గోసేవాసమితికి సమాచారం ఇచ్చారు. వారు అక్కడకి చేరుకొని ఆటోలో వందనపు వారి వీధిలో ఉన్న గోశాలకు తరలించారు. దానికి చికిత్సను చేయించారు.

స్విమ్మింగ్‌పూల్‌లో పైప్‌లైన్ ఏర్పాటు

చిట్టినగర్ : కె.ఎల్.రావుపార్కు స్విమ్మింగ్‌పూల్‌లో పాడైన ప్రధాన వాటర్ పైపులైన్‌ను మంగళవారం నగరపాలక సంస్థ వాటర్ సప్లై సిబ్బంది తొలగించి నూతన పైపులైన్ ఏర్పాటు చేశారు. కొన్ని రోజుల క్రితం స్విమ్మింగ్ పూల్‌లో వాటర్ పైపులైన్ నాలుగైదు చోట్ల తుప్పుపట్టి పాడవడంతో నీరు వృథాగా పోతోంది. నీరు నిలిచిన ప్రాంతంలో అక్కడకు వచ్చేవారు జారిపడుతున్నారు. సమస్యను కోచ్ రఫీ ఇంజనీరింగ్, కార్పొరేటర్ గుర్రం కనకదుర్గ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఇంజనీరింగ్ అధికారులు పాడైన వాటర్ పైపులైన్ మార్చి కొత్తది వేశారు.

అర్హులైన పేదలకు ఇళ్లు

- డిప్యూటీ మేయర్ గోగుల రమణారావు

అజిత్‌సింగ్‌నగర్ : టీడీపీ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయిస్తుందని డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణరావు స్పష్టం చేశారు. దేవీనగర్‌లో బుడమేరు కట్ట వెంట నివాసాల వద్ద జరిగిన సర్వేలో తమను గుర్తించలేదంటూ 20 కుటుంబాలు సీపీఎం నేతలతో కలసి మంగళవారం డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ బుడమేరు కట్టపై రెండు సార్లు సర్వే చేసిన అధికారులు 250 కుటుంబాలను గుర్తించారని తెలిపారు. మరోసారి పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించాలని మునిసిపల్ కమిషనర్‌ను కోరనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నేతలు పి. హరి, జి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న దేవీనగర్‌వాసులు



పెజ్జోనిపేట ఆర్‌సీఎం స్కూల్ ఎదురుగా..

రాళ్ల కుప్పలు తగిలితే గాయాలే

పెజ్జోనిపేట (పాతరాజరాజేశ్వరిపేట) : గోతులు లేకపోతే రాళ్లు.. పెజ్జోనిపేటలో అనేక వీధులు ఇలాగే కనిపిస్తున్నాయి. ఆర్‌సీఎం స్కూల్ ఎదురుగా రాళ్ల కుప్పలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనుల నిమిత్తం రోడ్డును తవ్వి, వాటి శిథిలాలను ఒక పక్కగా వేశారు. నెలలు గడుస్తున్నా వాటిని తొలగించే నాథుడే లేడు. రాత్రి వేళల్లో వీటిని గమనించని పాదచారులు, వాహనచోదకులు గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి రాళ్ల కుప్పలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా పర్యూషన్ పండుగ



జైన్ మత పెద్దల ప్రవచనాలు

జైనుల ముఖ్యపండుగల్లో ఒకటైన పర్యూషన్‌ను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ పండుగ 18వ తేదీ ప్రారంభమైంది. 25 వరకు వేడుకలు జరుగుతాయి. వేడుకల్లో ఐదో రోజైన మంగళవారం మహావీర్ భగవాన్ జన్మకల్యాణక్ చేశారు. పాతబస్తీ పూలబావి వీధిలోని శ్రీ సంభవనాథ్ రాజేంద్రసూరిజైన శ్వేతాంబర్ ఆధ్వర్యాన జైన్ ఆలయంలో అహ్మదాబాద్ నుంచి వచ్చిన మతపెద్దలు దర్శిల్ బన్సాలి, నీరవ్‌మోడీ, హర్షిల్ వోహెరాల బృందం ప్రత్యేక ప్రవచనాలతో భక్తులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు బవర్‌లాల్ సంఘ్వీ, మిఠాలాల్ రాథోడ్ , ఉపాధ్యక్షుడు అమీర్ చంద్‌జైన్ ట్రస్ట్ ప్రతినిధులు మనోజ్‌కోఠారీ తదితరులు పాల్గొన్నారు.

-వన్‌టౌన్

చెత్తకుండీ ఏర్పాటు చేయండి సారూ...



జోసఫ్ వీధిలో చెత్త

పూర్ణానందంపేట (పాతరాజరాజేశ్వరిపేట) : పూర్ణానందంపేట జోసఫ్ వీధిలో తరచూ చెత్త సమస్య ఎదురవుతోంది. రోజుల తరబడి రోడ్డుపైనే చెత్త కనిపిస్తోంది. చెత్తలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువగా ఉంటున్నాయి. ప్లాస్టిక్ కవర్లలో చెత్తను నింపి రోడ్డుపైనే పడేయడంతో, వాటిని ఆవులు, కుక్కలు చెల్లాచెదురు చేస్తున్నాయి. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. అధికారులు స్పందించి చెత్తకుండీలు ఏర్పాటుచేస్తే రోడ్డుపై చెత్త కనపడదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



ఎమ్మెల్యే డైరీ

గద్దె రామ్మోహన్ బుధవారం ఉదయం గుంటూరు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశంలో పాల్గొంటారు. కార్యాలయంలో అందుబాటులో ఉండరు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న బుధవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు

క్లిక్.. పోస్ట్ Click.. Post

అయ్యప్పనగర్, పటమట, ఆటోనగర్, పటమటలంక, బెంజిసర్కిల్, భారతీనగర్ మొగల్రాజపురం, గుణదల, కృష్ణలంక, రాణిగారితోట, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. క్లుప్తంగా సమస్య రాసి, మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 9985411602

కార్మికులకు మెరుగైన వైద్యం



ఈఎస్ఐ ఆస్పత్రి

● ఆటోనగర్‌లో

● ముస్కాన్ క్లినిక్, అపోలో టైర్స్ హెల్త్ కేర్, పర్వతనేని సుభాష్ చంద్రబోస్ స్మారక ఉచిత ఆస్పత్రి , ఈఎస్ఐలలో నామమాత్ర ఫీజులతో వైద్య సేవలు

ఆటోనగర్ : జవహర్ ఆటోనగర్ కార్మికులకు ప్రభుత్వ, ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థలు నామ మాత్రంగా నెలకు కొంత సొమ్ము వసూలు చేస్తూ మెరుగైన వైద్య సేవలందిస్తున్నాయి. ప్రతి రోజు ఈ ఆస్పత్రుల్లో వెయ్యి మంది కార్మికులకు పైగా వైద్య సేవలు పొందుతున్నారు. ఆటోనగర్ వంద అడు గుల రోడ్డులోని ముస్కాన్ క్లినిక్, అపోలో టైర్స్ హెల్త్‌కేర్, మూడో రోడ్డులో పర్వతనేని సుభాష్ చం ద్రబోస్ స్మారక ఉచిత ఆస్పత్రి, ఈఎస్ఐ కార్మికులకు వైద్య సేవలందిస్తున్నాయి. మధుమే వాం, బీపీ, ఈసీజీ, ప్రాథమిక వైద్య చికిత్సలను ఈ హాస్పటల్స్ అందిస్తున్నాయి. కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలతో పాటు మందులు ఉచితంగా ఇస్తున్నారు. ఈఎస్ఐ ఆస్పత్రిలో వ్యాధి తీవ్రతను బట్టి గుణదలలోని హాస్పటల్‌కు పంపి స్తుంటారు ఇతర హాస్పటల్స్ వారు తమతో ఒప్పందం వున్న ఆస్పత్రుల్లో 50 శాతం రాయితీతో శస్త్రచికిత్సలు అందిస్తు న్నారు. మరికొన్ని సంస్థలు ఆటోనగర్‌లో ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్థలాలు, భవనాలు అన్వేషిస్తున్నాయి.



పీఎస్‌సీ బోసు స్మారక ఉచిత ఆస్పత్రి



అపోలో టైర్స్ వారి హెల్త్ కేర్

పడకల హాస్పటల్‌గా అభివృద్ధి చేయాలి



జవహర్ ఆటోనగర్‌లో అత్యవసర సేవలు అవ సరం వుంది. అందుకు ఈఎస్ఐ హాస్పటల్‌ను పడకల హాస్పటల్‌గా అభివృద్ధి చేయాలి. ప్రస్తుతం ఈ ఆస్పత్రి సేవలు సంతృప్తికరంగా వున్నాయి.

కృష్ణ - మెకానిక్

ప్రాథమిక వైద్యసేవలన్నీ ఉచితం



వాల్యోలైన్ వారు నిర్వహి స్తున్న ముస్కాన్ హాస్పట ల్‌లో ప్రాథమిక వైద్య సేవ లన్నీ ఉచితంగా అందిస్తు న్నారు. షుగర్, బీపీ, రక్త పరిక్షలు ఉచితంగా చేస్తున్నారు. కార్మిక కుటుంబాలకు అందిస్తున్నా వైద్య సేవలు బాగున్నాయి.

దుర్గారావు (కార్మికుడు)

శస్త్ర చికిత్సలకు ప్రాధాన్యం ఇవ్వాలి



ఆటోనగర్ హాస్పట ల్స్‌లో శస్త్రచికిత్సలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అపోలో టైర్ హెల్త్ సెంటర్, పర్వతనేని సుభా ష్‌చంద్రబోస్ ట్రస్ట్ వారు అందిస్తున్న వైద్య సేవలు, ఉచిత మందుల పంపిణి కార్మికులకు ఎంతో ఉపయోగ కరంగా వున్నాయి.

రావి రాము
వర్క్‌షాప్ యజమాని



ముస్కాన్ క్లినిక్

ఇంటిని కూల్చిన వారిపై చర్యలు లేవు

● నిందితులకు అధికార పార్టీ కొమ్ముకాస్తోందని ఆరోపణ

● ఆ స్థలమే వారిది కాదంటున్న కార్పొరేటర్ భర్త

మొగల్రాజపురం : చంద్ర రాజేశ్వరరావు నగర్‌లో కొండపై తమ ఇంటిని సోమవారం అక్రమంగా కూల్చిన ఘటనలో నిందితులైన ఏడో డివిజన్ కార్పొరేటర్ భర్త రత్నాకర్ మరికొంత మంది ఆధికార పార్టీ కొమ్ముకాస్తోందని బాధిత దంపతులు చంద్రమౌళి, నాగమణి ఆరోపిస్తున్నారు ఈ ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న రత్నాకర్ వాదన మరోలా ఉంది. అసలు ఆ స్థలం వారిది కాదని ఆక్రమించుకుని నివసిస్తున్నారని అసలు స్థలం వారు వచ్చి అక్కడ గొడవ పడుతుండగా తాను తనతో పాటు ఇతర పార్టీ నేతలు కొందరు వెళ్లి విడదీశామని చెబుతున్నారు.

ఇదిలా ఉండగా .బాధితులు మంగళవారం ఉదయం తమకు న్యాయం చేయాలని కొద్దిసేపు ధర్నా చేశారు. చంద్రమౌళి, నాగమణి దంపతులు మంగళవారం మీడియాతో మాట్లాడారు. రెండేళ్ల నుంచి ఇక్కడ నివసిస్తున్నామని ఇక్కడి వాగుని పూడ్చుకుని ఇటీవలే పిల్లర్లు వేసుకున్నామన్నారు. తమకు 2016లో ఇంటి పన్ను కూడా వేశారని రశీదులు చూపెట్టారు. గతంలో ఒకసారి స్థలం వారిదిగా చెప్పుకుంటున్న మంగళగిరి విద్యాసాగర్ అతని భార్య వచ్చి గొడవ పెడితే కేసు పెట్టామని, వారు పీఎల్‌సీకి కేసును రిఫర్ చేసారని చెప్పారు. వారు పత్రాలు, రసీదులు చూపలేదని తాము మాత్రం ఇంటి పన్ను కాగితాలు చూపించగా వారు మందలించి పంపేశారన్నారు. ఇపుడు తాజాగా విద్యాసాగర్ , స్థానిక కార్పొరేటర్ భర్త రత్నాకర్‌తో పాటు సంపత్, కరుణకుమారి, అరుణ్‌కుమార్, బ్లేడ్ బ్యాచ్‌కు చెందిన చిరంజీవి, పాతూరి చిన్నా, అనోప్ అనే వారితో కలిసి వచ్చి ఇంటిని కూల్చేశారన్నారు. వాస్తవానికి తమను రత్నాకర్ అనే వ్యక్తి ఇల్లు వేసుకున్నందుకు డబ్బులు అడిగాడని ఇవ్వకపోవడంతో తమ మీద ఇలా కక్ష తీర్చుకుంటున్నాడన్నారు. తమకు న్యాయం జరగకపోతే కోర్టును ఆశ్రయిస్తామన్నారు.

● ఆ స్థలం వారిది కాదు

స్థానికులను ఎవరిని అడిగినా ఆ స్థలం వారిది కాదని చెబుతారు. విద్యాసాగర్.. అక్కడ ఉన్న స్థలంలో కొంత భాగాన్ని గతంలో అమ్మేసుకున్నాడు. ఆ సమయంలో ఆ స్థలం పక్కనే నివసిస్తున్న చంద్రమౌళి తండ్రి కుమార్ 25వేలకు ఆ స్థలాన్ని అమ్మాలని ఆడిగితే విద్యాసాగర్ అంగీకరించలేదు. అతని తల్లికి, సోదరుడుకి ఆరోగ్యం బాగాలేక దాదాపు సంవత్సరం పాటు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ పట్టించుకోలేదు. ఘటనా స్థలం పక్కనే ఉన్న వినాయకుడి గుడిలో సోమవారం మధ్యాహ్నం భోజనాలు ఉంటే మాతో పాటు పలుపార్టీల నాయకులు కూడా వచ్చారు. వివాదం చూసి వెళ్లా. అక్కడ గొడవ పడుతున్న చంద్రమౌళి, విద్యాసాగర్ వర్గాలను విడదీశాం. అంతేకానీ మేం డబ్బులు అడిగామన్నది అబద్ధం **- రత్నాకర్**

30 మంది దివ్యాంగ విద్యార్థులకు నిత్యావసరాలు



దాత నిమ్మగడ్డ సీతాకుమారి స్థానిక సీమేన్ భవన్‌లో నివాసం ఉంటున్న 30 మంది దివ్యాంగ విద్యార్థులకు నాలుగు రో జులకు సరిపడ నిత్యావసరాలను ఇచ్చారు. వాటిని వార్డెన్ రంజిత్‌కు తెలుగు యువత నాయకుడు పోలవరపు చంద్ర బాబు మంగళవారం అందజేశారు. **- మాచవరం**

మొక్కలు నాటారు...నీళ్లు మరిచారు





దళితవాడ రోడ్డులో నీళ్లు లేక ఎండిపోతున్న మొక్కలు

ఆర్భాటంగా మొక్కలు నాటుతారు. వాటికి నీళ్లు పోసే నాథుడు లేక ఎండిపోతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. మనం - వనం కార్యక్ర మంలో భాగంగా ఇటీవల గుణదల దళితవాడ రోడ్డులో ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సహకారంతో కార్పొరేషన్ అధికారులు మొక్కలు నాటారు. ఈ మొక్కలను సంరక్షించేవారు లేక ఎండిపోతు న్నాయి. వీటిని చూచిన స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధి కారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- భారతీనగర్

పోరాటాలతోనే

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం

● సీపీఐ నగర నేత భాస్కరరావు

అజిత్‌సింగ్‌నగర్ : పోరాటాలతోనే అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరుగుతుఉందని సీపీఐ నగర కార్యదర్శి వర్గసభ్యుడు కె.వి. భాస్కరరావు స్పష్టం చేశారు. అజిత్‌సింగ్‌నగర్ 55వ డివిజన్ సీపీఐ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేఖరుల సమావేశంలో భాస్కరరావు మాట్లాడుతూ ఈ నెల 24న(గురువారం) సాయంత్రం 4గంటలకు సింగ్‌నగర్ కృష్ణాహోటల్ సెంటర్‌లో అగ్రిగోల్డ్ బాధితుల సదస్సు జరుగుతుందన్నారు. బాధితులు ఆధార్ కార్డులతో పాటు అగ్రిగోల్డ్ సంస్థ ఇచ్చిన బాండ్లతో రావాలని తెలిపారు. సమావేశంలో 56వ డివిజన్ కార్యదర్శి కె.రామరాజు (రాము), మైనంపాటి సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోజా వ్యాఖ్యలు అసహనం కలిగిస్తున్నాయి : కళ్లే

అజిత్‌సింగ్‌నగర్ : వైసీపీ ఎమ్మెల్యే రోజా వ్యాఖ్యలు మహిళా లోకానికి అసహనం కలిగిస్తున్నాయని టీడీపీ అర్బన్ కార్యాలయ కార్యదర్శి కళ్ళే నాగేశ్వరరావు మండిపడ్డారు. అజిత్‌సింగ్‌నగర్ సెంట్రల్ టీడీపీ కార్యాలయంలో ఆయన మంగళవారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. నంద్యాలలో వైసీపీ ఓడిపోవడం ఖాయమని ముందే గ్రహించిన ఆ పార్టీ నేతలు మతిస్థిమితం తప్పి మాట్లాడుతున్నారన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా జగన్ వ్యాఖ్యలుంటే, ఎమ్మెల్యే ఉమాను ఏకవచనంతో సంబోధించిన రోజా తీరు సరికాదని హితవు పలికారు. వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఆంధ్రజ్యోతి
5
విజయవాడ తూర్పు
● బుధవారం 23 ఆగస్టు 2017
। మొగల్రాజపురం । ఆటోనగర్ । పటమట । కృష్ణలంక । లబ్బీపేట
। గుణదల । భారతీనగర్ ।బెంజ్‌సర్కిల్, మాచవరం

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

మాచవరం : అరుళ్‌నగర్‌త ఫీడర్ విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గుణదల విద్యుత్ శాఖ ఏఈ పరమేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అరుళ్‌నగర్, ఫిల్మ్ కాలనీ, దళితవాడ, క్రీస్తురాజపురం, మైత్రేయనగర్, కొండ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

అత్త అదృశ్యంపై ఫిర్యాదు

కానూరు (పెనమలూరు): అత్త అదృశ్యమైనట్లు కోడలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలానికి చెందిన చనమోలు వెంకటరావమ్మ (85) ఈ నెల 10న కానూరులోని కోడలు లీలావతి ఇంటికి వచ్చింది. మనమరా లు వివాహం అనంత రం 16వ తేదీ దుగ్గిరాల బయలుదేరి అదృశ్యమైం ది. కోడలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డ్రైయిన్లు కోత - రహదారికి బీటలు



జడ్పీ పాఠశాల పక్కన ధ్వంసమైన డ్రెయినేజీ గోడ

●పటమట హైస్కూల్ రోడ్డులో కోతకు గురైన డ్రెయిన్

●బీటలు వారుతున్న రహదారి

హైస్కూల్ రోడ్డులో సైడ్ డ్రెయిన్లు కోతకు గురవుతున్నాయి. హైస్కూల్ ప్రధాన ద్వారానికి కుడి, ఎడమల డ్రెయినేజీ సిమెంటు గోడ కూలింది. ఈ డ్రెయిన్ సుమారు 10 అడుగుల లోతు ఉంటుంది. నిత్యం వందలాది విద్యార్థులు రాకపోకలు సాగించే ఈ పాఠశాలలో విద్యార్థులు అదుపు తప్పి అందులో పడితే ఊహించని ప్రమాదం చోటుచేసుకుంటుంది. అలాగే హైస్కూల్ రోడ్డును పుష్కరాల సమయంలో విస్తరించారు. అప్పుడే ఈ రహదారి బీటలు వారి డ్రెయినేజీలోకి కొద్ది కొద్దిగా కలసిపోతోంది.

రహదారి కోతకు గురైన ప్రాంతంలో తోపుడు బండ్లను పెట్టి వ్యాపారాలను నిర్వహిస్తుంటారు.

భవిష్యత్‌లో ప్రమాదాలు చోటు చేసుకోకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని డ్రెయినేజీ గోడలను నిర్మించాలని స్థానికులు, పాఠశాల సిబ్బంది కోరుతున్నారు.

- పటమట



రహదారి బీటలు వారి డ్రెయినేజీలోకి పడుతున్న వైనం

ఖాళీ ఇళ్లు కేటాయించాం

స్టోర్స్ కమిటీ చైర్మన్ యార్లగడ్డ సుబ్బారావు



డ్రా ద్వారా లబ్ధిదారులకు గృహాలు కేటాయిస్తున్న యార్లగడ్డ సుబ్బారావు

ఆటోనగర్ : హౌసింగ్ ప్రాజెక్టులోని ఖాళీ గృహాలన్నింటిని లబ్ధిదారులకు కేటాయించినట్లు స్టోర్స్ కమిటీ చైర్మన్ యార్లగడ్డ సుబ్బారావు తెలిపారు. ఆటోనగర్‌లోని హౌసింగ్ ప్రాజెక్టు కార్యాలయంలో స్టోర్స్ పాలక కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. సుబ్బారావు మాట్లాడుతూ జవహర్ ఆటోనగర్ స్టోర్స్ కమిటీ సర్వ సభ్య సమావేశం 30వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలు హౌసింగ్ ప్రాజెక్ట్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ముఖ్య అతిథులుగా ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మేయర్ కోనేరు శ్రీధర్ హాజరవుతారని తెలిపారు. కార్యదర్శి జె.ఎ.నరసయ్య గత నెల జమఖర్చుల వివరాలు తెలిపారు. పాలక కమిటీలో ఖాళీ అవుతున్న వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏడుగురు ఎన్నికల అధికారుల నియామకం జరిగింది. అనంతరం హౌసింగ్ ప్రాజెక్టులో ఖాళీగా వున్న గృహాలకు డ్రా తీసి లబ్ధిదారులకు ప్లాట్‌లు కేటాయించారు. సమావేశంలో జాయింట్ సెక్రటరీలు సుంకాని వెంకట త్రినాథ్ ఆర్. ప్రేమ్‌చంద్, వి. శివప్రసాద్, అట్లూరి గోపి చంద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పర్యూషన్ పండుగ

జైనుల ముఖ్యపండుగల్లో ఒకటైన పర్యూషన్‌ను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ పండుగ 18వ తేదీ ప్రారంభమైంది. 25 వరకు వేడుకలు జరుగుతాయి. వేడుకల్లో ఐదో రోజైన మంగళవారం మహావీర్ భగవాన్ జన్మకల్యాణక్ చేశారు. పాత బస్తీ పూలబావి వీధిలోని శ్రీ సంభవనాథ్ రాజేంద్రసూరిజైన శ్వేతాంబర్ ఆధ్వర్యాన జైన్ ఆలయంలో అహ్మదాబాద్ నుంచి వచ్చిన మతపెద్దలు దర్శిల్ బన్సాలి, నీరవ్ మోడీ, హర్షిల్ వోహెరాల బృందం ప్రత్యేక ప్రవచనాలతో భక్తులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు బవర్‌లాల్ సంఘ్వీ, మితాలాల్ రాథోడ్ , ఉపాధ్యక్షుడు అమీర్ చంద్‌జైన్ ట్రస్ట్ ప్రతినిధులు మనోజ్‌కోఠారి పాల్గొన్నారు.

-వన్‌టౌన్



గోతుల రోడ్లలో వాహనాలు నడపలేకపోతున్నాం

సుబ్బారావు కాలనీవాసుల ఆవేదన



గోతుల్లో నిలిచిన వర్షం నీరు



అంతర్గత రోడ్డు పరిస్థితి ఇది

భారతీనగర్ : అంతర్గత, మెయిన్ రోడ్డులో ఏర్పడిన గోతులతో సుబ్బారావు కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారతీనగర్ కాలనీ సమీపంలో సుబ్బారావు కాలనీ వుంది. ఈ కాలనీకి ఒక వైపు భారతీనగర్, మరో వైపు గురునానక్ కాలనీ వున్నాయి. ఈ రెండు కాలనీల నుంచి వాహనాలు ఈ రోడ్డు మీదుగానే వెళుతుంటాయి. దీంతో సుబ్బారావు కాలనీలో వాహనాల రద్దీ పెరగడంతో ఆ గోతులు మరింత పెద్దవయ్యాయి. ఈ రోడ్లపై వాహనాల రాకపోకలు సాగించాలంటే సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో ఆ గోతుల్లో వర్షంనీరు చేరడంతో గోతులు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చిరంజీవి జన్మదిన వేడుకలు



బెజవాడ పవన్ కళ్యాణ్ యువత (కేఆర్‌కే) ఆధ్వర్యంలో బొండా శ్రీనివాసరావు నివాసంలో మెగాస్టార్ చిరంజీవి 63వ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అక్కడి నుంచి సభ్యులు అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలకు, కృష్ణలంకలో ఉన్న అనాథ శరణాలయంలో పిల్లలకు స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కేఆర్‌కే యూత్ సాయి, అనిల్, పండు, సన్నీ, ప్రతాప్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

- మొగల్రాజపురం

అర్ధశాస్త్రంపై అవగాహన సదస్సు



సిద్ధార్థ మహిళా కళాశాలలో మంగళవారం అర్ధశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆర్ధశాస్త్రంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహేంద్ర సంస్థ అధ్యాపకులు ఏ.వి.సత్యనారాయణ, వెంకట శివకుమార్, రమేష్‌లు పాలొన్నారు. క్విజ్, స్క్రీన్ టెస్టింగ్‌లు నిర్వహించారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.విజయలక్ష్మి బహుమతులు అందజేశారు. కళాశాల అర్ధశాస్త్ర విభాగ అధిపతి డి.అరుణ, ఇతర ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

- లబ్బీపేట